Issued on 14-11-'59

5

Volume. III

No. 4

5th March, 1959.
(Thursday)

Andhra Pradesh Legislative Assembly Debates

OFFICIAL REPORT

Part II—Proceedings other than Questions and Answers

CONTENTS

		Pages
Paper Laid on the Table re : Amendments to the Andhra Inams (Abolition and conversion into Ryotwari) Rules, 1957	...	278
Leave of absence to Sri P. Sundarayya —Granted	...	278-279
Budget for 1959-60—Voting of Demands for Grants Demand No. XVIII—Medical—Rs. 3,80,65,600 Demand No. XIX—Public Health—Rs.2,51,58,900 Demand No. XL—Capital outlay on Improvement of Public Health—Rs. 94,09,200 —Passed	...	279-301
Demand No. XXIV—Industries—Rs. 1,68,66,200 Demand No. XLII—Capital outlay on Industrial Development (Road Transport Corporation) —Rs. 2,98,31,800 —Not concluded	...	301-383

NOTE : *at the commencement of the speech denotes confirmation not received in time from the Member.

Printed by Ajanta Printers, Secunderabad.
for the Director, Government Printing Press, Hyderabad-A. P.

THE
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
DEBATES
[*Part II – Proceedings other than Questions and Answers*]
OFFICIAL REPORT

Thirty-eighth day of the Eighth Session of the Andhra Pradesh Legislative Assembly

---

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Thursday, the 5th March, 1959

The House met at Half Past Eight of the Clock

[MR. SPEAKER IN THE CHAIR]

QUESTIONS AND ANSWERS

(SEE PART I)

PAPER LAID ON THE TABLE RE:

Amendments to the Andhra Inams (Abolition and Conversion into Ryotwari) Rules, 1957

The Minister for Revenue (Sri K. Venkata Rao): I beg to lay on the Table under section 17 of the Andhra Inams (Abolition and Conversion into Ryotwari) Act, 1956, a copy of Amendments to the Andhra Inams (Abolition and Conversion into Ryotwari) Rules, 1957 published in the Rules Supplement to Part I of the Andhra Pradesh Gazette, dated the 12th February 1959.

Mr. Speaker: Paper laid.

LEAVE OF ABSENCE TO SRI P. SUNDARAYYA

Sri Pillalamarri Venkateswarlu (Nandigama): I beg to move:

"That under Rule 265 of the Andhra Pradesh Legislative Assembly Rules, leave of absence be granted by this House to hon. Sri P. Sundarayya as he is ill and is undergoing treatment abroad."

Mr. Speaker: The question is:

"That under Rule 265 of the Andhra Pradesh Legislative Assembly Rules, leave of absence be granted by this House to hon. Sri P. Sundarayya as he is ill and is undergoing treatment abroad."

The Motion was adopted. Leave of absence was granted.

శ్రీ సుందరయ్యగారు ఎట్లా ఉన్నారు ఇప్పుడు ?

శ్రీ పిల్లమట్టి వెంకటేశ్వర్లు : Improve అవుతున్నారు.

మిస్టర్ స్పీకర్ : ఎప్పుడు వచ్చేటట్లున్నారు ?

శ్రీ పిల్లమట్టి వెంకటేశ్వర్లు : అది ఇంకా తెలియలేదు.

BUDGET FOR 1959-60
VOTING OF DEMANDS FOR GRANTS

Demand No. XVIII — Medical

Damand No. XIX — Public Health

Demand No. XL— Capital Outlay on Improvement of Public Health Concluded.

ముఖ్యమంత్రి(శ్రీ ఎన్. సంజీవరెడ్డి): అధ్యక్షమహోదయా! ఈ డిమాండ్లు పైనచర్చ ఏ మాత్రము తీవ్రత లేకుండా జరిగింది. కొందరు మిత్రులు ఈ శాఖను పవిధముగా అభివృద్ధి చేయవలెనో సలహా లిచ్చారు. మ్మరికొందరు మామూలు పద్ధతిలోనే మంత్రులపై విసురులు విసిరారు. అయితే తర్కవితర్కాలకు తావున్న డిమాండు కాదిది. కొత్త hospitals ను open చేయమన్నారు. ఇప్పుడున్న వాటిని బాగా equip చేయాలన్నారు. Beds strength increase చేయాలని, అయుర్వేద వైద్యాన్ని అభివృద్ధి చేయవలెనని కొందరు చెప్పారు. Naturopathy ని డాక్టర్ల స్వాధీనముచేస్తే చెడిపోతుందని శ్రీ [illegible] చెప్పారు. ఈ విధముగా చాలామంది [illegible] డాక్టర్ల కొరత ఉన్నదని, నేమ్ ఐడెంటిఫికేషన్ లో [illegible] కొన్ని hospitals లోను కొన్ని primary health centres లోను దాదాపు 250 మంది డాక్టర్లు కావలసి ఉన్నారు. కొన్నిచోట్ల రెండేసి hospitals కు ఒక డాక్టరే చూడవలసి వస్తున్నది. రానున్న 2, 3 ఏండ్లలో పూర్తవబోయే వైద్యకళాశాలలనుంచి విద్యార్థులు బయటకు వచ్చిన తదుపరి ఈ ఇబ్బంది తగ్గిపోతున్నదని ప్రతి hospital కు ఒక డాక్టరును ఇవ్వగలిగేటంతగా మని విన్న విస్తున్నాము.

వరంగల్ కళాశాలను గురించి కొందరు మిత్రులు ప్రశ్నించారు. "వరంగల్‌కు Medical college ని తప్పకుండా ఇస్తారని మీరు ఇవ్వగలరా? Budget లో provision లేదే; డబ్బు లేనిదే కళాశాల ఎట్లా వస్తుంది" అని కొందరు మిత్రులు ప్రశ్నించారు. Budget లో provision ఉండవలసిన అవసరం లేదని నేను చెబుతున్నాను. ఇప్పుడు ఆ కళాశాలకుగాను ప్రభుత్వం ఒక్క అణాకూడా ఖర్చుపెట్టరలచుకోలేదు. ఖర్చు పెట్టరు. Hospital improvements కు మాత్రమే ప్రభుత్వం ఖర్చుపెడుతుంది. నేనొక ప్రశ్నకు సమాధానం చెబుతూ పదిలక్షల రూపాయలు ఖర్చుపెట్టి hospitals ను improve చేయడానికి ఏర్పాట్లు చేశామనికూడా చెప్పాను. Land acquisition కు గాను ఒక లక్ష రూపాయలు ఖర్చుపెట్టి కావలసినంత భూమి సంపాదించడానికి ఉత్తర్వులు ఈయబడ్డాయి. కలెక్టర్ నోటీసులు ఇచ్చినారు. చర్యలు తీసుకుంటున్నారు. ఇంక కళాశాలకు కావలసిన భవనం విషయం. భవనాన్ని పింగళివారు ఇవ్వడం వల్ల చానిలో కళాశాలను, hospital ను పెట్టడానికి వీలవుతుంది. ఇక అక్కడ ఉన్న కమిటీవారు యతిరాజారావుగారు, కలెక్టరుగారు, అందరూకూడా కాంగ్రెసు పార్టీవారు కానివ్వండి, డెమొక్రాటిక్ పార్టీవారు కానివ్వండి, కమ్యూనిస్టులు కానివ్వండి, ఏ కారతమ్యములు లేకుండా ఒక కమిటీని వేసుకొని అయిదులక్షల రూపాయలు వసూలుచేసి ఇవ్వడానికిగాను అంగీకరించారు. ఇప్పుడు ఇక్కడ కొన్ని సాకులుచెప్పి "ఈ 5 లక్షల రూపాయలు రాకపోతేనో? రాకపోతేనో!" అనే ప్రశ్నలు శాసనసభలో ప్రారంభించినారు. రాకపోతే Medical College వారు ప్రారంభించుకోవాలి కాలట్టి నిలిచిపోతుందేమో వాళ్ళే చూచుకోవాలని చెబుతున్నాను. ప్రభుత్వం ఖర్చుచేసేది ఖర్చుపెడుతున్నది. గవర్నమెంటు తయారు చేయవలసినది తయారు చేసుకుంటున్నాము. అంతా సిద్ధమయ్యాక పెట్టుకొన్నాము. Medical College కి 80 లక్షల రూపాయలు ఖర్చవుతుంది. అది చిన్నదని కాదు. Token contribution క్రింద అయిదు లక్షల రూపాయలు చెల్లించవలసి ఉన్నది. కాలేజీ పెట్టాలని అడిగే వారు, అసెంబ్లీలో అభ్యంతరపెట్టే వారు అయిదులక్షలు వసూలుచేసే పనిలో ఉన్నారనే చేసే పనులు అక్కడకు వెళ్ళి ఏదైనా పనిచేసి అయిదులక్షల రూపాయలు collect చేయండి అని అడిగితే "రాకపోతేనో, రాకపోతేనో" లంటే, ఈ 'ifs' కు నేను సమాధానం చెప్పలేను ఇక్కడ. రాకపోతే, ఎవరు ఈ పోరాటం చేశారో అక్కడ [illegible] నికం చెలునుకుంటారు. అయిదు లక్షల రూపాయలు ఇవ్వడానికి ప్రజానీకానికి చెలును.

[illegible]

రూపాయలు వసూలు చేసుకొని రాండి అంటె వసూలు కాకపోతేనో అంటే, దానికి నేనేమీ ఇక్కడ చెప్పలేను. అక్కడ ఉన్న ప్రజానీకము ఎవరు ఈ పొరబాటు చేశారో తెలుసుకొంటారు. అయిదు లక్షలు ఇస్తామని ఒప్పుకొన్నది ప్రజానీకానికి కూడా తెలుసును. నేను ప్రారంభిస్తానని అంగీకరించడం కూడా వారికి తెలుసును. కనుక వసూలు కాకపోతే అనే ప్రశ్న ఇక్కడ ప్రారంభించి ఎవరిపైనో ఏదో చెప్పాలి అనుకునే దానికన్నా, ఆ 5 లక్షలు వసూలు చేయడానికి గట్టిగా ప్రయత్నంచేస్తే బాగుంటుంది. నాలుగు జిల్లాల కుకలిసి అయిదులక్షలు వసూలు చేయడ మనేది అంత బ్రహ్మాండమైన విషయంకాదు. ఇది ఎవరికోసమో చేస్తూఉన్నపనికాదు. ఇది ప్రజానీకానికి సమష్టిగా తోడ్పడేది కాబట్టి పట్టుదలగా కృషిచేసి 5 లక్షలు వసూలు చేయ వలసిందని, ఈ సందేహాన్ని వెలిబుచ్చిన శ్రీ వైగ్రీవాచారిగారికిని, శ్రీ కేశవరెడ్డి గారికిని మీద్వారా తెలుపుతున్నాను. కాకపోతే ఏమవుతుంది అంటే, దానికి ఈనాడు నేను సమాధానం చెప్పలేను.

ఇక మిగిలిన hospitals విషయంలో, వాటిని చాలావరకు improve చేస్తున్నాము. Bed strength improve చేస్తున్నాము. తెలంగాణాలో, చాలా తాలూకా head quarters hospitals లో bed strength 2, 8 ఇదివరకు ఉంటే ఇప్పుడు 70, 80, 100 ఈ విధంగా పెంచబడినవి. నల్లగొండ, ఆదిలాబాద్ మొదలైనచోట్ల అవి hospitals అవడానికికూడా వీలులేని పరిస్థితులలో ఉండేవి. Equipment లేదు. X-ray plant లేదు. Beds ఏమాత్రం లేని పరిస్థితులలో ఉండేవి. తాలూకా hospitals కన్నా జిల్లా hospitals చాలా అధ్వాన్న పరిస్థితులలో ఉండేవి. ఇప్పుడు వాటిలో bed strength 100, 150 వరకు కూడా పెంచాము. X-Ray plant మొదలైన సౌకర్యాలు కూడా ఏర్పాటు చేయబడినాయి.

ఇక ఎక్కడో ఏదో hospital లో ఎవరినో patient ను తీసుకొనిపోతే, మంత్రిగారు ఎవరికోసమో phone చేశారు, దానికిగాను 4 కాట్లు అట్టే పెట్టాము అని ఎవరోచెప్పారు. ఈ Demand కు సంబంధించి పాపము చాలా గొప్పవిషయం, చాలా ముఖ్యమైనవిషయం చెప్పారు. ఎక్కడ ఏ hospital కు వారు పోయారో, వీడాక్టరు చెప్పాడోగాని ఎక్కడా కూడా మంత్రులు పంపించిన patients కొరకని beds తీసిపెట్టినట్లు నేను ఇంతవరకు వినలేదు. ఇటువంటి విషయాలు ఎట్లా తెలుస్తాయో నాకు అర్థంకాదు. ఏదేలయందికి ప్రత్యేకించి అట్లాంటివే తెలుస్తాయి. మంచివనులు ఏవైనా చేసిఉంటే అవి తెలియవు. ఎక్కడైనా కాలేజీలు పెట్టిఉంటే అది తెలియదు. Bed strength పెంచడాలు చేస్తే అది తెలియదు. ఇంకెక్కడైనా ఏవైనా ముఖ్యమైనవనులు

చేస్తే అవి తెలియవు. అటువంటివేవి తెలియకుండా కొందరికి ఇలాంటివే తెలుస్తూ ఉండడం చాలా విచారకరమైన విషయం. అయినా, శ్రీ కేశవరెడ్డిగారు ఎవరో patient ను తీసుకొనివెళ్ళి hospital లో admit చేయడానికి చేసినటువంటి ప్రయత్నంలాంటిదే ఏ మంత్రిఅయినా కూడా చేస్తే అందులో తప్పేమీ లేదు. ఎవరైనా patient వచ్చి hospital లో seat ఇప్పించమని అడిగితే అతనికి seat ఇవ్వమని చెప్పడంలో తప్పేమిలేదు. కాని దీనిని ఏదో బ్రహ్మాండమైన నేరముక్రింద తీసుకొనివచ్చి, ఏదోచేయాలని ఈవిధంగా తానేదో ఘన కార్యం చేసినాడని ప్రజలు మెచ్చుకొంటారని అనుకొంటే, అది పొరబాటు అని చెప్పుతున్నాను. ఈ level కు దిగడం బాగలేదని చెప్పుతున్నాను. మంత్రులైనా ఎవరినైనా hospitalలో admit చేస్తే, patients నే admit చేస్తారుగాని బాగున్న వాడిని తీసుకొనిపోయి అక్కడఉన్నటువంటి పరుపును ఉపయోగించమని ఎవరూ చెప్పరు. కనుక ఈలాటిపొరబాటు చేయవద్దని చెప్పుతున్నాను. మాకింకా ఏదైనా సలహాలు ఉంటే చెప్పండి. కాలేజీలు పెట్టమని చెప్పండి, hospitals పెట్టమని చెప్పండి, దీనికి ఈ provision చాలదు, ఇంకో 4 కోట్లు పెట్టమని చెప్పండి, లేదా ఈ provision లోనే ఇక్కడ ఖర్చుపెట్టేదానికంటె ఇంకొకచోట ఇంకొక మంచిపనికి ఖర్చుపెట్టండి అని చెప్పండి. అటువంటి సలహాలు ఆలోచిస్తాము. వీలైనంతమట్టుకు చేస్తాము. మన రాష్ట్రములో Medical Department లో జరిగిన progress గురించి నేను చెప్పడంకాదు, శ్రీ కర్మార్కర్‌గారు వచ్చినప్పుడు చెప్పారు. ఇండియాలో ఉన్న states లో, ఏ state లో కూడా ఇన్ని facilities ఇవ్వడం, ఇంత progress జరిగి ముందుకు పోవడం జరగలేదని, India Government సహాయం చేసినా చేయకపోయినా, refuse చేసినానరే, ఆంధ్రప్రభుత్వము ముందుకు పోతూనే ఉన్నదని వారు బహిరంగ సభలలో శ్రీ కె. చోట్లను, ఇక్కడేకాదు, ఢిల్లీలోకూడా చెప్పారు. దానికి మనము సంతోషించాలి. అంతేకాని, చిన్నచిన్న విషయాలలోకి పోరాదు. నేనుమాత్రం ఇంతవరకు hospital కు phone చేయలేదు. ఎవరైనా నావద్దకు వచ్చినంతే, ఎవ్వరితోనూ నేనుమాట్లాడలేదు. మొన్న నెల్లూరుకు నేను పోయినప్పుడు, అక్కడ ఒక చోట ప్రాజక్టుబాధితుడు ఏదో జబ్బుతో బాధపడుతూ ఉండివాడు. అతడు నాకు తెలిసినవాడే. కాని వదిపెట్టుగా అతనిని చూడలేదు. అతని పేరుకూడా మరచిపోయినాను. అతనికి చాలా కబురు చేసిందవ్వాడు. అప్పుడు నేను హైదరాబాదుకు రమ్మని చెప్పాను. హైదరాబాదుకు వస్తే అక్కడ examine చేయించి [illegible] ఉండెబట్టి ఫైలైనా ఉంటేమా చూస్తాము. మీ [illegible] ఉన్నదో లేదో [illegible] బాగుచేయడానికి [illegible] ఇలాంటి పరుపులు [illegible]

తప్పకుండా సహాయం చేస్తాము. Hospitals ఉన్నదే అందుకు. కనుక ఎవరి విషయంలోనైనా, అలాంటి సహాయం చేస్తే తప్పేమీలేదు.

ఇక Public Health గురించి కూడా సలహాలు ఇచ్చారు. తరువాత Ayurvedic treatment గురించి వరంగల్లులో ఉన్న Ayurvedic College గురించి శ్రీ రాజలింగంగారు నాదృష్టికి తెచ్చారు. అవకాశంలేక వారు ఇక్కడ ఉపన్యాసం ఇవ్వలేదు. కాని ఆ విషయాలు నా దృష్టికి తెచ్చారు. ఇప్పుడు ఆ ఆయుర్వేదిక్ కళాశాలకుగాను, మహాత్మాగాంధి హాస్పటల్‌లో six beds ప్రత్యేకంగా ఉన్నాయి. ఈ ఆయుర్వేద కళాశాలలో చదువుకొంటున్న విద్యార్థుల ఉపయోగార్థం, ఆ beds ఆ hospital లో ఉండడం బాగాలేదేమోనని, ఆయుర్వేదము అల్లోపతి ఒకే compound లో ఒకేచోట ఉంటే, దానికి perpetual conflict ఉంటుందనే ఉద్దేశంతో, ఆ six beds తో ఇంకెక్కడైనా బయట ప్రభుత్వము ఖర్చుపెట్టి ఒక ఆయుర్వేద hospital నడిపిస్తే, ఈ ఆయుర్వేద కళాశాలలో చదువుకొంటున్న విద్యార్థులు ఆ hospital లో పనిచేయడానికి వీలవుతుందని, ఆ విధంగా దీనికి ప్రత్యేకమైన ఏర్పాటుచేస్తే బాగుంటుందనే సలహా వచ్చింది. ఆ సలహా ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది. దానిని అంగీకరించే సూచనలు కూడా ఉన్నాయి. దానికి నెలకు అయిదువేలో, పదివేలో ఖర్చు అవుతుంది. అయినాకూడా, ఆ ఖర్చుపెట్టి ఇప్పుడు చదువుచున్న కళాశాల విద్యార్థులకు ఉపయోగకరంగా ఉండేటట్లు చేయాలనే అపేక్ష మాకుకూడా ఉన్నది. ఆయుర్వేదానికి ఎక్కువ ప్రోత్సాహం ఇవ్వడం లేదని శ్రీ వాగన్న మొదలైనవారు చెప్పారు. ప్రోత్సాహం ఇస్తూనే ఉన్నాము. కాని ప్రభుత్వము ఇస్తున్నప్రోత్సాహాన్ని హర్షించి ప్రజలు ఇదివరకు ఎక్కువ మంది దానిని ఉపయోగించుకొనేటట్లుగా ఉంటే, ఇంకా ఎక్కువ Ayurvedic Hospitals పెట్టుటకు నాకేమీ ఆక్షేపణలేదు. ఒక చోట Allopathy hospital, Ayurvedic hospital ఉంటే 99 percent of the patients Allopathy hospital కే పోతారు ఆ consciousness ప్రజలలో create చేసి, ప్రజలు మేము ఆయుర్వేదచికిత్సనే తీసుకొంటాము అంటే, దానికోసరము ఎన్నైనా చేయడానికి విద్యుక్తంగా ఉన్నాము. ఆయుర్వేదంమీద కోపముగాని, లేదా దానిలో efficiency తక్కువ ఉన్నదనిగాని మా అభిప్రాయంకాదు. ప్రజలు ఆయుర్వేద వైద్యమును కోరి, ఎక్కువగా దానినే ఉపయోగించుకొంటే వరంగల్లులో ఉన్నటువంటి ఆయుర్వేద కళాశాలను ఇంకా ఎక్కువ చేయడానికి వీలు ఉన్నది. కాని ఆయుర్వేదానికి ఇంకా ఎలాంటి tempo రాకపోవడం ప్రజలలో ఆ అపేక్ష కలుగలేదు. ఎక్కువమంది విద్యార్థులు అందులో చేరడానికి ఇంకా రాలేదు. అది వచ్చినప్పుడు, ఆయుర్వేదానికి ఇంకా

పెంచు మొత్తాన్ని కేటాయించి సహకరించడానికి ప్రభుత్వము సిద్ధంగా ఉన్నదని చెప్పుతున్నాను.

ఇక హోమియోపతికి ఇప్పుడిప్పుడే recognition ఇవ్వడం, కొంతడబ్బు కూడా కేటాయించడం జరిగినది. అదికూడా controversial subject గానే ఉన్నది హోమియోపతి effective system అవునా కాదా అంటే, కొందరు అవునంటారు, కొందరు కాదంటారు. ఇది మాకు అర్థంకాలేదు. Allopathy చదువుకొన్న పెద్దపెద్ద డాక్టర్లందరు కూడా దానిపైన విశ్వాసం కనపరచడం లేదు. కాని ఈ controversy లోకి ప్రభుత్వము దిగకుండా, ప్రజనీకానికి ఏది ఉపయోగపడుతుంది. అని అంటే, ఆ పద్ధతిని ప్రోత్సహించడానికి సిద్ధంగా ఉన్నాము.

శ్రీ మూర్తిరాజుగారు Naturopathy గురించి, Naturopathy Hospital కు ఇచ్చినటువంటి డబ్బు ఇంతవరకు చెల్లించకపోవడం గురించి మాట్లాడారు. ఇలాంటివి మామూలుగా జరుగుతూఉంటాయి. అక్కడ సరిగా వని జరిగిందా లేదా, లేక application పెట్టుకొన్నవారు చనిపోవడంవల్ల, ఆ డబ్బును ఎవరికి ఇవ్వాలి? ఇలాంటి అనుమానాలు రావడం, ఈ కారణాలవల్ల, ఆ డబ్బు వూర్తి pay చేయకుండా నిలుపుదలచేయడం అయినది.

ఇంకా మిత్రులు ఏవేవో సలహాలు ఇచ్చారు. వాటన్నింటిని D. P. H. గారు, D. M. S. గారు note చేసుకొన్నారు. ఆ సలహాలన్నీ తప్పకుండా ఆలోచించే అవసరమైనవాటి విషయంలో చర్యలు వుచ్చుకొంటామని చెప్పుతున్నాను. కనుక దీనికి సంబంధించిన cut motions అన్నీ withdraw చేసుకొని కనీసం ఈ medical demand నైనా అందరు ఏకగ్రీవంగా pass చేయవలసిందిగా ప్రార్థిస్తున్నాను.

శ్రీ ఎన్. కాశారెడ్డి (పొదిలి): L. F. Dispensaries ఈ సంవత్సరం ఎన్ని తీసుకొంటారో చెప్పుతారా?

శ్రీ ఎన్. సంజీవరెడ్డి: తాలూకా headquarters లో ఉన్నటువంటి hospitals అన్నికూడా, ఈ సంవత్సరంలో అంటే March నెల తరువాత రాష్ట్రములో ఎక్కడ ఉన్నా సరే — వాటిని తీసుకోవాలని ఒక general ఉత్తరువు ఇవ్వబడింది.

DEMAND No. XVIII — Medical - Rs. 3,80,65,600

Mr. Speaker: The question is :

To reduce the allotment of Rs. 3,80,65,600 for Medical by Re. 1

(To criticise the Government as it failed to provide sufficient provision for the improvement of Medical facilities in the rural area of Telengana and to provide fund for upgrading the Gandhi Hospital, Warangal and to start Medical College during this financial year.)

The motion was negatived.

Mr. Speaker : The question is:

To reduce the allotment of Rs. 3,80,65,600 for Medical by Rs. 100

(ఆయుర్వేద వైద్యానికి ప్రాముఖ్యం ఇవ్వనందుకు, ఆ చర్యను విమర్శించుటకు.)

The motion was negatived.

Mr. Speaker : The question is:

To reduce the allotment of Rs 3,80,65,600 for Medical by Rs. 100

(పల్లెప్రాంతాలలో వైద్య సౌకర్యములు, జరిపించే విధానములో ప్రభుత్వం అశ్రద్ధ చూపుచున్నందుకు విచారిస్తున్నాను.)

To reduce the allotment of Rs. 3,80,65,600 for Medical by Rs. 100

(విజయనగరం తాలూకా చొప్పడా గ్రామాలలో ఆసుపత్రులు నిర్మించే విషయమై ప్రభుత్వం దృష్టిలో లేకపోయినందుకు విచారిస్తూ ఉన్నాను.)

The motions were negatived.

Mr. Speaker : The question is:

To reduce the allotment of Rs. 3,80,65,600 for Medical by Rs. 100

(To criticise the Govenment for not providing adequate medical facilities in rural areas especially backward areas like Salur Taluk in Srikakulam District.)

To reduce the allotment of Rs. 3,80,65,600 for Medical by Rs. 100

(Failure of the Government to provide Leprosy Surgical unit even in big Hospitals at Hyderabad and Visakhapatnam.)

The motions were negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 3,80,65,600 for Medical by Rs. 100

(భీమునిపట్నం తాలూకా కోనాడగ్రామంలో ఆసుపత్రి నిర్మాణము గురించి ప్రభుత్వ దృష్టికి తీసుకొనివచ్చుటకు.)

The motion was negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 3,80,65,600 for Medical by Rs. 100

భద్రాచలం తాలూకా కూనవరం గ్రామములోని ఏజన్సీ జిల్లాబోర్డు డిస్పెన్సరీని గవర్నమెంటువారు తీసుకొని హాస్పిటల్‌గా మార్చక పోయినందుకు.)

To reduce the allotment of Rs. 3,80,65,600 for Medical by Rs. 100

(కూనవరం గ్రామమునకు చుట్టుపట్ల సుమారు 10 వేల జనాభా కలిగి వున్నందున సదరు గ్రామంలో లేడీ డాక్టర్లను నియమించక పోవుటగూర్చి.)

To reduce the allotment of Rs. 3,80,65,600 for Medical by Rs. 100

(రంపచోడవరం తాలూకా కొండమొదలు గ్రామంలో ఆసుపత్రిని పెట్టక ఆ ప్రజలకు వైద్యసౌకర్యం కలిగించనందుకు.)

To reduce the allotment of Rs. 3,80,65,600 for Medical by Rs. 100

భద్రాచలం తాలూకా గౌరిదేవిపేట గ్రామములో ఆసుపత్రి పెట్టక పోవుటగూర్చి.)

The motions were negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 3,80,65,600 for Medical by Rs. 100

(నెల్లూరుజిల్లా ఉదయగిరి తాలూకా వింజిమూరు [illegible] ఆసుపత్రిని ప్రభుత్వంవారు స్వాధీనపరచుకోవలెనందుకు.)

To reduce the allotment of Rs. 3,80,65,600 for Medical by Rs. 100

(ప్రభుత్వ వైద్యశాలలలో డాక్టర్లు లేని కొరతను తీర్చనందుకుగాను.)

The motion was negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 3,80,65,600 for Medical by Rs. 100

Non-opening of a Hospital at Alladurg, Taluk Andole.

To reduce the allotment of Rs. 3,80,65,600 for Medical by Rs. 100

Non-opening of a Primary Health Centre at Mudimanik village, Taluk Andole.

To reduce the allotment of Rs. 3,80,65,600 for Medical by Rs. 100

Non-stopping of private practice by Government Doctors.

The motion was negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 3,80,65,600 for Medical by Rs. 100

(1) To discuss about the general policy of the Government in regard to the administration of the Medical Department ;

(2) to discuss about the inadequate medical aid given to Rural Dispensaries ;

(3) to discuss about the inadequate medical staff provided for the Head-quarters Hospital, Eluru ;

(4) to discuss about the serious repurcussions arising out of the recommendations of the Pay Committee allowing Assistant Surgeons to take to private practice.

The motion was negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 3,80,65,600 for Medical by Rs. 100

(ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యము మరి మందులు అందుబాటులో లేనందుకు నిరసన తెలియజేయుటకు.)

To reduce the allotment of Rs. 3,80,65,600 for Medical by Rs. 100

(గ్రామీణ ప్రజలకు వైద్య సదుపాయము అందించుటకు కనీసం ప్రతి రెవిన్యూ ఫిర్కా కొక ఆసుపత్రి ప్రకారంగా వైద్యా ఏర్పాటుచేయకుండుటను గురించి.)

To reduce the allotment of Rs. 3,80,65,600 for Medical by Rs. 100

(ప్రసూతి వైద్యశాలలు ప్రతి తాలూకా కేంద్రములో నెలకొల్పి ప్రజలకు ప్రసూతి బాధలు రాకుండా చేయకపోవడంను చర్చించుటకు.)

The motions were negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 3,80,65,600 for Medical by Rs. 100

(For not providing at least one Rural Medical Dispensary with full equipment and medicines in each and every Revenue Firka in all the District of Andhra Pradesh.)

The motion was negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 3,80,65,600 for Medical by Rs. 100

To discuss the attitude of the Government Doctors towards the patients.

The motion was negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 3,80,65,600 for Medical by Rs. 100

(To impress upon the Government to take keen interest in starting colleges for Indian System of Medicines - Ayurvedic and Unani.)

To reduce the allotment of Rs. 3,80,65,600 for Medical by Rs. 100

(Failure of the Government to provide more rural dispensaries in backward areas like Indaur and Asifabad taluks in Adilabad District.)

To reduce the allotment of Rs. 3,80,65,600 for Medical by Rs. 100

(To discuss the failure of the Government to increase the allotment made for the purchase of the medicines in various hospitals.)

The motions were negatived.

Sri Pillalamarri Venkateswarlu : I demand division, Sir.

The House divided :

Ayes : 34; — Noes : 116.

The motions were negatived.

Mr. Speaker : The question is:

To reduce the allotment of Rs. 3,80,65,600 for Medical by Rs. 100

(Necessity of opening X-Ray plant in every District Head-quarters Hospital.)

The motion was negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 3,80,65,600 for Medical by Rs. 100

(Not granting the aid for construction of the Meternity-ward at Nirmal.)

To reduce the allotment of Rs. 3,80,65,600 for Medical by Rs. 100

(Not appointing a lady doctor at Nirmal Civil Hospital.)

To reduce the allotment of Rs. 3,80,65,600 for Medical by Rs. 100

(Not granting the grant-in-aid to the vaid at Kuntala village, Nirmal Taluk.)

To reduce the allotment of Rs. 3,80,65,600 for Medical by Rs. 100

(Not opening of Health Centres in Adilabad District according to the Second Five-Year Plan.)

The motions were negatived.

Mr. Speaker: The question is .

To reduce the allotment of Rs. 3,80,65,600 for Medical by Rs. 100

(నాగార్జునసాగరు ప్రాజెక్టు కాల్వల ప్రవ్వకంద్విష్ట్యా జనాభా పెరుగు దలను గమనించి పల్నాడు తాలూకా వారంపూడి డిస్పెన్సరీకి అవసరమైన మేరకు మందులను సప్లయిచేసేట్లు జిల్లాబోర్డువారికి తగు ఉత్తర్వులు జారీచేయ నందులకు)

To reduce the allotment of Rs. 3,80,65,600 for Medical by Rs. 100

(ప్రభుత్వ ఆసుపత్రులకు, రోగులకు సరిపడు మందులు సప్లయి చేయ నందులకు, మంచాలసంఖ్యను పెంచనందులకు)

To reduce the allotment of Rs. 3,80,65,600 for Medical by Rs. 100

(ఆయుర్వేద వైద్యమునకు ప్రభుత్వం తగు ప్రోత్సాహం ఇవ్వనందులకు.)

To reduce the allotment of Rs. 3,80,65,600 for Medical by Rs. 100

(గుంటూరుజిల్లా పల్నాడు తాలూకా దాచేపల్లి ఆసుపత్రిని ఎన్నో సంవత్సరాలుగా పల్లికు సత్రంలో ఉంచుతూ ఆసుపత్రి భవన నిర్మాణానికి పూనుకోనందులకు.)

To reduce the allotment of Rs. 3,80,65,600 for Medical by Rs. 100

(పల్నాడు తాలూకా మాచర్లలోని ప్రభుత్వ ఆసుపత్రిని పెంపుదల చేయనందులకు, మంచాలసంఖ్య పెంచనందులకు, ప్రహరీగోడను నిర్మించ నందులకు.)

To reduce the allotment of Rs. 3,80,65,600 for Medical by Rs. 100

(మనరాష్ట్రానికి అవసరమైన మందులమ్మకాలు సెంట్రలుస్టోర్సునుండి, కొనుగోళ్లు చేయుటకు బదులు మన రాష్ట్రములోనే ఒక సెంట్రలుస్టోర్సును ఏర్పాటుచేయుటకు పూనుకోనందులకు, జిల్లా మెడికలు ఆఫీసర్లు కొనుగోలు చేయుపద్ధతిని అమలు పర్చనందులకు.)

To reduce the allotment of Rs. 3,80,65,600 for Medical by Rs. 100

(రోగులఖండు ఆసుపత్రులకు [illegible] స్థిరపరచుకు పోవడాన్ని గురించి చర్చించుటకు.)

To reduce the allotment of Rs. 3,80,65,600 for Medical by Rs. 100

(ప్రభుత్వ ఆసుపత్రులలో జరుగుచున్న బంధుప్రీతి, పక్షపాతంను, అవినీతిని అరికట్టుటకు ప్రభుత్వం పూనుకోనందులకు.)

To reduce the allotment of Rs. 3,80,65,600 for Medical by Rs. 100

(రాష్ట్రంలో తగినన్ని టి. బి. శానిటోరియంలు స్థాపించి ఉయబాధతో బాధపడేవేదలకు ఎడ్మిషనులు దొరికేందుకు ఏర్పాట్లు చేయనందులకు.)

To reduce the allotment of Rs. 3,80,65,600 for Medical by Rs. 100

(గ్రామీణ ప్రాంతాలలోని ఆసుపత్రులలో డాక్టర్ల కొరత దృష్ట్యా మెడికలుకోర్సుకు సీట్లు యిచ్చేటప్పుడే వైద్యవృత్తిలో ఉత్తీర్ణులు అయినతరువాత తప్పనిసరిగా గ్రామీణప్రాంతంలో కనీసం ఓనంవత్సరాలు పనిచేయాలనే నిబంధనను ప్రవేశపెట్టుటద్వారా గ్రామీణప్రజలకు వైద్యసౌకర్యాలు కల్గించేందుకు ప్రభుత్వం పూనుకోనందులకు.)

The motions were negatived.

Mr. Speaker: The question is:

To reduce the allotment of Rs. 3,80,65,600 for Medical by Rs. 100

(మెట్ పల్లి తాలూకా సెంటరులో డాక్టరుశేక ప్రజలు ఈబ్బందులపాలు అవుతున్నవిషయం చర్చించటానికిగాను.)

To reduce the allotment of Rs. 3,80,65,600 for Medical by Rs. 100

(కరీంనగరం గవర్నమెంటు ఆస్పత్రిలో మందులు బీదరోగులకు ఉచితంగా సప్లయిచేసే పరిస్థితులు కల్పించనందుకు విరసనగా.)

To reduce the allotment of Rs. 3,80,65,600 for Medical by Rs. 100

(రాష్ట్రమంతటా ముఖ్యముగా కరీంనగరంలో శ్వాసవ్యాధిగ్రస్థులకు ప్రమాదకర సౌకర్యాలు నిమిత్తము కనీసం ఒక్క దాయస్ను నైనా ఏర్పాటు చేయుటకు విచారించి, చర్చించాలని కోరుతున్నాను.)

To reduce the allotment of Rs. 3,80,65,600 for Medical by Rs. 100

(ప్రతిజిల్లాకు ఒక్క వ్యాధికి కనీసం ఒక్క స్పెషలిస్టునైన నియమించ జాలనందుకు విచారం తెల్పుతూ.)

The motions were negatived.

Mr. Speaker : The question is:

To reduce the allotment of Rs. 3,80,65,600 for Medical by Rs. 100

(తూర్పుగోదావరి జిల్లా అమలాపురం హెడ్ క్వార్టర్సు ఆసుపత్రిలో ఆపరేషను థియేటరు కట్టి 'ఎక్సరే' థియేటరు కట్టనందుకు.)

To reduce the allotment of Rs. 3,80,65,600 for Medical by Rs. 100

(తాలూకా హెడ్ క్వార్టర్సు ఆసుపత్రులలో ఉచిత వైద్యము, రోగులే మందులు కొనుక్కొనే పరిస్థితులను, రోగులవద్ద లంచాలు వసూలుచేసే పద్ధతిని ఇంతవరకు ప్రభుత్వము అరికట్టకపోయినందుకు.)

The motions were negatived.

Mr. Speaker : The question is:

To reduce the allotment of Rs. 3,80,65,600 for Medical by Rs. 100

(To discuss the failure of Government to provide even elementary medical aid in the major part of Telangana.)

To reduce the allotment of Rs. 3,80,65,600 for Medical by Rs. 100

(To discuss the failure of the Governmet in starting the Medical College at Warangal during 1958-59.)

The motions were negatived.

Mr. Speaker : The question is:

To reduce the allotment of Rs. 3,80,65,600 for Medical by Rs. 100

(To discuss the failure of Government to improve the condition of District and Taluka Dispensaries and increase the allotments of Medicines, instruments, equipments and diet in the Hospitals of Telangana.)

The motion was negatived.

Mr. Speaker : The question is:

To reduce the allotment of Rs. 3,80,65,600 for Medical by Rs. 100

(తెలంగాణాలో హైదరాబాదు ప్రభుత్వ కాలములో ప్రతి పంచాయతీ ఉన్న గ్రామానికి మందుల పెట్టెలు సప్లయిచేస్తూ ఉండేది. కాని గత 2 సంవత్సరాల నుండి మందుల పెట్టెలు యిచ్చే పద్ధతిని ఆపుచేసినందుకు.)

To reduce the allotment of Rs. 3,80,65,600 for Medical by Rs. 100

(నల్లగొండ జిల్లా కేంద్ర దవాఖానాలో ఎక్సురే యంత్రాన్ని ఏర్పర్చనందుకు.)

To reduce the allotment of Rs. 3,80,65,600 for Medical by Rs. 100

(రామన్నపేట తాలూకాలో ప్రసూతిశాలను నిర్మించాలని ప్రభుత్వం మంజూరిచేసిన ధనాన్ని ఇంతవరకు భవన నిర్మాణముకు పూనుకోనందున.)

To reduce the allotment of Rs. 3,80,65,600 for Medical by Rs. 100

(నల్లగొండ జిల్లాలో కనీసం ఒక గిర్దావరు హల్కాకు ఒకటి చొప్పున ఒక డిస్పెన్సరి స్థాపించడానికి పూనుకోనందువ.)

To reduce the allotment of Rs. 3,80,65,600 for Medical by Rs. 100

(కనీసం 50 గ్రామాలకు ఒక ప్రసూతి శాలను ప్రభుత్వము ఏర్పాటు చేయడానికి గుర్తించలేనందున.)

The motions were negatived.

Mr. Speaker : The question is:

To reduce the allotment of Rs. 3,80,65,600 for Medical by Rs. 100

(నారాయణపేట తాలూకా [illegible] వారు మంచి పని చేయనందులకు నిరసన తెలుపుటకు.)

To reduce the allotment of Rs. 3,80,65,600 for Medical by Rs. 100

(నారాయణపేట తాలూకా దవాఖానాలో ఒక సంవత్సరం నుండి డాక్టరు లేనందుకు ప్రధాన చర్యలు చర్చించుటకు.)

The motions were negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 3,80,65,600 for Medical by Rs. 100

(ఖమ్మంజిల్లాలో తమకు జబ్బు సంభవించినప్పుడు రోగనిర్ణయం చేయించుకొనుటకు వరంగల్లు మరియు హైదరాబాదు వెళ్ళవలసి వుంటున్నది. అట్టి రోగనిర్ణయం మిషను, స్కీమును ఖమ్మంజిల్లా సెంటరుఅయిన ఖమ్మం హాస్పిటలులో ప్రభుత్వం ఉచితవసతితో నిర్మించనందులకు.)

To reduce the allotment of Rs. 3,80,65,600 for Medical by Rs. 100

(వివిధ ప్రభుత్వ వైద్యశాలలు ప్రజల జబ్బులకు తగినమందులను సప్లయి చేయలేక పోవుచున్నందులకు.)

To reduce the allotment of Rs. 3,80,65,600 for Medical by Rs. 100

(ఖమ్మంమెట్టులో టి. బి. హాస్పిటల్ స్థాపించుటకుగాను ప్రభుత్వం బిల్డింగు ఫౌండేషనుకూడ వేయించి 8 సం. అయినను అట్టి టి. బి. హాస్పిటలును గురించి ఏమీ ఆలోచించనందులకు.).

The motions were negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 3,80,65,600 for Medical by Rs. 100

(For not providing suitable buildings for the Taluk Head-quarters Hospital at Tadepalligudem.)

The motion was negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 3,80,65,600 for Medical by Rs. 100

(ఆసుపత్రులలో మందులు లేకపోవుట, రోగులను వైద్యులు నిర్లక్ష్యముగాను చులకనగాను చూచుట, సర్వీసులో సీనియారిటీ కలవారి లిస్టు క్రమముగా వుంచకపోవుట; అనధికారియొక్క పలహాలు సలహా కమిటీల సమావేశములు నెలకు ఒక దఫా జరపకపోవుట, ఆసుపత్రులలో బెడ్సు సంఖ్య పెంచకపోవుట, వైద్యులు అధికంగా ఆసుపత్రులలో లేకపోవుట, తాలూకాహెడ్‌క్వార్టర్సు ఆసుపత్రులు ప్రారంభించి జరుపకపోవులకుగాను.)

The motion was negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 3,80,65,600 for Medical by Rs. 100

(Not provinicialising the Taluk Headquarters Hospital, Chipurupalli and to supply it medicines adequately.)

The motion was negatived.

DEMAND No. XIX—Public Healt - Rs. 2,51,58,900.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 2,51,58,900 for Public Health by Rs. 100

(వేదవాంద్రు నివసించే మునిసిపాలిటీ ఏరియాలలో పరిశుభ్రత లేక పోవుటచే అనారోగ్యములకు గురియగుచున్నందున యీ విషయము ప్రభుత్వం దృష్టికి తీసుకురాగలందులకు.)

The motion was negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 2,51,58,900 for Public Health by Rs. 100

(కలరావ్యాధి సంభవించినప్పుడు సెలైన్ ఇచ్చుటద్వారా యెక్కువ మందిని రక్షించుటకు వీలుండగా, సెలైన్‌ను హెల్త్ ఆఫీసర్ల ద్వారా కలరా రోగులకు ఇప్పించుటకు యేర్పాటు చేయనందులకు.)

The motion was negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 2,51,58,900 for Public Health by Re. 1

(Non-supplying of medicines timely for villages for cholara and other diseases.)

To reduce the allotment of Rs. 2,51,58,900 for Public Health by Re. 1

(Non-supplying of small-pox medicine for villages timely.)

To reduce the allotment of Rs. 2,51,58,900 for Public Health by Re. 1

(Non-opening of a Lepercy Hospital at every Taluk Headquarters.)

To reduce the allotment of Rs. 2,51,58,900 for Public Health by Re. 1

(Non-opening of a Hospital at every R. I. Circle at every taluq.)

The motions were negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 2,51,58,900 for Public Health by Rs. 100

(To discuss about the general policy of the Government in regard to the administration of the Department of Public Health.)

The motion was negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 2,51,58,900 for Public Health by Rs. 100

(పల్లెగ్రామాలలో వచ్చుచున్న మశూచి, మూరి అనే రోగాలకు పకాల మునకు పబ్లిక్ హెల్త్ అధికారులు వెళ్ళి నుందులు యిచ్చి ఆ రోగాలకు గురి యగుచున్న వారిని కాపాడనందువలన.)

The motion was negatived.

Sri Pillalamarri Venkateswarlu : I demand division, Sir.

The House divided :

Ayes : 35 ; — Noes : 118.

The motion was negatived.

ఒక గౌరవ సభ్యుడు : కట్ మోషన్ మూవ్ చేసినవారు సభలో లేకపోతే, వాటిని ఓటుకు పెట్టవచ్చునా ?

మిస్టర్ స్పీకర్ : ఏ కట్ మోషన్ మూవ్ చేసినా ఓటుకు పెట్టవలసి వుంది. అందుచేత ఓటుకు పెట్టవలసి వుంది.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 2,51,58,900 for Public Health by Rs. 100

(కలరారోగాలు వచ్చే ఈ కాలాలలో ముందుగనే పబ్లిక్ హెల్త్ అధికారులు వెళ్ళి పల్లె గ్రామాలలోని ప్రజలక కలరా రాకుండా మందులు ఇస్తూ లేనందువలన, మరియు కలరా రాకుండా క్రిములను నశింపచేయుటకు ఆ విధానములను ప్రజలలోకి వెళ్ళి చెప్పక పోతూన్నందువలన.)

The motion was negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 2.51,58,900 for Public Health by Rs. 100

మసూచి, కలరా, రక్తవిరోచవాలు మొదలగు అంటుజాడ్యములు వచ్చి ప్రతి సంవత్సరం ప్రజలు పడుచున్న బాధలకు ముందుగానే జాగ్రత్తలు తీసుకోకపోవటంను చర్చించుటకు

To reduce the allotment of Rs. 2,51,58,900 for Public Health by Rs. 100

(ప్రతి తాలూకా కేంద్రములో ఒక సంచారక ఆసుపత్రిని నెలకొల్పి ప్రజల ఆరోగ్యమును కాపాడబూనుకోకపోవడంను గురించి)

The motions were negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 2,51,58,900 for Public Health by Rs. 100

(Not taking of protected water supply scheme of Nirmal Municipality" so far.)

To reduce the allotment of Rs. 2,51,58,900 for Public Health by Rs. 100

(To impress on the Government the first preference should be given to protected water and accordingly vans should be provided to local bodies.)

To reduce the allotment of Rs. 2,51,58,900 for Public Health by Rs. 100

(To exempt the loans given to the local bodies for protected water by the Government prior to the formation of Andhra Pradesh.)

To reduce the allotment of Rs. 2,51,58,900 for Public Health by Rs. 100

(Failure to take preventive measures against the spread of infective diseases like small-pox, measeles and Cholera etc.)

The motions were negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 2,51,58,900 for Public Health by Rs. 100

(పల్లెటూర్లలో అంటురోగాల నివారణకు నిరోధక చర్యలు తీసుకోనేందుకు ప్రభుత్వం పూనుకోనందులకు.)

To reduce the allotment of Rs. 2,51,58,900 for Public Health by Rs. 100

(మెడికలు మరియు పబ్లిక్ హెల్తు డిపార్టుమెంటులను ఒకే డిపార్టుమెంటుగా రూపొందించుటకు ప్రభుత్వము పూనుకోనందులకు.)

To reduce the allotment of Rs. 2,51,58,900 for Public Health by Rs. 100

(జిల్లాలలో ఫామిలీ ప్లానింగును గురించి సరిఅయిన ప్రచారం జరుగనందులకు.)

To reduce the allotment of Rs. 2,51,58,900 for Public Health by Rs. 100

(గ్రామాలలో మలేరియా జబ్బుతో బాధపడే వేదలకు ఉచితంగా సప్లయి చేయుటకుగాను క్వినా మాత్రలు పరిపూరా చేయనందులకు.)

To reduce the allotment of Rs. 2,51,58,900 for Public Health by Rs. 100

(కలరా తగిలినవారికి ఇవ్వవలసిన సెలైన్ ఇంజెక్షన్సు అందుబాటులో ఉండే హెల్తు ఇన్‌స్పెక్టర్లు ఇచ్చుటను తగు శిక్షణనిచ్చుటకు ప్రభుత్వము పూనుకోనందులకు.)

To reduce the allotment of Rs. 2,51,58,900 for Public Health by Rs. 100

(అంటురోగాలు తగిలిన రోగులను ప్రత్యేకంగా ఏర్పాటులలో గ్రామంలో ఆసుపత్రి సౌకర్యమును ఏర్పాటు నిర్మించుటకు ప్రభుత్వం పూనుకోనందులకు.)

The motions were negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 2,51,58,900 for Public Health by Rs. 100

(To discuss the failure of Government in not taking adequate steps when Cholera broke out in Warangal District during 1958, which resulted in thousands of deaths.)

To reduce the allotment of Rs. 2,51,58.900 for Public Health by Rs. 100

(To discuss the failure of the Government in not taking adequate steps when cholera, small-pox etc., broke out in various places of Andhra Pradesh which resulted in large number of deaths.)

The motions were negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 2,51,58,900 for Public Health by Rs. 100

(To discuss the failure of Government in control the Filaria in Telangana.)

To discuss the failure of Government to establish Maternity and Child Welfare Centres in backward areas.

The motion was negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 2,51,58,900 for Public Health by Rs. 100

(గ్రామాలలో ఆయా ఋతువులలో వ్యాపించే అంటువ్యాధుల నివారణ కొరకు ప్రతి తాలూకా కేంద్రములో ఒక సంచారక వైద్య దళం మరియు ఒక వ్యాను ఏర్పాటుచేసి అంటురోగాల నివారణకు ప్రభుత్వం పూనుకోవందున)

To reduce the allotment of Rs. 2,51,58,900 for Public Health by Rs. 100

(గ్రామాలలో అంటువ్యాధుల నివారణ కొరకు ప్రభుత్వము తీసుకొనవలసిన చర్యలు తీసుకోడానికి గాను గ్రామాలలో ఉండబడే వైద్యులను ఉపయోగించుకొని నివారణ చేసే వ్యాధుల నివారణకు పూనుకోవందున)

The motions were negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 2,51,58,900 for Public Health by Rs. 100

(ఆరోగ్య కమిటీల ఏర్పాటు చేయకపోవుట, కలరా సమయాలలో దృష్టిలోవుంచుకుని సెలైను తగినంత, డాక్టరు స్టాకులో ఉంచుకొనకపోవుటవల్ల అనేకమంది ప్రజలు చనిపోవుచున్నందుకు, మలేరియా కంట్రోలు స్టాఫ్ వుండి కూడా వారికి మందులు సప్లయిలేక వృధాగా స్టాఫ్ వుంచుకున్నందుకుగాను స్టాపుకు రిస్క్ ఎలెవెన్సు ఇవ్వనందుకు.)

The motion was negtived.

DEMAND No. XL - Captial Outlay on Improvement of Public Health - Rs. 94,09,200

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 94,09,200 for Captial Outlay on Improvement of Public Health by Rs. 100

Criticising the Government for not providing for water-supply works for Palakonda Taluk, Srikakulam District.

The motion was negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 94,09,200 for Captial Outlay on Improvement of Public Health by Rs. 100

(ప్రతిగ్రామమ్ములోను ఒక హైస్కూలు కేంద్రము అమలేర ఒక భవనము నిర్మించి దానిలో ఆరోగ్యసలహా కమిటీలు సమావేశపర్చుట ఆ భవనములో ప్రచురణ పత్రములు, బొమ్మలు, రోగనివారణ తెలుపుపు పటములు ఏర్పాటు చేయకపోవుటగూర్చి.)

The motion was negatived.

DEMAND No. XVIII — Medical Rs. 3,80,65,600

Mr. Speaker : The question is :

"that the Government be granted a sum no exceeding Rs. 3,80,65,600 under Demand No. XVIII — Medical."

The motion was adopted.

DEMAND No. XIX — Public Health Rs. 2,51,58,900

Mr. Speaker : The question is :

"that the Government be granted a sum not exceeding Rs. 2,51,58,900 under Demand No. XIX — Public Health."

The motion was adopted.

DEMAND No. XL — Capital Outlay on Improvement of Public Health Rs. 94,09,200

Mr. Speaker : The question is :

"that the Government be granted a sum not exceeding Rs. 94,09,200 under Demand No. XL — Capital outlay on improvement of Public Health."

The motion was adopted.

మిస్టర్ స్పీకర్ : ముఖ్యమంత్రిగారు పరిశ్రమల డిమాండ్ గురించి యివాళ రిప్లయి చెప్పగలరా ?

శ్రీ యన్. సంజీవరెడ్డి : సభ్యులు అడిగిన విషయాలకు మధ్యాహ్నం ఆఫీసుకు పోయి ఇన్‌ఫర్‌మేషన్ తెప్పించవలసియుంటుంది. ముఖ్యంగా పరిశ్రమలకు సంబంధించిన విషయాలకు సమాధానం కావాలంటే మధ్యాహ్నం ఇన్‌ఫర్‌మేషన్ తెప్పించి, రేపు ఉదయం యీ డిబేటుకు నా జవాబు ఎఫెక్టివ్‌గా యివ్వగలుగుతాను.

మిస్టర్ స్పీకర్ : ముఖ్యమంత్రిగారు రేపు జవాబు యిస్తారు.

DEMAND No. XXIV—Industries - Rs. 1,68,66,200.

DEMAND No. XLII—Capital Outlay on Industrial Development (Road Transport Corporation) - Rs. 2,98,31,800.

Sri N. Sanjiva Reddy : Mr. Speaker, Sir, on the recommendation of the Governor, I beg to move :

"That the Government be granted a sum not exceeding Rs. 1,68,66,200 under demand No. XXIV — Industries.

That the Government be granted a sum not exceeding Rs. 2,98,31,800 under Demand No. XLII— Capital Outlay on Industrial Development. (Road Transport Corporation)

Mr. Speaker : Motions moved.

శ్రీ ఎన్. సంజీవరెడ్డి : ఈ డిమాండును మూవ్ చేస్తూ యీ మొత్తమును sanction చేయవలసినదని కోరుతున్నాను. మన దేశములో పరిశ్రమలను అభివృద్ధి చేసుకొనుట ఎంత అవసరమో అందరికీ తెలుసు. పరిశ్రమాభివృద్ధికి యీ మొత్తము చాలదని, యింకా ఎక్కువ మొత్తము ఖర్చుపెట్టవలెనని మిత్రులు కోరుతూఉంటారు. పరిశ్రమలలో ఆంధ్రప్రదేశ్ వెనుకబడి యున్నది. పరిశ్రమలు బాగా అభివృద్ధిచెందిన రాష్ట్రాలు—బొంబాయి, బెంగాల్, బీహార్ వంటి రాష్ట్రాలు చాల ముందుకు పోయినవి. దక్షిణభారతంలో ఆంధ్ర ప్రదేశ్‌తో పోల్చుకుంటే పరిశ్రమలలో మద్రాసు, మైసూరు రాష్ట్రములు మెరుగుగా ఉన్నవి. మనము యింత వెనకపడి ఉండుటకు చాల కారణములున్నవి. విద్యుచ్ఛక్తికొరత ఒకటి. Co-operative effort లేదు. పదిమంది కూడి డబ్బు పోగుచేసి చక్కగా పరిశ్రమలను నడుపుదామనే సదభిప్రాయం కలగకపోవడంవల్ల, తగిన ప్రచారం లేకపోవడంవల్ల, ప్రారంభించడానికి పంకోచిస్తున్నారు. ప్రైవేటురంగంలో పరిశ్రమలు బాగా అభివృద్ధికి రావడంలేదు. రాజమండ్రి పేపరుమిల్లు ఎప్పుడో ప్రారంభించబడింది. ఎన్నో పర్యాయములు తలక్రిందులై ఇప్పుడే తేరుకొంటున్నది, కొద్దిపాటి షుగర్ ఫాక్టరీస్, సిమెంటు ఫాక్టరీస్ తప్ప ఆంధ్రప్రాంతంలో పరిశ్రమలు ఉన్నవి అని చెప్పుకొనుటకు వీలులేదు. గరివిడిలో క్రోమాంగనీస్, ఇప్పుడు కొత్తగా వైజాగ్‌లో కాల్ సెక్స్‌రిఫైనరీస్ ప్రైవేటు ఫాక్టరీ ఉన్నది. వైజాగ్‌లో ship building yard బాగానే అభివృద్ధి అవుతున్నది. అది రాష్ట్రీప్రభుత్వమునకు సంబంధించినదికాదు. తెలంగాణాలో ప్రభుత్వమునకు సంబంధించిన పరిశ్రమలు చాల ఉన్నవి. మంచి ఉద్దేశంతో, మైసూరు రాష్ట్రముకన్న ఎక్కువ ముందుకు పోవాలనే అభిలాషతో 20 ఏండ్లక్రితం పరిశ్రమలు ప్రారంభించారు. దురదృష్టవశాత్తు అవి సరైన పరిస్థితిలో లేవు. గతబడ్జెట్ సమావేశంలో నేను elaborate note ఒకటి circulate చేశాను. పరిశ్రమలు ఎట్లా ఉన్నవి, ప్రభుత్వ పెట్టుబడి ఎంతెంత ఉన్నది, ఎట్లా నష్టపడినది చెప్పాను. అదంతా యిప్పుడు తిరిగి చెప్పను. కాని యీ పరిశ్రమలను బాగుపరచదలచి ఈ సంవత్సరం తీసుకొన్న చర్యలు చెబుతాను. నిజాం షుగర్ ఫాక్టరీని ప్రభుత్వం స్వాధీనం చేసుకొన్నది, మేనేజింగ్ ఏజన్సీని తీసుకున్నది. ఇంతకుముందు ప్రభుత్వ స్వాధీనములో ఉన్నదానిని ప్రైవేటురంగానికి కన్‌స్ట్రక్షన్ కంపెనీకి అందచేసి ఉండేవారు. ప్రభుత్వమునకు majority shares ఎప్పుడు డైరెక్టుగా కంట్రోల్ జరియాలనే ఉద్దేశంతో, ఆ సెక్రటేరియట్ ఏజన్సీని [illegible] ఆధికారమును స్వాధీనం చేసుకొన్నాము. [illegible] I. A. S. ఉద్యోగి శ్రీ విద్యాసాగర్‌ను అక్కడ నియమించడం జరిగింది. గత సంవత్సరం

రు. 80, 90 లక్షల లాభంవచ్చినది. ఇంకా ఆడిట్ రిపోర్టు రాలేదు. మామూలుగా వచ్చేదానికన్న దాదాపు రెండింతలు ఆదాయం పెరిగింది. కాని ఈ సంవత్సరము పెద్ద ఆదాయం వస్తుందని చెప్పలేము. నిజాంసాగర్ చెరుకుపంట చాల దెబ్బతిన్నది. నీరు తక్కువ అయినందువల్లనై తేనేమి, నీరు సకాలములో సరఫరా కానందువల్ల నయితేనేమి, చెరుకు బొంగుపారి షూగ్రోజ్ కంటెంట్ తగ్గింది. అందువల్ల రైతులకు, ఫాక్టరీకి అంత పెద్ద లాభాలు రావని తేలింది. ఏమైనా లాభం రానివ్వండి, నష్టము రానివ్వండి, ఆ మేనేజ్‌మెంటు ప్రభుత్వ ఉద్యోగస్థునిద్వారా నడుపుతున్నాము. అక్కడ ఏవైనా పొరపాట్లు జరిగితే కఠినమైన చర్యలు పుచ్చుకోటానికి, సరైన మార్పులు చేయటానికి మనకు ఎక్కువ అవకాశాలు ఏర్పడతాయి. కాబట్టి, దానిని స్వాధీనము చేసుకోవటము జరిగింది.

ఇవాళ ప్రశ్నోత్తరముల సందర్భములో టాజ్‌గ్లాస్ ఫ్యాక్టరీ గురించి మాట్లాడారు. టాజ్‌గ్లాస్ ఫ్యాక్టరీ రక్షించటానికి వీల్లేని అధ్వాన్నపరిస్థితిలోనికి పోయింది. అక్కడ ఉన్న మెషినరీ చాల పురాతనమైనదని అన్నారు. నేను ఇండస్ట్రియల్ ఎడ్వయిజరీ కమిటీలో ఉన్న పెద్దలను ఇద్దరు ముగ్గురిని పంపి అక్కడ పరిశీలన చేయమని చెప్పాను. వారు కూడ యీ ఫ్యాక్టరీని రక్షించుకోవటం కష్టమన్నారు. దీనిని లిక్విడేషన్‌కు తీసుకుపోమని హైకోర్టులో చాలా వేశాము. లిక్విడేషన్ పూర్తి అయ్యేవరకు, దాని ఆస్తిపాస్తులు రక్షించుటకు ఒక అధికారిని వేయమన్నాము. హైకోర్టువారు అంగీకరించి ఆ చర్య పుచ్చుకొన్నారు. కాబట్టి దానిని రక్షించుటకు వీల్లేనపుడు, లిక్విడేట్ చేసి, అవసరమైతే ప్రభుత్వమే దీనిని పూర్తిగా నడపటానికిగాను ప్రయత్నము చేస్తాము.

సింగరేణి విషయము నేను పలుమారులు చెప్పి ఉన్నాను. అదికూడ యీ సంవత్సరమే హైనలైజ్ చేసుకొన్నాము. ఆల్ ఇండియా గవర్నమెంటువారు దీనికి కావలసిన షేర్ ధనాన్ని, దానికి కావలసిన అప్పును ఇవ్వటానికి, యీ సెకండ్ ప్లాన్ పీరియడులో (అంటే రానున్న రెండు సంవత్సరాలలో) 8 మిలియన్ టన్నుల టార్‌గేట్ రీచ్ కావటానికి కావలసిన పదుపాయాలు కలుగజేస్తామన్నారు. తప్పకుండా ఆ టార్‌గేట్ రీచ్ అవుతామనే హామీని మేముకూడ ఇచ్చాము.

కొద్ది రోజులకుపూర్వము బెల్లంపల్లిలో ఉన్నటువంటి హైదరాబాదు కెమికల్సు ఫర్టిలైజర్సు ఫ్యాక్టరీ విషయంలోకూడ చర్య పుచ్చుకొన్నాము. దానిని మేనేజింగ్ ఏజన్సీ చర్చలుండి, డైరక్టర్సు దగ్గరనుండి, ప్రభుత్వము స్వాధీనము చేసుకొని ప్రభుత్వంలో ఉన్న ఆఫీసరునుగాని ఫర్టిలైజర్ ఫ్యాక్టరీకి మేనేజింగ్ ఆఫీసరుగా ఎపాయింట్ చేసి, వాళ్లకే దానిని ఆ ఫర్టిలైజర్

ఫాక్టరీకికూడ అధికారిగా వేసినాము. వారే దానిని పరిశీలనచేసి, సరైన పద్ధతిలో పెట్టుటకు చర్య తీసుకొన్నారు. వీళ్లైనంతవరకు తగాదాపడకుండా, ఇక్కడ, ఇంతకుముందు ఉన్నటువంటి మేనేజింగ్ డైరెక్టర్సుతో, మేనేజింగ్ ఏజన్సీతో, ఏదో ఒక పద్ధతిలో, రాజీపద్ధతిలో, స్వాధీనం చేసుకోవాలని ప్రయత్నం చేయటంవల్లనే కొద్దిగా ఆలస్యం అయింది. ప్రభుత్వం ఒడిదుడుకులుగా చేయాలనుకొంటే, గడిచిన సంవత్సరమే బెల్లంపల్లిలో ఉన్న ఫర్టిలైజర్ ఫ్యాక్టరీని స్వాధీనంచేసుకొని ఉండేది. కాని, "అది ఇక లాభం లేదు; దీనిని మనము నడపలేము; మనం నడపడంవల్లనష్టం వస్తోంది; ప్రభుత్వం కేపిటల్ పెట్టి లాభం వచ్చేటట్లు చేస్తారు. ప్రభుత్వం ఎడిషనల్ కేపిటల్ పెట్టి ఏమైనా లాభం వచ్చే విధంగా చేస్తుందేమోనని" దానిని నడుపుతున్న వ్యక్తులు అనుకొని, మనకు దానిని స్వాధీనం చేశారు. అది చాల సంతోషకరమైన విషయము. రాజీపద్ధతులలో స్వాధీనం చేసుకోవటంలో ఎంతో మంచితనం ఉంది. కాబట్టి అది స్వాధీనం చేసుకొన్నాము.

నేను ఇప్పుడే చెప్పినట్లు—షుగర్ ఫ్యాక్టరీని స్వాధీనము చేసుకొన్నాము. సింగరేణి కాలరీలో మనం మెజారిటీషేర్స్ 51% షేర్స్ రిజెయిన్ చేసుకొన్నాం. గవర్నమెంట్ ఆఫ్ ఇండియావారి ఎసిస్టెన్స్ సంపాయించుకొన్నాం. 3 మిలియన్‌టన్స్ టార్‌గేట్ రీచ్ కావటానికి కావలసిన చర్యాల్లన్నీ చేసుకొన్నాము. యజ్ గ్లాస్‌ఫ్యాక్టరి విషయంలో లిక్విడేషన్ తీసుకువచ్చి అవసరమని తోస్తే, మనమే కొని (అప్పుడు కావలసి ఉంటే) నడపటానికి వీలుంది. లేదా ప్రయివేట్ వ్యక్తి ఎవరైనా కొనటానికి సిద్ధంగా ఉంటే, ఆయనకు ఇవ్వటానికి. మనం తయారుగా ఉన్నాము. కాని ప్రభుత్వం పెట్టిన డబ్బు మాత్రం తాజ్ గ్లాస్‌ఫ్యాక్టరీనుండి ఏమాత్రం అయినా వస్తుందనే ఆశ నాకు పోయింది. అక్కడ ఉన్న ఆస్థి విలువ బై బెల్‌టిస్‌కు సరిపోతుందేమో! మనకు ఏమాత్రమైనా మిగులుతుందా అనేది అనుమానంగానే ఉంది. ఏమైనా "చేతులు కడుక్కొందాము; ఈ బురదలో దిగితే ఇంక లాభంలేదు" అనే ఉద్దేశంతో లిక్విడేషన్‌కు గాను కోర్టులో దావా వేశాము. ఆ కార్యక్రమం జరుగుచున్నది. బెల్లంపల్లి ఫ్యాక్టరి విషయంకూడ చెప్పాను.

వరంగల్‌లో ఉన్న ఆజంజాహి మిల్స్ విషయం ఆలోచించాము. అవి అంత లాభకరంగా లేవు. అవి నష్టంతో వడుస్తున్నవి. అక్కడ ఎంత కేపిటల్ పెడితే బాగుపడుతుందో చెప్పలేము. కాని, అక్కడ మనకు మెజారిటీ షేర్స్ లేవు. కేవలం 34 పర్సెంట్ మాత్రమే ఉన్నాయి. దానిని స్వాధీనం చేసుకోటానికి మేనేజింగ్ ఏజన్సీ కావచ్చును గాని మెజారిటీ షేర్స్ మనకు లేవు. దీనిని గురించి కేబినెట్‌లో కూడా చూచాప్రాయంగా చర్చించాము. "షేర్స్

మార్కెట్‌లో కొందామంటే, ధరలు ఒకరకంగా ఉన్నాయి. లేదా, మనం ఇచ్చిన లోన్ డబ్బును షేర్ కేపిటల్ క్రింద కన్‌వర్ట్ చేసుకొందామా?—దానికి కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. ఇవన్నీ ఆలోచించి, పిలైనప్పుడల్లా, మార్కెట్‌లో వచ్చిన షేర్స్‌ను కొని, ఈ 26 పర్సెంట్‌ను, 51 పర్సెంట్ వరకు పెంచుకొని తరువాత ఎడిషనల్ ఎమౌంట్ సింక్ చేసి, ఇంప్రూవ్ చేయటానికి వీలవుతుందా అనేది ఆలోచిస్తున్నాము.

సిర్‌సిల్క్‌లో మనకు మెజారిటీ షేర్స్ లేవు. చాల కొద్దిగా షేర్స్ ఉన్నవి. ఇదివరకు 27 పర్సెంట్ ఉండేవి. కాని ఎడిషనల్ షేర్ కాపిటల్ పిలవటంతోటి, ప్రభుత్వం తాను కొనకపోవటంవల్ల, తనకు ఉన్న అవకాశాన్ని కోల్పోవటంవల్ల, ఇంకా షేర్ కేపిటల్ తగ్గిపోయింది. ఇది నాలుగైదు సంవత్సరాల క్రిందట జరిగింది. ఇప్పుడు దానిని ఏమీ చేయలేని పరిస్థితిలో ఉన్నాము.

ఆల్విన్ మెటల్ వర్క్స్ గురించి ప్రభుత్వం తీసుకొన్న చర్యలు తమ కందరికి ముందరే మనవిచేశాను, అది పూర్వమే బిర్లా స్వాధీనములో వుండినది. వారు ఇంప్రూవ్ చేయటానికి ప్రయత్నం చేస్తున్నారు. వాళ్లు ఒకటి చెప్పారు—"మీరు కావాలంటే ఇప్పుడే స్వాధీనం చేసుకోండి. కాని మమ్మల్ని ఎడిషనల్ కేపిటల్ సింక్ చేయమని చెప్పి, లేపు పొద్దున్నే మమ్మల్ని తీసివేస్తామంటే లాభంలేదు, ఇన్నేళ్ళవరకు మీరు ఉండండి అని మాకు ఎస్యూరెన్సు ఇవ్వండి" అన్నారు. "ఆ షేర్ కేపిటల్ తగ్గించుకొని, ఫ్రెష్ కేపిటల్ ఇన్‌వైట్ చేసి, పది సంవత్సరాలు మీరు ఇంప్రూవ్ చేయండి; పది సంవత్సరాల తర్వాత తీసుకోటానికి ప్రభుత్వానికి రైట్ ఉన్నది" అనే క్లాజు పెట్టి, పదిసంవత్సరాల తర్వాత ప్రభుత్వము తీసుకొనుటకు అవకాశము ఉండేటట్టుగా ఏర్పాటు చేసుకొని, వారు దానిని ఇంప్రూవ్ చేసుకొనుటకు ఎలా చేశాము: నేను ఇప్పుడు కొత్తగా ఏర్పాటుచేసింది. కాదు, అది. ఫ్రెష్ కేపిటల్ పెట్టి బాగా నడపటానికి అవకాశం వారికి కల్పించాము.

సిమెంట్ ఫ్యాక్టరీస్, షుగర్ ఫ్యాక్టరీస్ రాష్ట్రంలో అభివృద్ధి అవుతున్నాయి. మనం నాలుగు కో-ఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీస్‌ను ఏర్పాటు చేసుకొనుటకు కావలసిన డబ్బు వసూలుచేసుకొని, ఫారెన్ ఎక్స్‌చేంజ్ కొరకు ప్రయత్నం చేశాము. కానీ ఇటీల్ ఇండియా పాలసీలో కొద్దిగా మార్పులావటంవల్ల ఫారెన్ ఎక్స్‌చేంజ్‌లో డిఫికల్టీస్ రావటంవల్ల, మనం అశించినట్లుగా ఫ్యాక్టరీలకు ఫారెన్ ఎక్స్‌చేంజ్ ఇవ్వలేకపోయారు. రెండుఫ్యాక్టరీలకు [illegible] ఇప్పామన్నారు. ఈ నలుగురు ఫ్యాక్టరీ ఓనర్స్ ఢిల్లీ పోయి ప్రయత్నించటంకు ఒప్పుకొన్నారు. రెండు ఫ్యాక్టరీస్‌కు ఫారెన్ ఎక్స్‌చేంజ్ [illegible] అంగీకరించారు. అంతవరకైనా సంతోషమే. కనీసం రెండైనా ఇస్తున్నాయి. వాళ్ళు

సంవత్సరము మిగిలిన రెండూ సంపాదించుకొనుటకు మనకు వీలవుతుంది. ఇప్పటికే ఆంధ్రదేశంలో కొన్ని సిమెంట్ ఫ్యాక్టరీస్‌లో 6.4 లెక్స్ టన్స్ ఫర్ యానమ్ ప్రొడ్యూస్ అవుతున్నది. ఇంకా 5 more units with licensed aggregate capacity of 9.9 lakhs కు సిద్ధం అవుతున్నాయి. ఆంధ్రరాష్ట్రంలో సిమెంట్, షుగర్ ఉత్పత్తి చాల ఎక్కువగానే ఉన్నది. దేశంలో మిగిలిన రాష్ట్రాలన్నింటిలోకన్నా, సిమెంట్‌లో మనం చాల ముందుకు పోయాము. ఆరెండు సెక్టర్స్‌లో మనం బాగానే ఉన్నాము.

సెంట్రల్ సెక్టర్‌లో మాకు పరిశ్రమలు కావాలని చాలనాళ్ళుగా ఒత్తిడి తెస్తున్నాము. ఫర్టిలైజర్ ఫ్యాక్టరీ కావాలన్నాము. ఎలక్ట్రికల్ ఎస్లిమెన్ సెస్ కావాలన్నాము. అవకాశంవచ్చినప్పుడల్లా చాలాచాలా అడుగుతూనేఉన్నాము. కాని ఇంతవరకు, దురదృష్టవశాత్తు యీ పదేళ్ళలో సెంట్రల్ సెక్టర్‌లో ఉన్న ఫ్యాక్టరీ ఒక్కటికూడ స్థాపించబడలేదు. పూర్వపు హైదరాబాదు రాష్ట్రంలో గాని, పూర్వపు ఆంధ్రరాష్ట్రంలోగాని ఒక్క ఫ్యాక్టరికూడ స్థాపించబడక పోవటం చాల విచారకరమైన విషయము. కాబట్టి యీ పర్యాయము (కొంత విసుగుతో అనండి) ఫర్టిలైజర్ ఫ్యాక్టరీని మనమే స్థాపించుకోవాలని, మనం ప్రారంభిస్తే తప్ప, ఇది జరిగేటట్లులేదనే నిశ్చయానికి ప్రభుత్వం వచ్చింది. అదృష్ట వశాత్తు తెలంగాణాలో కొత్తగూడెం ప్రాంతంలో, రాయలసీమ ప్రాంతంలో బొగ్గు ఉత్పత్తి బాగాఉండటంవల్ల ఆ ఫ్యాక్టరీని ప్రారంభించటానికి మంచి అవకాశాలు ఉన్నాయని అనుభవజ్ఞులు చెబుతున్నారు. దీనికి దాదాపు 60 కోట్ల రూపాయలు ఖర్చుఅవుతుంది. ఇందులో పారెక్స్‌చేంజ్ పార్ట్ 50 పర్సెంట్ ఉంటుంది. దాదాపు 15 కోట్ల రూపాయలు నగదు కావాలి. 15 కోట్ల రూపాయలు ఫారెక్స్ ఎక్స్‌చేంజ్ కావాలి. ఈ ఫారెన్ ఎక్స్‌చేంజ్ ఇబ్బందులు తప్పించుకోటానికి, వర్డ్ బాంక్, మోర్గన్ స్టాన్లీమీద ఇతరదేశాలలో (జర్మనీకానీండి, అమెరికా కానీండి) అమెషినరీ సప్లయిచేయటానికి ఒప్పందంచేసుకొని, మనదేశంలో ఖర్చుపెట్టుకొనుటకు కావలసిన డబ్బు మనదేశంలోనే సమకూర్చుకోవచ్చును. డబ్బుకు మనం, మనరాష్ట్ర ప్రజానీకం తగ్గరకు పోవచ్చును. మన తెలంగాణాలోఉన్న రిజర్వ్స్ వాడుకోవచ్చును. ఈ ఉద్దేశ్యంతోనే, యీ ధైర్యంతోనే ప్రయత్నం చేస్తున్నాము. వాతావరణమూ ఇప్పటికీ ధైర్యమును ఉన్నది. ఈ సంవత్సరాంతంలోపల ఇక్కడ చేసుకోవలసిన కార్యక్రమం చేసుకొని, Government of India వారి అనుమతిపొంది, చెండల్ను విలిస్తే, ఫారెన్ కరెన్సీలో ఎక్కువ తక్కువ క్లెయిమును ఇస్తే, వారి దగ్గరనుండి, మెషినరీ తీసుకోవటానికి వీలు అవుతుంది అంటే 1959 సంవత్సరం ఆఖరుతోగా, ఒక simple నిర్ణయం, ఒక clear cut position ఏర్పాటు చేసుకోటానికి వీలవుతుందని నేను విశ్వసిస్తున్నాను.

మనం ఊరికే, యీ ఫ్యాక్టరీ పెట్టాలని అనుకొన్నంత మాత్రంచేతనే ఫర్టిలైజర్ ఫ్యాక్టరీలాంటి పెద్ద ఫ్యాక్టరీని పెట్టటం సాధ్యంకాదు. సింద్రీ ఫ్యాక్టరీ అంత ఫ్యాక్టరీని పెట్టుకోవటం అంత చిన్న విషయంకాదు. రాష్ట్రంలో ఉన్న ప్రజానీకం అంతా "ఇది మాకు కావాలి, మేము దీనిని పెట్టటానికి తోడ్పడతాము" అని చెబుతున్నారు. ఆ విశ్వాసంతోనే మనం ముందుకు పోతున్నాము. ఇది బ్రహ్మాండమైన విషయంకూడ కాదు. 3 కోట్ల 30 లక్షలమంది ఉన్న ఆంధ్రులు 30 కోట్ల రూపాయలు వెలకలిగిన ఒక పెద్ద ఫర్టిలైజర్ ఫ్యాక్టరీని పెట్టుకోవటం, పెద్ద బ్రహ్మాండమైన విషయంకాదు. 10 కోట్ల రూపాయలు దేశంలో వనూలు చేయకపోలేము. అందులో, ఆంధ్ర దేశంలో ఫర్టిలైజర్ ఫ్యాక్టరీ ఎంత అవసరమో మీ అందరికి తెలుసు. కనీసం 2,3 లక్షల టన్నుల ఎరువులు అయినా కావలసి ఉంటాయి. మనకు Government of India సరఫరా చేస్తున్నదిగాక ఇతర రాష్ట్రాలనుంచి ఎట్లా black market లో మన రాష్ట్రానికి వస్తున్నదో కూడ తెలుసు. ఒరిస్సా రాష్ట్రానికి supply చేస్తున్న ఎరువులలోగాని Bengal కు సరఫరాచేస్తున్న ఎరువులలోగాని కొన్ని వేల టన్నులు మన రాష్ట్రానికి వస్తున్నవి. మన రాష్ట్రములో ఎరువులు ఎక్కువ వాడుతున్నామనేదానికి యిదే నిదర్శనం. అందువల్ల Fertiliser factory కి కావలసిన machinery ని అప్పుగా తెచ్చిపెట్టుకొన్నా పని ప్రారంభించిన 4,5 ఏళ్ళలోపలనే అప్పు తీర్చటానికి వీలు అవుతుందనే ధైర్యముతో ఈ పని ప్రారంభించాం. ఈ పనికి మీ అందరి ప్రోత్సాహాన్ని ఇవ్వండి అని కోరుతున్నాను.

తెలంగాణాలో ప్రారంభించిన పరిశ్రమలను భాగుచేయడానికిగాని అంత్యం చేయడానికిగాని చర్యలు పుచ్చుకుంటున్నాం. భాగుచేయడానికి వీలులేని Taj glass factory లాంటి వాటిని experts చూచి examine చేశారు Experts అంటే- industrialists తో advisory committee ని వేశాము. అందులో ఒక team of advisors ను పంపించాము. వారుచూసి ఏమి లాభంలేదు అంటే దానిని అంత్యం చేయడానికిగాను చర్యలు పుచ్చుకున్నాం. భాగుచేయడానికి అవకాశం ఉన్నదనుకొన్న బెల్లంపల్లి fertilizer factory లాంటివి స్వాధీనం చేసుకున్నాం. దానికి Special Officer గా నాయక్ గారిని appoint చేశాము. వారిని Chief Secretary గారిని పరిశీలనచేసి, ఎంత డబ్బు పెట్టాలి improve చేయడానికి ఏమైనా అవకాశాలు ఉన్నాయేమో చూచి చాలా [illegible] వారు పోయి చూచివస్తారు. ఇవి మనం తీసుకుంటున్న చర్యలు. ఈ [illegible] మాత్రం చేసి [illegible] ఆంధ్రీకరిస్తున్నారు, [illegible] నేను అంగీకరిస్తున్నాను, చూచి [illegible] చూచిన తరువాత

(అభిమానం చూపడంలేదని నేను అనడంలేదు) అభిమానం పారిశ్రామిక పెత్తలుగాని, ప్రభుత్వంకాని చూపడం లేదేమోననిపిస్తున్నది. పరాయి రాష్ట్రాల నుంచి fresh capital రావడంలేదు. ఫ్యాక్టరీలు పెట్టగలిగినటువంటి శాహతు, యోగ్యత ఉన్నటువంటి పెద్దలు డబ్బు పెట్టడానికి ఎందుకో సంకోచిస్తున్నారు. ఏ private owner ఎచ్చి ఏ industry ప్రారంభించడానికి పూనుకున్నా వసతులు కల్పిస్తాం, land యిస్తాం, water యిస్తాం, electricity యిస్తాం బహిరంగంగా యివ్వగలిగిన సహకారంఅంతా యిస్తాం. దానికి ఆక్షేపణలేదు. అని ఎన్నివర్యాయాలు ఎన్ని meeting లలో చెప్పినా fresh capital మనకు పైనుంచి రావడానికి సంకోచిస్తున్నది. వారిని ఆకర్షించాలి మనం. ఎవిధంగా నైనాసరే వారికి కావలసిన facilities అన్నీ create చేసి ఆకర్షించాలి. దానికి ఒక్కటేమార్గం power cheap గా మనం యివ్వగలిగితే పరిశ్రమలు తొందరగా రావడానికి వీలుఉంటుంది. మనదేశంలో power లేదనే విషయం అందరికీతెలుసు. ఉన్నది ఒక్కరామగుండం థర్మల్ పవర్. Thermal station లో తయ్యారైన power పెద్దపెద్ద ప్రాజెక్టులకు పనికివచ్చేవిధంగా ఉండదు. కాబట్టి Hydel power లో బాగా ఉత్పత్తిఅయి పరిశ్రమ దారులకు చౌకగా మనం యివ్వగలిగితే, ఆనాడు యితర రాష్ట్రాలలో ఉన్నటువంటి capitalists మన రాష్ట్రంలో పరిశ్రమలు స్థాపించడానికి ప్రయత్నంచేస్తారు. అందుకనే శ్రీశైలం ప్రాజెక్టును వెంటనే ప్రారంభించి రానున్న 2, 3 ఏళ్ళలో power cheap గా దొరికేటట్లుచేస్తే పరిశ్రమలు అభివృద్ధి కావడానికి వీలుఅవుతుందని, హైదరాబాదు ప్రాంతానికి 100 మైళ్ళు లోపుఉండి Hyderabad చుట్టూ పరిశ్రమలు అభివృద్ధి కావడానికి వీలుఅవుతుందనే ఉద్దేశ్యంతో అదిచేశాము. అది పూర్తి కానిదే, Hydel power cheap గా available కాకపోతే పరిశ్రమలు ఎప్పుడూ కుంటుపడుతూనే ఉంటాయి. ఎప్పుడూ దెబ్బతింటూనే ఉంటాయి. అందువల్ల, మొట్టమొదట్లగా మనం electricity cheap గా దొరికేటట్లు చూచుకోవాలి. దానిని చౌకగా పరిశ్రమదారు అందరికీ అందేటట్లు చేయాలి. అప్పుడే మన పరిశ్రమలు అభివృద్ధికావడానికి వీలు అవుతుంది.

గొప్ప కార్యాన్నొకటి తలపెట్టుకున్నాం. ఏ State Government కూడ fertilizer ఫ్యాక్టరీని మేమే స్వంతంగా పెట్టుకుంటాం అని ధైర్యంగా ఢిల్లీ ప్రభుత్వానికి చెప్పలేదు. "న్యాయంగా మీరు యివ్వవలసిన సహాయం యివ్వలేదు కనుక మేమే చేసుకుంటున్నాము" అని ధైర్యంగా చెప్పడానికి సాహసించామంటే దానికి ప్రజాబలమే తప్ప వేరేకారణం ఏమీ లేదు. ప్రజాబలం పైన శాసన సభ్యుల సహకారం పైన ప్రభుత్వం కట్టుబడి యిలాంటి సాహసకార్యానికి దిగింది.

Industries విషయంలో మేము తీసుకున్న చర్యలన్నీ చెప్పాను. Last year statistics వగైరాలన్నీ అందజేశాను. ఇప్పుడు మార్పేమి లేదు. Last year యిచ్చిన figures కు ఈ year యిచ్చిన figures కు మార్పేమి లేదు. ఈ 4, 5 industries ను బాగుచేయడానికి మేము తీసుకున్న చర్యలు చెప్పాను ఇంకోరకంగా ఈ industries ను బాగుచేయడానికి సలహాలేమైన చెపితే ఆ సలహాలను పాటించడానికి సిద్ధంగా ఉన్నాను. మనకు ఉన్న industries యివే. Nizam Sugar Factory, Singareni Collieries, బెల్లంపల్లిలో ఉన్న Fertilizers Factory, ఇక్కడ ఉన్న Taj Glass Factory, Allwyns యివే మనకు ఉన్న major industries సిర్‌పూర్, సిర్‌సిల్క్ మనకు లేదని మొదటే చెప్పాను.

రాజమండ్రి Paper Mills 50 టన్నుల capacity కి పెంచాలని డబ్బు allot చేసుకున్నాం. కావలసిన డబ్బు ఉన్నది. కాని foreign exchange problem ఒకటి వచ్చినది. Machinery రావడం లేదు. Machinery లేక పోయినా సరే యిప్పు డున్నటువంటి 10 టన్నులను 20, 30 టన్నులకు పెంచడానికి మార్గాలు ఏమైనా ఉన్నాయా అని ఎక్కడనో సిర్‌పూర్‌లో ఉన్నటువంటి Paper experts ను రాజమండ్రికి పంపించి report తెప్పించుకున్నాం. క్రొత్తగా technician నను appoint చేశాము. Service Commission వాళ్ళు advertise చేశారు. మిగిలిన రాష్ట్రాలనుంచి కూడ technicians apply చేశారు. అందులో చక్కగా చదువుకొని యితర రాష్ట్రాలలో ఎక్కడో పనిచేస్తున్న ఆంధ్రుడుకూడ apply చేయడం జరిగింది. Service Commission వారి recommendation ప్రకారం అతనిని ఆంధ్ర రాజమండ్రి పేపరు మిల్లుకు post చేయడంజరిగింది. ఈపద్ధతిలో foreign exchange difficulties వచ్చినా, capital difficulties వచ్చినా ఉన్నవాటిని బాగుపరచడం ఎట్లా, Fertilizer Factory ని స్థాపించుకోవడం ఎట్లా అన్న సమస్యలు ప్రభుత్వాన్ని ఎదుర్కొంటున్నాయి. ప్రభుత్వంలో పరిశ్రమలలో బాగాఅనుభవం ఉన్నవాళ్ళెవరము లేము. కైతు సమస్యలనుగురించి బాగా తెలిసినవాళ్ళం ఉన్నాం. అందువల్ల ఏ decision తీసుకోవాలన్నా ఒకతూరి కాదు 4 తూర్లు Cabinet లో పెట్టి ఏ decision తీసుకుంటే ఏమి ప్రమాదం తీస్తుందోనని జాగ్రత్తగానే చూస్తున్నాం. తెలియక పోవడంవల్ల, అనుభవంలో లేకపోవడంవల్ల ఏమి పొరపాట్లు వస్తాయోనని Advisory Committee of Industrialists అని ఒక కమిటీ వేశాము. దానిలో మన రాష్ట్రంలో వాళ్ళనే కాకుండా మన రాష్ట్రంలో లేనివారిని, [illegible] తీసుకున్నాము. ఇతర రాష్ట్రాలలోనుంచి కూడ తీసుకున్నాము. [illegible] వారి సలహాలు

పొందుతున్నాం. సలహాలుఅయితే పొందుతాంగాని decision మాత్రం ప్రభుత్వమేతీసుకుంటుంది. వారిని పోయి పరిశ్రమలు చూచిరమ్మనమని చెబుతున్నాము. వారు యిచ్చిన report లు చదువుకుంటున్నాము. తరువాత Cabinet on its own responsibility, decision తీసుకుంటుంది. ఈ decision తీసుకోవడంలో కొంచం ఆలస్యం అవుతుంది. ఉదాహరణకు అజంజాహీ మిల్లులో shares కొనడమా లేక మన capital ను convert చేసుకోవడమా అనేది తేల్చుకోలేకపోయాం. రొన్ని నెలలు పట్టింది తేల్చుకోడానికి. మన shares ను convert చేసుకుంటే cost ఎక్కువ అవుతుంది. Market లో కొందామా అంటే lumpsum గా దొరకడంలేదు. ఈ రెండు పద్ధతులు తేల్చుకోడానికి ఒకతూరికాదు రెండుతూర్లు Cabinet meeting లో చర్చించుకొని కూడ ఒక నిశ్చయానికి రాలేకపోయాం. ఏమిచేస్తే ఏమి ప్రమాదం వస్తుందోనని చివరకు ఏమైవానరే మార్కెటులో దొరికినన్నే నిదానంగా కొందామని అనుకొన్నాం. ఇప్పటికి 5% మాత్రమే కొనగలిగాము. మార్కెటులో కావలసిన prices కు దొరకడంలేదు. పెచ్చు price యిస్తే దొరుకుతాయెమో. Market లో price quotation 'యింత' ఉంటే ఎక్కువ price ఎందుకు పెట్టారనే మాట ఎప్పటికైనా రావచ్చు. కాబట్టి quotation price కే దొరికినన్ని కొందామని అనుకున్నాం. అవి దొరకకుండాపోతున్నాయి. పిలైనంతవరకు జాగ్రత్తగానే చర్య తీసుకుంటూ decision తీసుకోవాలని చూస్తున్నాం.

చిన్నచిన్న పరిశ్రమల గురించి ప్రత్యేకంగా ఒక Minister ను appoint చేసుకున్నాం. మీకందరకు తెలుసు. Cottage industries కు గాని, Industrial estate కు గాని special attention వచ్చినది. ఈ industries తో కలిసి ఉన్నప్పుడు వాటికి కావలసిన proper attention యివ్వలేకపోయినాం. Major industries ను గురించే ఆలోచించడంవల్ల చిన్న చిన్నవన్నీ వాటి మధ్యపడి నలిగిపోతూ ఉండడం జరిగింది. భగవంతరావుగారికి ప్రత్యేకంగా ఆ portfolio యిచ్చాము. Major industries అయిదో, ఆరో తప్ప మిగిలిన industries అన్నీ వారిచేతిలోనే ఉన్నాయి. Industrial Estates, small scale industries, medium scale industries, Match factories, cycle parts వాటి production ఇవన్నీ వారిచేతిలో ప్రత్యేకంగా ఉండడంవల్ల వారు ప్రత్యేకంగా ఉద్యోగస్థులతో పదిమార్లు మాట్లాడి, ఉద్యోగస్థులు నలభైమంది ఉండగావారితో ప్రత్యేకంగా కార్యక్రమాన్ని చేస్తూ ఉండడంవల్ల కొనవరకు అదికూడ జరుగుతూ ఉన్నాయి.

Road transport కూడ Industries department portfolio లోకే వస్తుంది. R.T. విషయంలో తీసుకున్న చర్యలన్నీ మీకు తెలుసు. చాలకష్టాలకు గురై, చాలనిందలకు గురై, చాలతిట్లకు గురై తీసుకున్న చర్య అది. మంచిదో చెడ్డదో తెలుసుకొని ముందుకు పోవాలని ప్రయత్నిస్తున్నాం. కాని ఇప్పటికీ ఒక్కొక్కడికిపోయినప్పుడు ఆ ప్రాంతంలో రాజకీయాలకు సంబంధంలేని ప్రజలు కొంచం అనుకూలంగా ఉన్నది యింకా 'ఎక్కువ బస్సులు వేస్తే బాగుంటుంది' అని చెబుతున్నారు. 100 బస్సులు కొన్నాం. అవి చాలవు వారు కోరినన్ని బస్సులు వేయలేక పోవడంవల్ల యిబ్బంది పడుతున్నాం. కాని యిది చెడ్డది అని గాని, అనుకూలంగా లేదని బాగా నడవటం లేదనిగాని ఎవరు అనడం లేదు. దీనినిగురించి అప్పుడప్పుడు ఆశేపిస్తున్న మిత్రులకు మనవిచేస్తున్నాను. ఇకమీద పాతపద్ధతులు మానివేసి ఏదో జిల్లాలో ఎవరో పెట్టారని వారివైన కోపంతో ఎక్కడనో పెట్టారని అనుకోవడం చాల పొరపాటు. అలాంటి భావం లేనేలేదు. కృష్ణాజిల్లాలో ఉన్న 18 లక్షల ప్రజానీకం నన్ను ఆశేపిస్తున్నారని అనుకోవడం పొరపాటు లేదా అందరు నేను చెప్పినట్లే వింటున్నారని నేను అనుకోవడం పొరపాటు. ఏ కార్యక్రమం తీసుకొన్నా మంచి ఉద్దేశ్యంతోనే తీసుకొన్నాం బాగా నడపాలనే తీసుకున్నాం ప్రజలకేమంకోరే తీసుకున్నాం. ఈబస్సులను ఎప్పటికైనా nationalize చేస్తేనే తప్ప దేశానికి మోక్షంలేదని నాకు తెలుసు. సంపూర్ణమైన విశ్వాసం ఉన్నది కాబట్టే తీసుకుంటున్నాము. నేను చూశాను, అనేక పర్యాయాలు, passengers ను లోపలికి తోస్తూఉండడం అడవాళ్ళు ఉన్నారే, పిల్లలున్నారే అని ఆలోచించరు 2 రూపాయల లాభం వస్తుందంటే 10 మందిని ఒకరినెత్తిమీద ఒకరిని కూర్చోబెట్టడమే జరుగుతుంది. ఆ తర్వాత ఏమి ప్రమాదంవచ్చినా సరే. ఒక్కొక్కసారి 10 మంది, 20 మంది చచ్చిపోవడం కూడ జరుగుతున్నది. ఇలాంటి దురలవాట్లకు లోనై నడుపుతున్న private owners ను వీలైనంతవరకు తొలగించడం మంచిది. ఇలాంటి చర్యవల్ల ప్రజలకు అనుకూలంగాను ఉంటుంది. ప్రభుత్వానికి లాభంయూడ వస్తుంది నష్టం వచ్చేదికాదు పూర్వం తెలంగాణాప్రాంతంలో పాతబస్సులు ఉండడంవల్ల లాభం అంత ఎక్కువ రాలేదు ఈబస్సులన్నీ మార్చి, క్రొత్తబస్సులు వేట్టి recurring expenditure ను తగ్గించి, wastage ని తగ్గించి ఈకార్యక్రమాన్నంతా నవీకరించుకుంటారని ఆశిస్తున్నాను.

ఈబస్సురూట్ల వలనే పెద్ద లాభాలు రాకపోతే ఇంత బస్సురూట్లు కొరకు బస్సురూట్ల కొరకు. ఒక్క బస్సురూటుకు భాళీ వచ్చిందంటే ఎంతోమందిని [illegible] భావిస్తుంటారు. ఎంతోమంది [illegible] లు, నిందలు [illegible] ఈ విషయాన్ని మీకు తెలియనివి కావు. ఒకడు బస్సురూట్

సంపాదించుకొన్నాడనుకోండి. ఇచ్చినవాడు ఇతనికి స్నేహితుడు కాకపోయినా తక్కినవాళ్ళంతా ఆనాటినుండి అతనికి బద్ధవిరోధులైపోతారు. అనరాని మాటలు అంటారు. జాతీయం చేయుటవలన ఏ పదిమంది బస్సు ఓనర్సుకో నష్టం వస్తుందని దేశానికే ప్రళయం వస్తుందనే విధముగా ఆక్షేపించవద్దు అని చెబుతున్నాను. ఆ పదిమంది బస్సు ఓనర్సు చేసే అట్టహాసం అంతా యింతా కాదు. స్పెషల్ వ్యాన్‌లు వేసుకొని ఎంతో అట్టహాసం చేస్తున్నారు. వీనిని బాగుగా నిర్వహిస్తామని మనవి చేస్తున్నాను. కేంద్రప్రభుత్వం 50 లక్షల రూపాయిల నిచ్చింది. వీలైతే వచ్చే సంవత్సరం ఇంకొక 50 లక్షల వరకు వచ్చే అవకాశముంది. వీలైనంత ఎక్కువ మొత్తము మనముకూడ కేటాయించుకుందాము. సాధ్యమైనంత త్వరగా మిగిలిన జిల్లాలలోకూడ తీసుకోవాలని వాపుద్దేశం. దీనికిసంబంధించిన phased programme ఏమిటో నాకుతెలియదు. ఏ సంవత్సరంలోఎక్కడెక్కడ తీసుకుంటారో వారి programme ను ఇవ్వవలసిందిగా కోరాము. వారికి కూడ అది అంత సులభమైన పనికాదు. కొంచెం కష్టమైన పని. కష్టమైనప్పటికి కరెక్టుగా కాకపోయినా చాలావు సరియైన అంచనాలే వారెస్తారని నేను ఆశిస్తున్నాను.

ప్రస్తుతం మనమొక కొత్త పంథాలో పోతున్నాము. ఊరికే static గా కూర్చోలేదు. dynamic గా ముందుకే పోవడానికి ప్రయత్నిస్తున్నామని మనవి చేస్తున్నాను. పాత ఫ్యాక్టరీలను, చెడిపోయినవాటిని లేవనెత్తుకోవడంలోను, రక్షించుకొనడంలోను ఒక decision కు వచ్చి ముందుకు పోవాలనే ఆపేక్ష ఉన్నది. ఆ విధముగా decision తీసుకునేప్పుడు ఏవైనా తప్పులు చేస్తూండవచ్చును. ఇతర యిబ్బందులవలన నిశ్చయించినవాటిని ప్రభుత్వం స్వాధీనం చేసుకొనలేకపోవచ్చు. ఇందులో నా కింకొక భయంకూడ కలుగుతున్నది. "ఈ సంజీవరెడ్డి ప్రభుత్వము వచ్చిన తరువాత యింతకుముందున్న ఫ్యాక్టరీలను ఒక్కొక్కదానినే స్వాధీనం చేసుకుంటున్నారు; ఉన్నవారిని తరిమేస్తున్నారు. మేము వాటిని బాగుగా నడుపుకొనలేదా? మేము పెట్టినందువలననే గదా యీ ఫ్యాక్టరీలు వచ్చినవి. మమ్మల్ని తరిమేస్తున్నారు" అనే దురభిప్రాయముతో అక్కడక్కడ గుసగుసలను నేను వింటున్నాను. కొంతమంది మిత్రుల ఇళ్ళకు పోయి చెబుతున్నారు. "చూడండి మేము దేశాన్ని ఉద్ధరించడానికి ఇంత చేశాము. మమ్మల్ను ఈవాడు తరిమేస్తున్నాడు" అని vicious propaganda జరుగుతున్నది. దీనిని కొంతవరకు నేను ఎదుర్కొవలసివస్తుందని వాపుద్దేశం. కొన్ని యూనిట్లు [illegible] పెట్టాము. రెండు మూడు కోట్ల రూపాయలు ఒక్కొక్కదానిమీద పెట్టినప్పుడు [illegible] ప్రజలే సరిగా [illegible] బాగా [illegible] నడిపితే [illegible] మేమో !

ఒకవేళ నష్టపడినా యిబ్బందిలేదు అంటాను. ఆ విషయాలన్నీ చూసుకొనడానికి ఒక ఉద్యోగిని వేస్తాం. తప్పుఅయితే అతనిని punish చేసే అధికారం మన చేతిలో వుంది. పరిశ్రమలు ప్రయివేటు మేనేజిమెంటు క్రింద వుండుటవలన ఒక్కొక్క పరిశ్రమ ఒకరినుండి యింకొకరికి transfer అవుతూ చివరకు ఎక్కడనో తేలుతూవుంటుంది. దానివలన ఏర్పడే ఇబ్బందులకు ఎవరిని దండించవలయునో తెలియని పరిస్థితి వస్తున్నది. అయితే యీ విధంగా ప్రభుత్వం స్వాధీనంచేసుకొనడమువలన కొంతమందికి కష్టంకలిగించినవారము అవుతాము. కొంతమందికి వచ్చే అవకాశాలు పోవడానికి ఆస్కారముంది. అంతమాత్రంచేత మన కార్యక్రమం ఆపడానికి వీలులేదు. అలాంటి ప్రచారానికి శాసనసభ్యు లెవరూ లొంగవద్దని కోరుతున్నాను.

ఓపికవుంటే శాసనసభ్యులు కొంతమంది కలిసి కొత్తగూడెముకు పోయిరండి. అక్కడ ఏ విధముగా జరుగుతున్నదో పరిశీలించిరండి. కొత్తగూడెం దూరంకాదు. నిజాం షుగర్ ఫ్యాక్టరీకి కూడ పోయిరండి. మిమ్మల్ని ఎవరూ ఆటంకపరచరు. లేకపోతే నేను ఫోన్ చేసి చెబుతాను. వారు ఫ్యాక్టరీ అంతా చూపుతారు. రేపు శని, ఆది వారాలలో కొంతమంది శ్రీశైలం పోతున్నారు. వీటిని కూడ చూడవలసిన దేవాలయాలుగా భావించి వెళ్ళిరండి. "మేము యింతమందిమి కలిసి పోతున్నాము" అని నాకు తెలిపితే వారికి కావలసిన బస్సులను ఏర్పాటుచేస్తాం. మీరు వెళ్ళి, చూసి, information నాకు యివ్వండి. ఎక్కడెక్కడ ఎటువంటి తప్పులు జరుగుతున్నాయో చెప్పండి. అదే నేను మిమ్ము యివ్వవలసిందని కోరుతున్న సహకారం. ఈ విషయం నేను ప్రతిపక్ష సభ్యులకు, సభ్యులందరకు appeal చేస్తున్నాను. వెళ్ళి రెండురోజులపాటువుండి study చేసిరమ్మని కోరుతున్నాను

మనం పరిశ్రమల నెక్కువగా స్థాపించుకొనలేకపోతున్నాం. అంటే నిజానికి వారికున్నంత విచారం నాకూ వుంది.

బోధన్‌లో న్యూస్ ప్రింట్ ఫ్యాక్టరీని ఏర్పాటుచేసుకుందామనుకున్నాం, ఆంధ్రశాస్త్రీయమండి యిక్కడికి వస్తూవే decision తీసుకున్నాం. కేంద్రం నుంచి మంత్రులు, ఉద్యోగులు వచ్చారు. ఆగ్రిమెంటు అయిపోయింది. దాని విషయంలో dispute ఏమీలేదు. మెషనరీకోసరకు ఏదో foreign company కి order కూడ యిచ్చారు. కాని foreign exchange విషయంలోనో ఏమోగాదా రావడంవలన ఆ మెషనరీ రాలేదు. ఇటువంటి చిన్న ఫ్యాక్టరీలను— 4, 5 కోట్లవిలువగలవి పెట్టుకుందామన్న వాటికి foreign exchange తగా [illegible] చాలా విచారకరం. దానితో అది కుంటుపడిపోయింది. విశాఖ [illegible] పేపర్ మిల్లే ఇండియన్ ఫ్యాక్టరీని ఏర్పాటుచేసుకుందామన్న

కున్నాం. ఆది plan లో కూడ వుంది. అది కూడ అట్లనే పుండిపోయింది. ఈ విధంగా మనం కొన్నిటిని చేసుకొనలేకపోతున్నాము. అవి మన చేతిలో వున్నవి కావు. వీటిని స్థాపించుకోవడం మన చేతిలో పని అయితే మనం కేంద్ర ప్రభుత్వాన్ని దేనికొరకు కోరవలసిన అవసరం వుండదు. మన రాష్ట్ర ప్రభుత్వమే ఏనాడో స్థాపించుకొని వుండేది. దీనిలో కొన్ని foreign exchange difficulties వున్నవి. కేంద్రం యొక్క assistance కావాలి. వారి ఆశీర్వాదం కావాలి. లేకపోతే ఏమి జరుగడానికి వీలులేదు. వారు కూడ ఏదో జర్మన్ కంపెనీకి ఆర్డరు యిచ్చారు. నేను యింతకుముందు తెలిపినటువంటి యిబ్బందుల వలన ఆ మెషినరీ రాలేదు. ఈ మధ్య ఒక ఆఫీసర్ జర్మనీకి పోయినారు. ఈ ఒక్క విషయమే కాదు. ఇతర విషయాలు కూడ చూడడానికి ఆయన వెళ్ళారు. బోధన్‌లో న్యూస్ ప్రింటు ఫ్యాక్టరీని కనీసం వచ్చే సంవత్సరంలో నైనా సాధించుకోగలుగుతామని ఆశిస్తున్నాను. ఇంకా సాధించుకోవలసినవి చాల వున్నాయి. నిదానంగా అన్నింటిని సాధించుకొనడానికి అవకాశ ముంటుంది. అన్నింటిని ఒక్కసారే సాధించుకొనలేము. ఇప్పుడు చెడిపోయిన వాటిని సరిచేసుకొనడానికే చాలకాలము వృధా అయిపోతున్నది. దీనికితోడు ఒక బ్రహ్మాండమైన కార్యక్రమాన్ని మనం నిర్వహించబోతున్నాము. అదే ఫెర్టిలైజర్ ఫ్యాక్టరీ స్థాపన. ఇంకా షుగర్ ఫ్యాక్టరీ, సిమెంటు ఫ్యాక్టరీలను కొత్తగా ఏర్పాటుచేసుకోదలచుకున్నాము. అది private sector లో కానివ్వండి లేక co-operative sector లో కానివ్వండి. ఇవన్నీ జయప్రదం అయ్యేందుకు మనం కృషిచేయాలి.

ఇంకా చాల విషయాలకు సంబంధించి నా వద్ద నోట్సు వున్నది. అంతా నేనే తీసుకుని సభ్యుల కాలాన్ని వృధాపుచ్చదలచుకోలేదు. సభ్యులు యిచ్చే సూచనలన్నింటిని వ్రాసుకుంటాను. ఎనైనా అమలుజరుపవలసినవి వుంటే తప్పక అమలుజరుపుతామని ఘనవిచేస్తున్నాను. సభ్యులను చక్కని—పటిష్టమైన సలహాలు యివ్వవలసినదిగా కోరుతున్నాను. తిరిగి నేను రేపు ఉదయం సమాధానం చెబుతాను. మీ రడిగే ప్రశ్నలకు యీ మధ్యలో కొంత information తెప్పించుకొనడానికి అవకాశం వుంటుంది. ఇంకా ఏనైనా తీసుకోవలసిన చర్యలు వుంటే సభ్యులు యిచ్చే సలహాలపై ఆధారపడి ఆ చర్యలను తీసుకుంటామని చెబుతూ—యీ డిమాండును ఏకగ్రీవంగా ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

DEMAND No. XXIV—Industries—Rs. 1,08,50,400

Sri G. Suryanarayana (Gajapathinagaram-Reserved): **I beg to move:**

To reduce the allotment of Rs. 1,68,66,200 for Industries by Rs. 100

(శిల్పకారులకు వారి వ్యక్తులకు ప్రభుత్వంవారు ఆర్థికసహాయం చేయలేనందుకు)

To reduce the allotment of Rs. 1,68,66,200 for Industries by Rs. 100

(చేతి వృత్తులు గల కుమ్మర్లకు, ఎరుకలకులమువారికి వారి వృత్తులు చేసుకుని జీవించుటకు ప్రభుత్వం వారికి యేవి సహాయం చేయనందుకు యీ విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చుటకు)

To reduce the allotment of Rs. 1,68,66,200 for Industries by Rs, 100

(లోలు పరిశ్రమలద్వారా జీవించినవారికి విశాఖపట్నం జిల్లాలో ప్రభుత్వం ఇంతవరకు ఏ విధమైన సహాయము చేయలేదు. కనుక యీ విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకురాగలందులకు.)

To reduce the allotment of Rs. 1,68,66,200 for Industries by Rs. 100

(విజయవగరం తాలూకా గంగచోళ్ళపెంట గ్రామంలో చేనేత కేంద్రం ఏర్పాటుచేసుకుని, వాళ్ళ సొంతశక్తితో కొన్ని పరికరాలు తెచ్చుకుని ప్రస్తుతం 20 మంది పనిచేస్తూ ఇంకా అభివృద్ధిచేసుకుని కొన్నివందల కుటుంబములు బ్రతుకుటకు సహాయం గురించి ప్రభుత్వానికి వ్రాసుకున్ననూ ఏమిచర్య తీసుకోనందుకు.)

Mr. Speaker : Motions moved :

Sri M. Rajeswara Rao (Divi - Reserved) : I beg to move :

To reduce the allotment of Rs. 1,68,66,200 for Industries by Rs. 100

(To discuss about the general policy of the Government in regard to the promotion of Industries in the State ;)

(To impress upon the Government the necessity to encourage Leather Workers Co-operative Societies by entrusting all Government requirements in leather goods to such Societies ;)

(To discuss about the failure of the Government to start Tanning Unit at Eluru (West Godavari) so far ;)

though provision for the same has been made two years back.)

(To discuss about the failure of the Government to take steps for an amendment of the Shops and Establishment Act so as to enable the merchant clerks also to benefit therefrom:)

(To impress upon the Government the necessity to open Training Centres in all towns to rehabilitate the un-employed Harijan tanners.)

Mr. Speaker: Motion moved:

Sri K. Punnayya (Cheepurupalli-Reserved): I beg to move:

To reduce the allotment of Rs. 1,68,66,200 for Industries by Rs. 100

(That Government faild to pay importance on the industrialisation of the State.)

To reduce the allotment of Rs. 1,68,66,200 for Industries by Rs. 100

(That Government are not having the data regarding large scale industries to be started in the State.)

Mr. Speaker: Motion moved.

Sri Basawa Manaiah: I beg to move:

To reduce the allotment of Rs. 1,68,66,200 for Industries by Rs. 100

(Non sending of tannery map for building at Jogipet, Taluk Andole,)

To reduce the allotment of Rs. 1,68,66,200 for Industries by Rs. 100

(Non opening of a Home Industries Centre at every Taluk of Andhra Pradesh.)

To reduce the allotment of Rs. 1,68,66,200 for Industries by Rs. 100

(Non approving of a Ambachharka Sangha at Jogipet, Andole Taluk.)

To reduce the allotment of Rs. 1,68,66,200 for Industries by Rs. 100

(Non approving of a brass training centre at Regood Village, Andole Taluk.)

Mr. Speaker: motions moved.

Sri Battam Sriramamurthy (Vizianagaram): I beg to move:

To reduce the allotment of Rs. 1,68,66,200 for Industries by Rs. 100

(To discuss the retrogressive measures of the Government in handing over Government concerns to private Managements and to avoid mismanagement in industries.)

To reduce the allotment of Rs. 1,68,66,200 for Industries by Rs. 100

(To discuss the failure of the Government to nationalize the Bodhan Sugar Factory in which Government have 75% of the shares.)

To reduce the allotment of Rs. 1,68,66,200 for Industries by Rs. 100

(To discuss the failure of the Government to take suitable measures for expediting construction of Cement Factory at Vizianagaram, a licence in favour of which was granted long back.)

Mr. Speaker: Motions moved.

Sri Pillalamarri Venkateswarlu (Nandigama): I beg to move:

To reduce the allotment of Rs. 1,68,66,200 for Industries by Rs. 100

(To discuss the failure of the Government to subsidies small-scale and medium size industries with a view to improve their production quality and create their marketing facilities.)

To reduce the allotment of Rs. 1,68,66,200 for Industries by Rs. 100

(To discuss the failure of the Government to improve the existing industries in public sector in particular Praga Tools Corporation.)

To reduce the allotment of Rs. 1,68,66,200 for Industries by Rs. 100

(To discuss the failure of the Government to improve the wage structure in the industries either Government owned or managed or when the Government have more than 5% of the shares on a part with wage structure existing even in Private Industry.)

To reduce the allotment of Rs. 1,68,66,200 for Industries by Re. 1

To discuss the failure of the Government to reconstitute the Industrial Tribunal by increasing into strength to more than one and not more than three.

Mr. Speaker : Motions moved.

Sri S. Kasi Reddy (*Podili*)

Sri V. Visweswara Rao (*Mylavaram*)

Sri M. Nagi Reddy (*Mackerla*)

Sri G. Yallamanda Reddy (*Kanigiri*) : I beg to move :

To reduce the allotment of Rs. 1,68,66,200 for Industries by Rs. 100

(రాష్ట్రంలో ప్రభుత్వ యాజమాన్యమున ఏ ఒక్క ప్రధాన పరిశ్రమను 2 వ పంచవర్ష ప్రణాళికా కాలంలో స్థాపించేందుకు ఇంజినీరులకు శిక్షణ చేయనందులకు.)

To reduce the allotment of Rs. 1,68,66,200 for Industries by Rs. 100

(వాగాను అభివృద్ధి చేయడానికి గుంటూరు ప్రాంతంలో ఒక సిగరెట్టు ఫ్యాక్టరీని స్థాపించేందుకు తగు శ్రద్ధ చేయనందులకు.)

To reduce the allotment of Rs. 1,68,66,200 for Industries by Rs. 100

(బెజవాడ ఆంధ్ర సిమెంటు ఫ్యాక్టరీలోనూ, తాడేపల్లి సిమెంటు ఫ్యాక్టరీలోను తయారైన సిమెంటు అమ్మకంలేక నిల్వ వుండిపోతున్నప్పటికి ఇతర ప్రాంతాలకు ఎగుమతి అయ్యేందుకు తగుయేర్పాట్లు చేయనందులకు.)

To reduce the allotment of Rs. 1,68,66,200 for Industries by Rs. 100

(ప్రభుత్వ పరిశ్రమల నిర్వహణలో అనుసరిస్తున్న ప్రస్తుత విధానంపై గురించి ప్రజలకు వేటు పరిశ్రమలలో పెట్టబడిన ప్రభుత్వకార్మిక సంస్థని యాజమా

అయేట్లు తగు అజమాయిషీ చేయనందులకు, కుటీర పరిశ్రమలకు తగు ప్రోత్సాహము ఆచరణ రీత్యా చూపనందులకు ప్రభుత్వం ఏర్పాటుచేసిన పారిశ్రామిక అభివృద్ధి సలహాసంఘంలో ప్రతిపక్షాలకు ప్రాతినిధ్యం ఇవ్వనందులకు, రాష్ట్రంలో తయారైన సిమెంటు నిల్వ వుండకుండా అమ్మకం అయ్యేందుకు, తగు ఎగుమతి సౌకర్యాలు తదితర ఏర్పాట్లు చేయనందులకు, ఇనుపరాయి స్టేటు ప్రేడింగు కార్పొరేషనుద్వారా ఎగుమతిచేసేందులకు పూనుకోనందులకు, ఇనుపరాయి విస్తారంగా లభించే ప్రాంతంలో ముడి ఇనుము తయారుచేసే చిన్నతరవో పరిశ్రమను స్థాపించనందులకు.)

Mr. Speaker: Motion moved.

DEMAND No. XLII—Capital Outlay on Industrial Development Rs. 2,98,31,800

Sri P. Narsing Rao: I beg to move:

To reduce the allotment of Rs. 2,98,31,800 for Capital Outlay on Industrial Development by Re. 1

(To criticise the Government's failure to improve the condition of the existing industries owned by the Government and the Industries in which the Government has major percentage of shares and its complete failure to get the centrally sponsored heavy Industries for the State during the Second Plan.)

Mr. Speaker: Motion moved.

ముఖ్యమంత్రిగారు ప్రతిపాదించిన డిమాండ్, అంతమై కొందరు గౌరవ సభ్యులిచ్చిన కోత తీర్మానాలు సభవారి ఎదుట చర్చకు ఉన్నవి.

శ్రీ యం. చెన్నారెడ్డి (వికారాబాద్-జనరల్): అధ్యక్షా, ఇండస్ట్రీస్ గురించి మన రాష్ట్రప్రభుత్వానికి కావలసిన మొత్తం డిమాండుపైన ఈవాడు మనం చర్చిస్తున్నాము. పరిశ్రమలస్థాపనకోసం సంబంధించి రాష్ట్రప్రభుత్వాల కంటే కేంద్రప్రభుత్వంవద్ద అధిక మొత్తాలు ఉండడంవల్ల రాష్ట్ర బడ్జెట్‌లో అంత ప్రాధాన్యత ఇవ్వడానికి వీలు కాకుండా పోతున్నది. పంచవర్షప్రణాళికలలో కూడ పరిశ్రమలకు కేటాయించిన మొత్తాలు చూస్తే కేవలం మాత్రమే రాష్ట్ర ప్రభుత్వాలకు ఇచ్చే అవకాశాలు కన్పడి[illegible] గమనించవలసినది ఏమనగా [illegible]

లేదని మనకందరకూ తప్పకుండా తెలిస్తుంది రెండవ పంచవర్ష ప్రణాళికలో సుమారు 880 కోట్ల రూపాయలు ఇండస్ట్రీస్ కొరకు కేటాయించబడినాయి. కాని, రాష్ట్ర ప్రభుత్వాలకు అందునుంచి 28 కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించబడినది. మిగతా అంచనాలను 880 కోట్లకు రివైజ్ చేసినప్పుడుకూడ రాష్ట్రాలకు 28 కోట్లకంటె ఎక్కువ లేకుండా కేంద్రప్రభుత్వంవారు, ప్లానింగుకమిషనువారు ఏర్పాటు చేశారు. ఈ 28 కోట్ల రూపాయలుకూడ లడివరకు ఉండిన కమిట్‌మెంట్స్‌ను పూర్తిచేయడానికేతప్ప రాష్ట్రప్రభుత్వాలు కొత్త స్కీములను ఏర్పాటు చేసుకోడానికి వీలులేకుండా చేశారు. ఇది సరైనపద్ధతికాదు. దీనిని గురించి ప్లానింగు కమిషనువారు, కేంద్రప్రభుత్వంకూడ ఆలోచించడం అవసరమని నేను వారికి సూచనచేస్తున్నాను. కేంద్రప్రభుత్వానికి రాష్ట్రప్రభుత్వానికి మధ్య ఇరిగేషనుమున్నగు ప్రాజెక్టులుపరిధిలో నిర్ణయించారో అదేధోరణిలో రాష్ట్రప్రభుత్వాలకు అదనపు మొత్తాలను ఇవ్వడానికి వారు పూనుకోవాలని నేను యీ సందర్భాన ప్రత్యేకంగా మనవిచేస్తున్నాను. దీనిని గురించి ప్లానింగు కమిషన్ ఆలోచించాలి. నేషనల్ డెవలప్‌మెంట్ కౌన్సిలులో రాష్ట్రప్రభుత్వపు ముఖ్యమంత్రులందరూ దీనిని గురించి చర్చించుకొని పాలసీలో ఒక నిర్ధమైన మార్పుతెచ్చి వ్యవహరించవలసి వుంటుంది. కనీసం 3వ పంచవర్ష ప్రణాళికలో నైనా సరైన మార్పులు వచ్చేటట్లు చేయాలని కోరుతున్నాను. ఈ 880 కోట్లుగాని, మొదట్లో వుండే 690 కోట్లలోగాని ఆంధ్రప్రదేశ్‌లో ఎంతగా ఖర్చు చేశారనే విషయం చూస్తే చాల విచారంగా ఉన్నది. ఈ రాష్ట్రంలో ఒకటి కాకపోతే మరొకటి—అవకాశాలు ఉంటే స్థోమత, ఇతర నదుపాయాలు లేవని చెప్పడం మాత్రం ఎవరికి సాధ్యంకాదు. 550 కోట్లు లేక 690 కోట్లు లేక 880 కోట్ల రూపాయలు మాత్రమే కాకుండా ఇంకా అదనంగా కేంద్రప్రభుత్వంవారు రాష్ట్రములలో ఖర్చుచేసి ఫ్యాక్టరీలను, పరిశ్రమలను పెట్టడానికి పూనుకోవలసిన అవసరం ఉన్నది. ఇక రెండు పంచవర్షాలు మాత్రమే మిగిలినాయి. ఇప్పటికైనా తగు ఏర్పాట్లుచేసి మార్పులు చేసుకోగలిగితే బాగుంటుందని నేను సలహా ఇస్తున్నాను. ఇప్పుడు సాధ్యంకాకపోతే కనీసం మూడవ పంచవర్ష ప్రణాళికలో అయినాసరే 880 కోట్ల రూపాయలకు మించిన మొత్తమును ప్లానింగు కమిషన్‌వారు పరిశ్రమలకొరకు తప్పకుండా ఇవ్వాలి. మనరాష్ట్ర ప్రభుత్వానికి అధికమైన భాగం రావడం అవసరం. ఇది సంకుచిత ధోరణిలో చెప్పేమాట కాదు. భారతదేశంలోని అన్నిప్రాంతాలూ సరైన పద్ధతిలో అభివృద్ధిచేయడానికి అవకాశాలు ఉండాలి. పరిశ్రమలు పెట్టడానికి, ఒక ఫ్యాక్టరీ పెట్టడమనేది మంచిదికాదు, సాధ్యంకూడ కాదు. పెద్ద పెద్ద steel plants వంటి పరిశ్రమలు మాత్రమే కాకుండా iron ore మొదలగువని ఉన్న ప్రాంతాలలో పెట్టడం శ్రేయస్కరమయితే అటువంటివయినా కాని యీ

రాష్ట్రంలో ఒక్కటీలేకుండా మిగతా రాష్ట్రాలలో ఏర్పాటుచేయడం మంచిది కాదు Fertiliser factory విషయంలో ఆ ఇండస్ట్రీతో ఒకవిధముగ అనుబంధముగానుండేది మద్రాసులో ఇదివరకు ఒకటి ఉన్నదికదా యని, బొంబాయిలో ఒక ప్రాజెక్టు ఉన్నదికదా యని అక్కడనే అంటగడతామనే ఆలోచనలను కేంద్రప్రభుత్వంవారు, ప్లానింగు కమిషనువారు పునరాలోచించుకొని, ఆధోరణిని మార్చుకోవాలని యీసందర్భాన మీద్వారా సూచిస్తున్నాను. వ్యవసాయ పరిస్థితులలో నూతనపద్ధతులు అవలంబించి వ్యవసాయ కూలీలకు ఇతరవృత్తులను కల్పించుకోవలసి యున్నది. ఇట్టి పరిస్థితులలో పరిశ్రమలు పెద్దెత్తున తయారుకాకపోతే చాలా ప్రమాదకరమైన పరిస్థితులు వస్తాయనేది గుర్తుంచుకోవాలని మనవిచేస్తున్నాను. అయితే, మనరాష్ట్రంలో ఏయే పరిశ్రమలు పెట్టగలుగుతామనే విషయం ఆలోచించడంలో ప్లానింగు కమిషనులో ఉన్న experts ను మనప్రభుత్వం ప్రత్యేకంగా ఆహ్వానించి పరిశ్రమలకొరకు yardstick ఏమిటో, ఏవిధానం ప్రకారం పరిశ్రమలు పెట్టాలో తెలుసుకోవడం మంచిది. 3 వ పంచవర్ష ప్రణాళిక తయారయ్యేలోపుగా experts తో పరిశీలన చేయించి, records సిద్ధంచేయించినట్లయితే న్యాయం కలుగడానికి అవకాశాలుంటాయని రాష్ట్రప్రభుత్వానికి సలహా ఇస్తున్నాను. మన భారతదేశంలో పరిశ్రమల విషయం ఆలోచించేటప్పుడు రెండు పాలసీ రిజల్యూషనులు మన దృష్టికి వస్తాయి. కేంద్రప్రభుత్వం యొక్క industrial policy మీద 3-4-1948 లోను, 30-4-1956 లోను రెండు రిజల్యూషన్సు చేశారు. దేశంలో పరిశ్రమల అభివృద్ధి ఏ విధంగా జరుగుతుందో స్పష్టపరచడానికి ప్రయత్నం చేశారు. మొదటిదానిలో, ఏవి centarl industries కాజాలుతాయి, public sector లో తీసుకోగలమో, key industries ఏమిటి అనేది స్పష్టపరుస్తూ 12 పరిశ్రమలను పేర్కొన్నారు. 30-4-1956 లో వారు చేసిన తీర్మానాల వివరాలను చూపించి రెండు schedules ను సిద్ధం చేయించి 87 పరిశ్రమలను పేర్కొన్నారు వాటిని కేంద్రప్రభుత్వంవారే చూస్తుంటారు. ఒకవేళ, వాటిని రాష్ట్రప్రభుత్వం చేయదలచుకున్నా, కేంద్రప్రభుత్వం యొక్క అనుమతి లేకుండా చేయడానికి వీలులేదని 'Industrial Development and Regulation Act' క్రింద 87 పరిశ్రమలను, schedules లో చేర్చారు. Socialistic pattern of society కి అనుగుణ్యంగా చేస్తున్నామనే ఆలోచనతో వారు చేశారు. దానిని గురించి ఈ పాడు యీ శాసనసభలో మనం చర్చించడం అంతగా సరైనది కాకపోవచ్చు కాని ఒకటి, రెండు విషయాలు ప్రత్యేకంగా మనవి చేయవలసిన అవసరం ఉన్నది. ఈ industries లో public sector ఎంతగా పెరుగుతోంది? ఎంత పెరగాలి అనుకుంటున్నారు? ఈనాడు Public sector లో పెరుగుతున్న కొలదీ [illegible]

ధ్యేయాన్ని మనం దృష్టిలో పెట్టుకున్నప్పుడు efficiency ఏ విధంగా దెబ్బ తింటున్నదో, state capitalism పెరుగుతున్నదో, monopoly వస్తున్నదో తెలుస్తున్నది. Efficienly తగ్గితే ఉత్పత్తికి దెబ్బతగిలే పరిస్థితులు వస్తాయి అట్టి స్థితి రాకుండా చేసుకోవలసిన అవసరం ఉన్నది. లేకపోతే మూలసిద్ధాంతానికే దెబ్బతగులుతుందనే సంగతికూడ గుర్తుపెట్టుకోవలసి యుంటుంది. ఈనాడు అనేకచోట్ల public sectors లో ఉన్న పరిశ్రమలలో efficiency తగ్గుతున్నదా లేదా అనేది చూడవలసి యున్నది

ఈ మధ్యనే మనం Road Transport Bill ను చర్చించాము. అందులో 4 నయాపైసలకు బదులు 5 నయాపైసలు ఇచ్చుకోవలసిన అవసరం కలిగించాము. 4 నయాపైసలలోనే యింత పెద్దెత్తున లాభాలకొరకు ఎంత మందినో అవస్థలుపెడుతూ, సిఫార్సులు చేయిస్తూ, మంత్రులను, అసెంబ్లీ మెంబరులను అవస్థలు పెడుతున్నారన్న సంగతి ముఖ్యమంత్రిగారితోపాటు మనందరికీ నిండైన అనుభవం ఉన్నది. 4 నయాపైసలతోనే అంత సంపాదిస్తుంటే R.T.C. వారు తీసుకొన్న తరువాత efficiency ఏమి అయింది అని ప్రజలు మనలను తప్పకుండా అడుగుతారు. పెద్దపెద్ద ఫ్యాక్టరీల నిర్వహణలో కూడ యిట్టి పరిస్థితులు ఏర్పడటానికి అవకాశం కలుగుతోంది. ఈనాడు మేనేజింగ్ స్టాఫ్, సర్వీసెస్ ఎట్లా ఉన్నాయి! Industrial Projects కు తీసుకోడానికి పూనుకొంటున్నారా? Business Administrative College ఒకటి దేశంలో ఉండి—పరిశ్రమల నిర్వహణలో అనుభవంలేని I.C.S. and I.A.S. Officers ను factories management లో వేసినప్పుడు ప్రమాదకరమైన పరిస్థితులకు దారితీస్తుందనే సంగతి కూడ దృష్టిలో పెట్టుకోవాలని మనవిచేస్తున్నాను. పరిశ్రమలు public sector లో ఉండకూడదు, public sector లో management తీసుకోకూడదని చెప్పడం కాదు నా ఉద్దేశం. కాని, పరైన equipment, సమర్థతగలిగిన, అనుభవంగలిగిన నిపుణులు లేకపోతే public sector వల్ల దేశానికి లాభం బదులు నష్టం వాటిల్లుతుందని గుర్తుపెట్టుకోవాలి. యుగస్లావియా వంటి కొన్ని దేశాలలో competition బాగాపెట్టి public sector లో ఎంతగా పెంచినా monopoly అనేది లేకుండా చేసి private sectors కు కూడ అవకాశం యిచ్చి దానితో పోటీకి నిలవాలని ప్రయత్నిస్తున్నారు. ప్రభుత్వం public sector లో అత్తగారింట్లో యముండ ఉంటే అలా నిలా వ్యవహారంచేయడానికి అవకాశంలేదనే భావంతోనుగదేమో కొన్ని [illegible] తీసుకుందనే సంగతి దృష్టిలో పెట్టుకొని [illegible] కొంత [illegible] వ్యవహరించవలసి ఉంటుంది. మూలసిద్ధాంతాన్ని గుర్తించి వ్యవహరించవలసి యుంటుంది. Unrestricted and uncontrolled free

రాష్ట్రంలో ఒక్కటిలేకుండా మిగతా రాష్ట్రాలలో ఏర్పాటుచేయడం మంచిది కాదు. Fertiliser factory విషయంలో ఆ ఇండస్ట్రీతో ఒకవిధముగ అనుబంధముగానుండేది మద్రాసులో ఇదివరకు ఒకటి ఉన్నదికదా యని, బొంబాయిలో ఒక ప్రాజెక్టు ఉన్నదికదా యని అక్కడనే అంటగడతామనే ఆలోచనలను కేంద్రప్రభుత్వంవారు, ప్లానింగు కమిషనువారు పునరాలోచించుకొని, ఆధోరణిని మార్చుకోవాలని యీసందర్భాన మీద్వారా సూచిస్తున్నాను. వ్యవసాయ పరిస్థితులలో నూతనపద్ధతులు అవలంబించి వ్యవసాయ కూలీలకు ఇతరవృత్తులను కల్పించుకోవలసి యున్నది. ఇట్టి పరిస్థితులలో పరిశ్రమలు పెద్దెత్తున తయారుకాకపోతే చాలా ప్రమాదకరమైన పరిస్థితులు వస్తాయనేది గుర్తుంచుకోవాలని మనవిచేస్తున్నాను. అయితే, మనరాష్ట్రంలో ఏయే పరిశ్రమలు పెట్టగలుగుతామనే విషయం ఆలోచించడంలో ప్లానింగు కమిషనులో ఉన్న experts ను మనప్రభుత్వం ప్రత్యేకంగా ఆహ్వానించి పరిశ్రమలకొరకు yardstick ఏమిటో, ఏవిధానం ప్రకారం పరిశ్రమలు పెట్టాలో తెలుసుకోవడం మంచిది. 3 వ పంచవర్ష ప్రణాళిక తయారయ్యేలోపుగా experts తో పరిశీలన చేయించి, records సిద్ధంచేయించినట్లయితే న్యాయం కలుగడానికి అవకాశాలుంటాయని రాష్ట్రప్రభుత్వానికి సలహా ఇస్తున్నాను. మన భారతదేశంలో పరిశ్రమల విషయం ఆలోచించేటప్పుడు రెండు పాలసీ రిజల్యూషనులు మన దృష్టికి వస్తాయి. కేంద్రప్రభుత్వం యొక్క industrial policy మీద 3-4-1948 లోను, 30-4-1956 లోను రెండు రిజల్యూషన్సు చేశారు. దేశంలో పరిశ్రమల అభివృద్ధి ఏ విధంగా జరుగుతుందో స్పష్టపరచడానికి ప్రయత్నం చేశారు. మొదటిదానిలో, ఏవి centarl industries కాజాలుతాయి, public sector లో తీసుకోగలమో, key industries ఏమిటి అనేది స్పష్టపరుస్తూ 12 పరిశ్రమలను పేర్కొన్నారు. 30-4-1956 లో వారు చేసిన తీర్మానాల వివరాలను చూపించి రెండు schedules ను సిద్ధం చేయించి 97 పరిశ్రమలను పేర్కొన్నారు. వాటిని కేంద్రప్రభుత్వంవారే చూస్తుంటారు. ఒకవేళ, వాటిని రాష్ట్రప్రభుత్వం చేయదలచుకున్నా, కేంద్రప్రభుత్వం యొక్క అనుమతి లేనిదే చేయడానికి వీలులేదని 'Industrial Development and Regulation Act' క్రింద 97 పరిశ్రమలను schedules లో చేర్చారు. Socialistic pattern of society ని ముఖ్యంగా చేష్టుపెట్టామనే ఆలోచనతో వారు చేశారు. దానిమీదనుండి ఈ నాడు యీ శాసనసభలో మనం చర్చించడం అంతగా నచ్చినది కాకపోవచ్చు కాని ఇప్పటి రెండు విషయాలు ఇప్పటివరకు మనవి చేయవలసిన అవసరం ఉన్నది. ఈ industries లో public sector ఎంతగా పెరుగుతోంది? ఎంత పెరగాలి అనేవిషయాన్ని ఈనాడు చర్చించవలసిన అవసరం లేదు. Public sector లో పెట్టవలసినవి ఏ ఏ రకమైన ఇక్క

ధ్యేయాన్ని మనం దృష్టిలో పెట్టుకున్నప్పుడు efficiency ఏ విధంగా దెబ్బ తింటున్నదో, state capitalism పెరుగుతున్నదో, monopoly వస్తున్నదో తెలుస్తున్నది. Efficiency తగ్గితే ఉత్పత్తికి దెబ్బతగిలే పరిస్థితులు వస్తాయి. అట్టి స్థితి రాకుండా చేసుకోవలసిన అవసరం ఉన్నది. లేకపోతే మూలసిద్ధాంతానికే దెబ్బతగులుతుందనే సంగతికూడ గుర్తుపెట్టుకోవలసి యుంటుంది. ఈనాడు అనేకచోట్ల public sectors లో ఉన్నపరిశ్రమలలో efficiency తగ్గుతున్నదా లేదా అనేది చూడవలసి యున్నది.

ఈ మధ్యనే మనం Road Transport Bill ను చర్చించాము. అందులో 4 నయాపైసలకు బదులు 5 నయాపైసలు ఇచ్చుకోవలసిన అవసరం కలిగించాము. 4 నయాపైసలలోనే యింత పెద్దెత్తున లాభాలకొరకు ఎంత మందినో అవస్థలుపెడుతూ, సిఫార్సులు చేయిస్తూ, మంత్రులను, అసెంబ్లీ మెంబరులను అవస్థలు పెడుతున్నారన్న సంగతి ముఖ్యమంత్రిగారితోపాటు మనందరికీ నిండైన అనుభవం ఉన్నది. 4 నయాపైసలతోనే అంత సంపాదిస్తుంటే R.T.C. వారు తీసుకొన్న తరువాత efficiency ఏమి అయింది అని ప్రజలు మనలను తప్పకుండా అడుగుతారు. పెద్దపెద్ద ఫ్యాక్టరీల నిర్వహణలో కూడ యిట్టి పరిస్థితులు ఏర్పడటానికి అవకాశం కలుగుతోంది. ఈనాడు మేనేజింగ్ స్టాఫ్, సర్వీసెస్ ఎట్లా ఉన్నాయి! Industrial Projects కు తీసుకోడానికి పూనుకొంటున్నారా? Business Administrative College ఒకటి దేశంలో ఉండి—పరిశ్రమల నిర్వహణలో అనుభవంలేని I.C.S. and I.A.S. Officers ను factories management లో వేసినప్పుడు ప్రమాదకరమైన పరిస్థితులకు దారితీస్తుందనే సంగతి కూడ దృష్టిలో పెట్టుకోవాలని మనవిచేస్తున్నాను. పరిశ్రమలు public sector లో ఉండకూడదు, public sector లో management తీసుకోకూడదని చెప్పడం కాదు నా ఉద్దేశం. కాని, పరైన equipment, సమర్థతగలిగిన, అనుభవంగలిగిన విషయాలు లేకపోతే public sector వల్ల దేశానికి లాభం బదులు నష్టం వాటిల్లుతుందని గుర్తుపెట్టుకోవాలి. యుగస్లావియా వంటి కొన్ని దేశాలలో competition బాగాపెట్టి public sector లో ఎంతగా పెంచినా monopoly అనేది లేకుండా చేసి private sectors కు కూడ అవకాశం యిచ్చి దానితో పోటీకి నిలవాలని ప్రయత్నం చేస్తున్నారు. ప్రభుత్వం public sector లో అత్తగారింట్లో యుండి అల్లుని లాగా వ్యవహారంచేయడానికి అవకాశంలేదనే భావంకలుగజేసి [illegible] దృష్టిలో పెట్టుకొని [illegible] వ్యవహరించవలసి యుంటుంది. Unrestricted and uncontrolled free

enterprise అనేది దేశంలో ఉండడానికి ఎన్నటికీ అవకాశం లేదు. Restricted and controlled అయిన enterprise కు అవకాశాలు కలుగజేసి public sector కు పోటీగా దించి ఏమైనా efficiency కలుగచేయగలమేమో తీవ్రంగా ఆలోచించవలసిన పరిస్థితివచ్చింది.

ఈరాష్ట్రపు పరిశ్రమలకు సంబంధించిన వివరాలు కొన్ని ముఖ్యమంత్రి గారు తెలిపిచ్చారు. కాని మాకు యిప్పుడిచ్చిన యీ బడ్జెటు పుస్తకాలలో ఏమున్నాయో తెలుసుకొనవలెనని ప్రయత్నముచేశాము. నిజానికి అంకెలు తప్ప, factories కు సంబంధించిన యితర విషయాలు అంతగా ఆపుస్తకములలో లేవు. చివరకు రెండవసారి industries details యిచ్చే పుస్తకములలో కూడ అంకెలుతప్ప యితర వివరములు అంతగాలేవు. సభ్యులు వీటిని చదివి, చర్చలలో పాల్గొనడానికి ఏమాత్రముకూడ అవకాశములేదని, అందుచేత యీ సందర్భంలో నేను రాష్ట్రప్రభుత్వానికి కొన్నిసలహాలను యివ్వదలచుకున్నాను. ఇటువంటి చర్చలలో మమ్మల్ని పాల్గొననిచ్చి మేము చెప్పిన లోటుపాటులను అర్థము చేసుకొనవలెనంటే, మాకు యీ అంకెలతో యిచ్చిన పుస్తకమువల్ల అది సాధ్యపడదు. ఫ్యాక్టరీలలో లేదా యిండస్ట్రీస్‌లో లేదా ఏప్రాజెక్టులలో వచ్చిన administrative experience ఏమిటో మొదలగు పూర్తివివరములను గురించి ఒక చిన్ననివేదికను సభ్యులకు అందజేస్తే బాగావుంటుంది అని నేను సలహా యివ్వదలచుకున్నాను. రాజమండ్రి పేపర్ మిల్స్‌కు గతసంవత్సరము 22 లక్షల రూపాయలు కేటాయింపు జరిగినది. కాని యీ సంవత్సర budget estimate లో 20 లక్షల రూపాయలు ఖర్చవుతుందని అంచనావేశారు. నిన్న ముఖ్యమంత్రిగారు తమ ఉపన్యాసములో, foreign exchange కొరతవల్ల machinery తెప్పించుకొనలేకపోతున్నట్లు చెప్పారు. ఒకప్రక్క డబ్బు కేటాయింపులు ఆరుగుతుండగా రెండవప్రక్క foreign exchange కొరత అంటున్నారు. ఈరెండింటిని మేమేవిధముగా అర్థముచేసుకోవాలో నాకు మాత్రము ఏమీ తోచడము లేదు. వారు చెప్పిన కష్టములు చిక్కులు నిజమే కావచ్చును. అందుకని ఎంతడబ్బు కేటాయించబడినది, ఎంత ఖర్చవుతున్నది, ఖర్చు కాకపోవడానికి గల యిబ్బందులు, వీనిటి మొదలగు వివరాలను ఒకచిన్న నివేదిక ద్వారా శాసనసభ్యులకు అందజేస్తే బాగావుంటుందని నేను సలహా యిస్తున్నాను.

శ్రీ ఏవీ. వెంకటరెడ్డి : శ్రీ చెన్నారెడ్డిగారికి నేను ఒకవిషయం చెప్పవలసివున్నది. last year కొంతడబ్బు allot చేశాము కాని foreign exchange difficulties వల్ల ఆ amount ఖర్చుకాలేదు. We could not spend that amount last year. Therefore we are hoping that

at least this year we will be able to get some machinery. అందుకని యిప్పుడు మళ్ళీ డబ్బు allot చేసాము.

*డా॥ యమ్. చెన్నారెడ్డి: అధ్యక్షా, నన్ను క్షమించాలి. Last year budget లో '20 లక్షలు' అని అచ్చానుగాని యిప్పుడు నేను కొన్ని అంకెలు వ్రాసిపెట్టుకున్నవి చదువుతాను. 1958-59 వ సం.పు బడ్జెట్‌లో Andhra Paper Mills కు 20 లక్షలు కేటాయింపబడగా యిప్పుడు ఒక revised budget ను 32 లక్షల 55 వేల రూపాయల మేరకు ఖర్చుపెట్టడానికి తయారు చేసినారు. ఈ డబ్బు అంతా యీ నెలరోజుల లోగా ఏదో ఒకవిధముగా ఖర్చు పెట్టే అవకాశాలు వున్నాయని అనుకుంటున్నారు. 20 లక్షల రూపాయల నుంచి 32 లక్షల 55 వేలకు పెరిగింది. ఇప్పుడు ముఖ్యమంత్రిగారు చెప్పుతూ అసలే ఖర్చుకాలేదు అంటున్నారు. ఇది అంకెలు పొరపాటుఅయివుంటుందేమో నని అభిప్రాయపడుచున్నాను. అసలే ఖర్చుకాకపోతే మొదట దానికంటె 12½ లక్షల రూపాయలు అధిక ధనముతో ఒక revised budget estimate ఎందుకు తయారుచేసారో అర్థముకాకుండావున్నది. ప్రస్తుతం వున్న అంకెలవల్ల 12½ లక్షల రూపాయలు యింకా అదనముగా కావాలని తెలుస్తున్నది. నేను యిది ఒక పెద్ద సమస్యగా భావించడములేదు. అందుచేత కొన్ని వివరములు శాసనసభ్యులకు అందజేయగలిగితే మేము వాటిని అర్థముచేసుకొని, చదువుకొని, యీ చర్చలలో పాల్గొనడానికి వీలువుంటుంది. అంతేగాని అన్ని వివరాలు facts, figures, తెలుసుకోగలిగితే, తెలుపుకోవలసినవారు general గా మాట్లాడితే మేము మరింత general గా మాట్లాడడానికి అవకాశమున్నది. వారు చెప్పిన విషయములపై మాకు తోచిన ధోరణిలో మేము మాట్లాడగలము. అయితే యీ చర్చలవల్ల పొందే ఫలితము మాత్రము వారికి వుండదు. ఈ సంవత్సరమునకుకాకపోయినా కనీసము వచ్చేసంవత్సరమయినా యీ విషయములో సమగ్రమైన వివరాలతో ఒక నివేదికను శాసనసభతో వుంచడానికి ప్రభుత్వము యింకా సన్నద్ధంఅయిన డిపార్టుమెంటువారు వుండాలని నేను తలపో చెప్పదలచుకున్నాను. అదేవిధముగా Ceramic Industry అభివృద్ధికొరకు 2½ లక్షలు కేటాయించారు. ఈ సంవత్సరము ఖర్చు అవుతుందని అంచనా వేయబడింది. అట్లాగే వెంకటేశ్వర [illegible] 1½ లక్షల రూపాయలు కేటాయింపు జరిగినది. [illegible] లక్షల రూపాయలు కావాలనీ [illegible] యీ అంకెలతో నాకు సిద్ధాంతము [illegible] వివరాలు యిస్తేగాని, వాటిపోని [illegible] వైఖరిలోనే తెలంగాణా [illegible]

గురించిన వివరములు మాకు యిచ్చిన కాగితాలలో లేవు. Industrial trust fund యొక్క వివరాలు ఏమిటో, ఆ corporation ఏవిధముగా నడుస్తున్నదో, దానిని ఎట్లా manage చేస్తున్నారో మొదలగు వివరాలు ఏమీకూడ అందజేయ బడలేదు. ఉదాహరణకు చెప్పాలంటే Sir Silk Factory, Siripur Paper Mills యీనాడు Birla వారి management లో వున్నవి. వారు ప్రభుత్వానికి సంవత్సరమునకు instalments లో, కొన్నిలక్షల రూపాయలు బాకీ పడు తున్నారు. నాకు సరిగా జ్ఞాపకము లేదుగాని గత రెండు సంవత్సరములుగా 40 to 60 లక్షల రూపాయలవరకు యివ్వవలసి వున్నదని నాకు తెలిసింది. అసలు బిర్లా కంపెనీవారు ఎందుకు యింత మొత్తము యివ్వదలచుకోలేదో, వారి ఆటంకాలు ఏమిటో, ఆమొత్తము రాబట్టడానికి ప్రభుత్వం ఎందుకు చర్య తీసుకోలేదో, ఈవిషయములో ప్రభుత్వానికివున్న అధికారాలు ఏమిటో ఆలోచించి తగుచర్య తీసుకోవాలని Public Accounts Committee కి ఆఫీసర్లు వచ్చినప్పుడు, వారికి సలహాలు యిచ్చివున్నాము. అదేధోరణిలో యీ అంకెలను శాసన సభ్యులకు పంచిపెట్టేటప్పటికంటే బిర్లావారినుండి ప్రభుత్వమునకు రావలసిన పైకమెంతో, ఆ management ఎట్లా పనిచేస్తున్నదో, దాని production ఎట్లావున్నదో, అసలు Target ను achieve చేయగలిగామా లేదా market share ఏవిధముగావున్నది మొదలగు విషయాలు యీ సభాపరిమండు వుంచినచో ఎక్కువ ప్రయోజనకరముగా వుండేది. Sir Silk Factory వారికి మన ప్రభుత్వ factory నుండి అయినా లేక బోధన్ Sugar Factory నుండిఅయినా Alcohol ను supply చేయడానికి ఒక agreement వుండెను. కాని యిప్పుడు ఆ agreement లో వుండే రేటువిషయములో ప్రభుత్వానికి బిర్లావారికి మధ్య తగాదాలువచ్చినట్లుగా వున్నది. ఈ తగాదాలకు కారణం బిర్లామేనేజిమెంటు వారు యీ ఆల్కహాల్‌ను కొంత తక్కువరేటుకు supply చేయమని కోరుతూ వున్నట్లు వారు తెలిసినది. అసలు ఆ తగాదా ఏమైంది ? ఎంతవరకు యివ్వడానికి పూనుకున్నారు ?.....

*శ్రీ యన్. సంజీవరెడ్డి : లేదండి, నేను మీకు కొంత information యివ్వదలచుకున్నాను. వాలుగుసంవత్సరముల క్రితము హైదరాబాద్ ప్రభుత్వం చేసుకున్న ఒప్పందము మమ్మల్ని ఎక్కడికి కదలడానికి వీలులేని దౌర్భాగ్యపుస్థితిలో వుంచింది. ఆరేటులో 0-1-0 హెచ్చించాలన్నప్పటికి ఈ గవర్నమెంటుకు అధికారము లేకుండా ఆ agreement అడ్డము వస్తున్నది. Power Alcohol ఉత్పత్తిచోట్ల ఎంతధరకు గిట్టుతున్నదో అదేమేరకు మనముకూడా రేటు పెంచితే reasonable గా ఉంటుందేమోనని అభిప్రాయపడి ఎక్కువధర అడిగిన మాట వాస్తవమే. కాని agreement ప్రకారము అలా చేసే అధికారము వున్నకు

లేదు. Company కు profits ఎక్కువ వస్తేగాని మనము దానిని ముట్టుకోవ డానికి వీలులేదు. అందుచేత legal opinion కోసము legal department ను Advocate General ను కూడ consult చేశాము. తక్కువ ధరకు power Alcohol ఇవ్వలేకుండా ఉన్నామనే పరిస్థితిలో ఉన్నాము. ఇంతకంటే ఇంకా యిందులో వేరే చెప్పవలసినవి ఏమీ లేవు.

*డాక్టర్ చెన్నారెడ్డి : అధ్యక్ష. ఈ ప్రశ్న ఉత్తర్వులకంటె చివరన ముఖ్య మంత్రిగారు ఉపన్యాసము చేస్తే బాగా వుంటుందనుకుంటాను. నా ఎదుట మన్న విషయాలను చెప్పితే, ముఖ్యమంత్రిగారు రేపు చాలా విషయాలు మాట్లాడుతారనే ఆశతోనే నేను చెప్పుతున్నాను. అంతేగాని నేను తీర్పులు ఇవ్వడము లేదు. Alcohol ను ఏ ధరకు యివ్వడానికి సాధ్యమవుతుందో ప్రభుత్వమువారు పరిశీలిస్తున్నట్లు చెప్పారు. దానిని జాగ్రత్తతో పరిశీలించి ఎంత హెచ్చుధరకు యివ్వడానికి అవకాశముంటె అంత ధరకు యివ్వవలెననే నేనుకూడ చెప్పుతున్నాను గాని ఇంకొకటి కాదు. ఇక Bodhan sugar factory ప్రభుత్వ అజమాయిషీలో ఒక పెద్ద ఆఫీసరు managment తో నడుపుతున్నారు. చెరకు పండించే రైతులకు Sugar Factory తో ఎక్కువ సంబంధ ముంటుంది కాని యీ ఫ్యాక్టరీవారు రైతులవద్ద టన్ను 88 లేక 89 రూపాయలకు మాత్రమే కొంటున్నారు. అదేటన్ను చెరుకు Co-operative Sugar factories 58 నుంచి 60 రూపాయల వరకు ఇచ్చే పరిస్థితు లున్నాయి. అసలు యీ factory management వారు మూడు 4 సంవత్సరములనుంచి bonus కూడ యివ్వలేదు.

ఈ విషయము General Administration పద్దుపై చర్చలో మనవి చేశాను కూడ. నేను ప్రత్యేకముగా మనవిచేసే దేమంటే, రైతులకు యివ్వ వలసిన బాకీ టన్ను 59-60 రూపాయలు యిప్పటికి అయి నా యిప్పించాలి. దీనికొరకు ఈ విషయము 5 మాసములు కాలమునుంచి ప్రభుత్వం ఆలోచనలో వున్నప్పటికి యింతవరకు ఏమీ తేలలేదు. అసలు లెక్కలు చమత్కా రము ఏ విధముగా వుంటుందో తెలియచేస్తాను. Road Transport Depart-ment లెక్కలు చూస్తే capital investment (corporation) అనే దాని క్రింద 8 కోట్ల 27 లతల 27 రూపాయలు లెక్క చూపెట్టినారు. ఇదేమిటని అడిగితే అప్పుడు Commissioner, Director యింకా Accountants file అంతా వెతికినారు. అప్పుడు లెక్కలలో కొంత చమత్కారమేదో ఉందని తెలిసినది. 8 కోట్ల రూపాయలకు ఏ విధముగా 4 కోట్ల రూపాయలవరకు depreciation క్రింద పోయిందని చూపించినారో ఆ లెక్క లో చమత్కారము వల్ల బోధపడుతున్నది. R.T.D. Corporation వారికి 4 కోట్ల రూపాయలు

వుంది కదా అని ఎవరైన అనుకుంటే అది చాల పొరపాటు. ఈ క్రింద చాలా depreciation వుంది. ఇంకా యీ లెక్కల చమత్కార మే విధముగా వుంటుందో Sugar Factory Management వారు ఆచరిస్తున్న విధానాలు చూస్తే బోధపడుతుంది. నేను వ్యవసాయమంత్రిగారితో మాట్లాడుతూ రైతులు పండించే చెరకుపంటకు న్యాయమైన ధర యిప్పించాలనీ, బోనసు యిప్పించాలని కోరాను. అంతేకాదు. "రైతులను లేనిపోని లెక్కలతో చంపవద్దు మీరే చస్తారు" అనికూడ చెప్పివుంటిని. Balance sheets income tax returns మాదిరి ఎట్లా తయారుకావాలంటే అట్లా తయారవుతూవుంటుంది. వారు దురుద్దేశముతోను అవినీతితోను చేయకపోవచ్చును, గాని technical గా యీ లెక్కలు తయారుచేయడములో చమత్కారము చూపించవచ్చును. అందు చేత యీ లెక్కలను రైతులు సరిగా తీర్ణం చేసుకొనలేరు. కాబట్టి ఒక టన్ను చెరుకుకు యింత ధర యివ్వగలమని ప్రభుత్వము చెప్పడము బాగా వుంటుందని నేను మనవిచేస్తున్నాను.

Fertiliser factory గురించి మొట్టమొదటే మనవిచేశాను. మంచివని జరుగుతూ వుంటే చెన్నారెడ్డిగారు అడ్డువస్తున్నాడు అనే ధోరణిలో ఆర్థిక మంత్రిగారు ఉపన్యాసము చేయడానికి ప్రయత్నించినట్లుగా నాకు అర్థమయింది. అది న్యాయముకాదని వారితో మనవి చేస్తున్నాను. 20 కోట్ల ఖర్చుతో factory ని ధైర్యముగా మేము పెడుతున్నామని చెప్పారు. మంచిదే. అందుకు నేను వారిని అభినందిస్తున్నాను. బోధన్‌లో 4 కోట్లు ఖర్చు పెట్టి news print factory పెట్టడానికి అందరు ఒప్పుకొన్న తరువాత, అందరు సంతకాలు పెట్టిన తరువాత 3 సంవత్సరములనుండి 4, 5 కోట్ల foreign exchange కొరకు మనము ఎంత అవస్థపడుతున్నామో ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఇది 20 కోట్లతో కూడిన వ్యవహారము. దీనిలో సగానికి అధికభాగము foreign exchange తో రూడుకున్నదిగా! అంత పెద్ద మొత్తము foreign exchange ఎట్లా సాధ్యము? మీరు ఆలోచించినారా? 20 కోట్ల రూపాయలతో 20 లక్షలు వీరు కేటాయించారు. "మిగిలిన 19 కోట్ల 80 లక్షలు ఎంతమంది రైతులవద్ద, ఎంతమంది industrial corporations వారివద్దనుంచి తీసుకొని వస్తారో" అని చెప్పాను కాని వీరికి ఇది సాధ్యముకాదని చెప్పలేదు. చేసినయెడల తప్పక వారిని నేను అభినందిస్తున్నాను. 20 లక్షలు వృథా అయిపోతాయేమో నవే అని ఆలోచన చెప్పాను కాని ఇది కాలేదు అని చెప్పలేదు. ఈ factory తయారయ్యేవరకు వీరే వుంటారా? ఆ factory ని కట్టుకొని వీరు వెళ్లిపోయిన పెట్టుబడులు వచ్చినమ్మకముతో మాత్రము ఎవ్వరము లేమని వారు తెలుసుకోవాలి. ఈ factory తయారై తే మాకేమి? రైతులు లాభపడతారు.

దేశము బాగుపడుతుంది. Cottage and village industries గురించి ప్రత్యేక శ్రద్ధ తీసుకొనబడుతున్నదని ముఖ్యమంత్రిగారు చెప్పారు. జరుగుతున్న వ్యవహారములు చూస్తూవుంటే అర్థమవుతుంది. ఏమివున్నా లేకున్నా co-operative society లకి యిచ్చివేస్తారు. ఈ department కు సంబంధించిన మంత్రిగారు ఈ co-operative society ల పరిస్థితి యే విధముగా వుంది. Grants ఎన్నిటికి యివ్వగలుగుతున్నాము, ఈ యిచ్చిన డబ్బు ఏ విధముగా వినియోగము అవుతున్నది చూడాలని కోరుతున్నాను. Hand pound rice కొరకు, సబ్బులు తయారుచేయుటకు ఈ డబ్బు తీసుకొనిపోవడముజరుగుతున్నది. అనేకమైనవి వున్నవి. List సంపాదించడానికి ప్రయత్నముచేశాను. 350 మంది వ్యక్తులకు grants క్రింద, loans క్రింద ఇచ్చిన పరిస్థితులు వున్నవి. ఒకొక్కక్క వ్యక్తికి 250 రూ.లు మొదలు 4 వేల వరకు grants క్రింద, అప్పులక్రింద ఇచ్చినవి వున్నవి. గ్రామాలలోనివారు తమ వలుకుబడిని ఉపయోగించి డబ్బును తీసుకొని దుర్వినియోగము చేస్తున్నారనే అసంతృప్తి ప్రజానీకములో హెచ్చుగా వుంది అని మనవి చేస్తున్నాను. ఈ boards వ్యవహారము అయినా సరిగా చేసుకోవాలి. Officers పోయి examine చేసినపుడు "అయ్యా మేము దీనిలో ఎక్కువ శ్రోక్యము తీసుకోజాలము. Direct గా వ్యవహారము జరుగుతోంది. ఎవరు ఎవరికి ఎంతగా ఇస్తున్నారో మాకు తెలియదు" అని చెప్పారు. Records కూడ ఉన్నవి. Friends, philosophers, guides అనే ధోరణిలో మేము పనిచేయ గలుగుతామని ఒక Industrial Department Officer కమిటీముందు చెప్పారు. ఈ statement record అయికూడ ఉంది అని మీతో మనవి చేస్తున్నాను. Central Weavers Co-operative Society ల లెక్కలలో తప్పులు వుంటుటచే ఇబ్బందులు, చిక్కులు కలుగుతున్నాయని, వాటిని పరిదిద్దుకొని rules కి వ్యతిరేకముగా ఎన్నికలు జరపడానికి పూనుకొనే పరిస్థితులలో వున్నవి. ఈ Village and Cottage Industries దెబ్బతినకుండా చూసి, ఆసాంతం టీమ audit చేయించి ఆ report ను ఈ House లో table మీద పెట్టాలని వారిని కోరుతున్నాను. అపుడు ఎంత సమర్థవంతముగా పనిచేస్తున్నవి మాకు తెలుస్తుంది. లేకపోతే ఏధోరణిలో నడుస్తున్నదో అర్థమవడములేదు. డబ్బు యిచ్చినా కొందరు వ్యక్తులు దుర్వినియోగము చేస్తున్నారు అనే సంగతిని వారికి మనవిచేస్తున్నాను. Co-operative Sugar Factory గురించి చెప్పారు. గతసంవత్సరము revised budget లో 2½ లక్షలు పెట్టారని చెప్పారు. ఏమైనా sugar factory కి ఇచ్చి పెట్టారో, గాలివాటుగా ఇచ్చి పెట్టారో నాకు తెలియదు. ఈ Co-operative sugar factory కొరకు ఎంత గానాలో లక్షలు వసూలుచేయడము జరిగింది. ఇంకా ఎంత వసూలు

చేస్తున్నారు. ఇంతవరకు ఆ factory పెట్టలేదు. 1959-60 సం. లోగా బోధన్ ప్రాంతంలో sugar factory ఒకటి co-operative basis మీద పెట్టాలని మనవి చేస్తున్నాను అప్పుడు నిజాము షుగర్ ఫ్యాక్టరీవారి మేనేజిమెంటు ఎట్లా వుందో తెలుస్తుంది. వారు ఏవిధముగా ఖర్చు పెడుతున్నారు. వారు establishment ఏవిధముగా పెంచుతున్నారు. రైతులకు, కార్మికులకు బోనసు ఏవిధముగా ఇస్తున్నారు అనే సంగతులు అర్థము చేసుకొనవచ్చును. అందుచే దానిప్రక్కనే Co-operative basis మీద ఒక sugar factory పెట్టాలి. దానిప్రక్కనే మరొక ఫ్యాక్టరీని పెట్టి దానిని పోటీలోకి దించి బాగుచేయడానికి సహాయ పడాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. Road transport ఎందుకు జాతీయము చేసిరి అనే విషయము ఇప్పుడు చెప్పడము సందర్భముకాదని అనుకొంటాను. Road Transport Corporation వారికి సంపూర్ణ అధికారములు యిచ్చినామని ముఖ్యమంత్రిగారు చెప్పారు. మేము ఒక కమిటీలో చర్చించడానికి ప్రయత్నము చేశాము. ప్రభుత్వమువారిచ్చిన decisions ఆచరణలో పెడతారా లేక వారియిష్టను వచ్చినట్లు నడిపించుకొంటారా అనేది అస్పష్టముగా వుంది. ఏమైన nationalisation అన్ని జిల్లాలలోను చేయవలసిన అవసరము వున్నది. సర్వాధికారములు corporation కి వదలిపెడితే లాభములేదు. కేంద్రము నుంచి మనకు 2 కోట్లు వస్తుందని చెప్పారు. తరువాత 50 లక్షలు అన్నారు. లెక్కలనుబట్టిచూస్తే ఇప్పటికి 11 లక్షలు వచ్చినట్లు తెలుస్తోంది. తొందరగా మన రాష్ట్ర ప్రభుత్వము కేంద్రాన్ని వత్తిడిచేసి మిగిలిన డబ్బును తెచ్చుకోవాలి. ఈనాడు corpus కి వున్న depreiation తీసివేసినా 2 కోట్లకు మించిన corpus మనకు వుంది. మనము కేంద్రమునుంచి 50 లక్షలు తెచ్చుకొనడానికి సంపూర్ణమైన అధికారము వుంది. వీలయినంత త్వరలో ఈ జాతీయకరణ ఆన్ని జిల్లాలకు వ్యాపింపజేసి విజయవంతముగా నడపాలని కోరుచున్నాను. ప్రభుత్వము చేయడానికి పూనుకొంటే corporation వారికి ఒక directiveగా వుంటుంది. Corporation వారు దీనిని దృష్టిలో పెట్టుకొంటూ వ్యవహరిస్తారు. హైదరాబాద్ ప్రభుత్వములోని కార్పొరేషన్‌లో ఆంధ్రప్రభుత్వముయొక్క డబ్బు పెట్టినపుడు proportionate గా లాభాలను పంచుకొనడమా అనేది నిర్ణయం చేసుకోవలసిన అవసరము వుంది. ఇప్పుడు R. T. D. లో వున్న check ను ఇంకా కట్టుదిట్టముగా చేయుటకు ప్రయత్నించాలి. ఇప్పుడు వున్న కమిటీ మంచిదా చెడ్డదా అనేది చెప్పడం నా అభిప్రాయం కాదు. ఆనుభవము కలిగిన వారిని ఈ కమిటీలో పెట్టి ఈ check ను ఇంకా పటిష్టపరచి చేయవలయునని కోరుచున్నాను. Public sector లోని మరియు ప్రభుత్వ shares వున్న factories వారు political parties కి ఏ విధముగా డబ్బు ఇస్తున్నదీ ఇటీవల అసెంబ్లీలో చర్చించడము జరిగింది. ప్రభుత్వానికి అధికముగా

భాగాలు వున్న పరిశ్రమలను ప్రభుత్వమే నిర్వహించుచు political purposes కొరకు donation తీసుకొనడము ప్రమాదకరము.

అవిధంగా చేయడంవల్ల రాజకీయాలకు, ప్రజాస్వామ్యానికి ముప్పు వస్తుంది. ఇవి అందుకు ఉపయోగపడకూడదు. Public sector ఇందుకు ఉపయోగపడితే ఇంతకంటె భయంకరమైన విషయం మరొకటి ఉండదు.

ప్రతి department కు ఒక్కొక్క Standing Committee ని వేయడం చాలా అవసరంగా కనిపిస్తోంది. బడ్జెటు చర్చలలోకాని, లేక ఇతరసమయాలలో ఆయాశాఖలకు సంబంధించిన చర్చ వచ్చినప్పుడుకాని మాకు చేతనయినంతవరకు సలహాలు చెప్పడానికి ప్రయత్నిస్తాము. ఈచర్చలలో సభ్యులచెప్పిన విషయాలను సమగ్రంగా పరిశీలన చేయడానికి, department యొక్క progress నకు, అవసరమైనప్పుడు సమర్థతతోకూడిన సలహాలు ఇవ్వడానికి ఈ Standing Committees తోడ్పడుతూ ఉంటాయి. అన్ని రాష్ట్రాలలోను, కేంద్రంలోను ఈలాంటి కమిటీలు ఇప్పుడు ఉన్నాయి. కేంద్రంలో ఈమధ్య కొన్నిమార్పులు జరుగుతున్నాయి. విదేశాంగ వ్యవహారాలకు ఇప్పటికీ ఒక Sub-Committee ఉంది. మనరాష్ట్రంలో ప్రతి department కు ఒక్కొక్క Sub-Committeeని ఏర్పాటు చేయవలసిందని సలహాఇస్తూ నేను ఇంతటితో విరమిస్తున్నాను.

*శ్రీ పి. రాజగోపాలనాయుడు (తవనంపల్లి): అధ్యక్షా, పరిశ్రమలవిషయంలో నేను ఒక్క విషయం చెప్పవలసిఉన్నది. పరిశ్రమలకు సంబంధించిన నిర్ణయాలను సాధారణంగా రాష్ట్రప్రభుత్వము, రాష్ట్ర planning committee లు చేస్తున్నవి. జిల్లా ప్లానింగ్ కమిటీలు ఏ నిర్ణయాలు చేసినప్పటికీ, వాటిని అమలు జరపడానికి రాష్ట్రప్రభుత్వం ఇంతవరకు శ్రద్ధతీసుకోవడంలేదు. ఉదాహరణకు చిత్తూరు జిల్లా విషయం చెబుతాను. అక్కడి ప్లానింగ్ కమిటీవారు రెండు సంవత్సరాలనుంచి ప్రత్యేకంగా సబ్-కమిటీలనువేసి, Assistant Director of Industries తో చర్చించి కొన్నినిర్ణయాలు చేశారు. వారు స్కీములుకూడా పంపించారు. ఈనాడు పరిశ్రమలకొరకు కోటానుకోట్ల డబ్బు ఖర్చుపెడుతూ కూడ చిత్తూరుజిల్లాలోని పరిశ్రమలకు ప్రాధాన్యత ఇవ్వడంలేదు. ఈప్రాంతం మెట్టప్రాంతం కావడంవల్ల వర్షాభావంవల్లను, వ్యావసాయికంగా వెనుకబడి ఉండుటచేత, కరువుపరిస్థితులు ఏర్పడి ప్రజలు చాలా కష్టపడుతున్నారు. అక్కడ నిరుద్యోగసమస్యను తీర్చడానికి తప్పనిసరిగా పరిశ్రమలను ఏర్పాటు చేయవలసిఉన్నది. చిత్తూరు, తిరుపతి, రాజమండ్రి, విజయవాడ, విశాఖపట్నం, పలమనేరు మొదలైనచోట్ల మేజర్ పరిశ్రమలను వెల్లడానికి అవకాశాలు ఉన్నాయి. వాటికి కావలసిన చర్యలను తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

చిత్తూరులో సహకార పద్ధతిపై ఒక sugar factory ని ఏర్పాటు చేయాలని తలపెట్టారు. రెండు సంవత్సరాల క్రితం అక్కడ దుర్భరక్షామం వచ్చి ప్రజలు నానా కష్టాలు పడ్డారు. వారికోసం 1200 ల గంజి కేంద్రాలను నిర్వహించిన సంగతికూడా మనకు తెలుసు. ఇటువంటి కష్టస్థితిలో ఉండికూడా, అక్కడి రైతులు తాము బాగుపడతామనియు, నిరుద్యోగసమస్య తీరుతుందనే ఆశతో తమ శక్తికి తగ్గట్లు సహకార సంస్థలలో అప్పులు తెచ్చి మొత్తం రూ. 10 లక్షలు ఈ Co-operative sugar factory కొరకు పెట్టుబడి పెట్టారు. ఈ పని జరిగి మూడు సంవత్సరాలు కావస్తోంది. రైతులు అప్పుచేసి ఈ sugar factory కొరకు పెట్టుబడి పెట్టిన డబ్బుకు రు. 6¼% వడ్డీని ప్రతి సంవత్సరం చెల్లించుకోవలసి వస్తోంది. ఈ నాటివరకు అక్కడ sugar factory ని పెట్టకపోవడం చాలా విచారకరంగా ఉంది. చోడవరం మొదలయిన ప్రాంతాలలో ఇప్పటికి కొన్ని factories ఉన్నాయి. ఇప్పుడు మళ్ళీ ఆ ప్రాంతంలోనే ఇంకొక factory ని పెట్టేబదులు చిత్తూరుకు ప్రాధాన్యత ఇచ్చిఉంటే బాగుండేది. అక్కడ ఏర్పాటు చేయకూడదని నా అభిప్రాయంకాదు; అక్కడ కూడా పెట్టవలసిందే. ఈ sugar factories కు కావలసిన యంత్రసామగ్రిని విదేశీ ద్రవ్యకొరతవల్ల తెప్పించుకోలేక పోతున్నామని ఒకవైపు చెబుతూ; మరొకవైపు private sector లో కావలసిన యంత్రసామగ్రిని దిగుమతి చేసుకోవడానికి అనుమతించడం చాలా శోచనీయంగా ఉంది. వెనువెంటనే చిత్తూరులో sugar factory ని స్థాపించడానికి సహాయ పడవలసిందిగా మన ప్రభుత్వం కేంద్రప్రభుత్వాన్ని ఒత్తిడి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

నిరుద్యోగసమస్య మూలంగా ఈనాడు పల్లెలనుంచి ప్రజలు అనేకమంది పట్టణాలకు వలస వస్తున్నారు. గత 20 సంవత్సరాల జనాభాలెక్కలు చూస్తే ఈ విషయం స్పష్టమౌతుంది. ఈ వలసను అరికట్టడానికి గ్రామాలలో పరిశ్రమలను పెట్టాలని గాంధీగారు చెప్పిన సూత్రాలు ఏనాడో పోయాయి. Technological improvements అని పెద్ద పెద్ద మాటలు చెబుతూ. పెద్దపెద్ద పరిశ్రమలను నెలకొల్పే మన ప్రస్తుతపద్ధతి, అమెరికాను అనుకరిస్తున్నట్లు కనిపిస్తోంది. ఆ దేశంలో లోగడ నూటికి 87 మంది రైతులు ఉన్నచోట, నేడు 10 15 మందికంటే లేరు. నూటికి 87 మంది ఈ నాడు పట్టణాలలో నివసిస్తున్నారు. అందువల్ల పట్టణాలలో ఆహారధరలు విపరీతంగా పెరిగిపోయి, రూపాయిలో రెండణాలు రైతుకు, పదునాలుగుఅణాలు పట్టణాలలోని unproductive services కు ముడుతోంది. పెద్ద పరిశ్రమలను స్థాపించి అమెరికాలో ఈనాడు ఉన్న పరిస్థితి మనమ్మీదకు తెచ్చిపెట్టుకొన్నామా? అని అడుగుతున్నాము.

స్వాతంత్ర్యం వచ్చి పదకొండు సంవత్సరాలు అయినా, గాంధీగారు చెప్పినట్లు ఇక నిర్ణీత కార్యక్రమాన్ని అనుసరించి గ్రామాలలో చిన్న

చిన్న పరిశ్రమలను నెలకొల్పడానికి వీలుపడ్డ ఒక్క ధరంకూడా లేదు. Village Industries Board ఒకటి ఉన్నప్పటికీ, అది క్రొత్త పరిశ్రమలను నెలకొల్పకుండా, ఉన్నవాటినే బలపరుస్తోంది. కుటీర, గృహపరిశ్రమలలో కూడా యంత్రాలను ప్రవేశపెడుతున్నారు. దీనివల్ల దేశంలో నిరుద్యోగసమస్య మరి పెరిగిపోతోంది. ఏరందరికీ ఎక్కడ ఉద్యోగాలు చూపిస్తారు? పెద్ద మొత్తాలు పెట్టి, పెద్ద పరిశ్రమలను స్థాపించి, స్వల్పమాత్రం భూమి ఉన్న రైతులనువచ్చి ఆ పరిశ్రమలలో పనిచేయమంటే చేస్తారా? ఎన్నటికీ చేయరు. ఈవిధంగా కాకుండా ముడిసరుకును వారికి సప్లయిచేసి, వారి భూమిని వారు చేసుకుంటూ తీరికసమయాలలో వస్తువులను తయారుచేయుటకు ప్రోత్సాహమిస్తే గ్రామ గృహ పరిశ్రమలు అభివృద్ధి చెంది రైతుల, బీదపల్లెప్రజల ఆర్థిక పరిస్థితి బాగు పడుతుంది కాక, పట్టణాలకు వలస రావడం కూడా తగ్గిపోతుంది. Factory basis అనేది మనదేశానికి పనికిరాదు. Family basis మీద మనం ప్రయత్నం చేయాలి. Family basis పైన తయారుచేసిన సరుకును co-operative societies ద్వారా అమ్ముకోవడానికి అవకాశాలు ఉండాలి.

Family basis మీద రైతును సహకార ఉద్యమంలోనికి ప్రవేశపెట్టవలె నని గాంధీగారుచెప్పారు. గాంధీగారుచెప్పినది మంచిదని ఒప్పుకొన్నప్పుడు దానిని అనుసరించాలి. ఆవిధంగా చేసినట్లయితే వ్యక్తి స్వాతంత్ర్యము నశించదు. అంతే గాని ఏ రష్యానో, అమెరికానో, చైనానో అనుసరించినట్లయితే, ఎప్పుడనుకరిగా కోటానుకోట్ల రైతుల స్వాతంత్ర్యము హరించివేయబడుతుంది. రైతుస్వాతంత్ర్యముపోయినప్పుడు, పట్టణాలలో ఉండే కొద్దిమంది ప్రజలయొక్క స్వాతంత్ర్యం కూడ హరించివేయబడుతుందని మనవిచేస్తున్నాను. అందుచేత వ్యక్తి స్వాతంత్ర్యానికి భంగము కలుగని విధముగా జపానులో పరిశ్రమలు ఏవిధముగా నడుపబడుతున్నవో, అధికారములోగాని, లేక యితర కార్యక్రమాలలోగాని వికేంద్రీకరణ ఏవిధముగా జరిగినదో పరిశీలించి అది అమలులోకి తెచ్చినట్లయితే బాగుంటుందని మనవి చేస్తున్నాము. ఆ విధంగా పరిశ్రమలలోగాని, గ్రామాలలోగాని, అధికారంలోగాని, వికేంద్రీకరణము ప్రవేశపెట్టకపోయినట్లయితే, గ్రామాలనుండి ప్రజలు, పట్టణాలకు వలసగా పోవుట యింకా ఎక్కువై పోతుంది. దానివల్ల ప్రభుత్వానికి క్లిష్టపరిస్థితులు ఏర్పడతవి. అందుచేత యిప్పటికైన గాంధేయమార్గాన, ఈ Cottage Industries కార్యక్రమంలో వికేంద్రీకరణ పద్ధతి ప్రవేశపెట్టాలని మనవిచేస్తూ, యింతటితో విరమిస్తున్నాను.

శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్ సాహెబ్: అధ్యక్షమహాశయా, ఈ కుటీరపరిశ్రమల బిల్లు పరిశ్రమల డిమోండుపై మాట్లాడుతూ నేను మాట్లాడుతున్నాను. ఇప్పుడే గౌరవసభ్యులు పరిశ్రమలలో చిత్తుగా [illegible] మనవిచేసినఉన్నారు.

కాని అంతకంటే వెనుకబడి ఉన్న జిల్లా మరొకటి ఉన్నది. అది కడపజిల్లా. కడపజిల్లాలో ముడిపదార్థాలు, యాస్ బెస్టస్ మొదలయినవి ఎక్కువగా దొరుకుతవి. రాయలసీమ బోర్డువారు, తమ రిపోర్టులో, ఆప్రాంతంలో బ్రైటీస్ విశేషంగా దొరుకుతుంది కాబట్టి ఒక పెయింట్ ఫ్యాక్టరీని లితఫోను ఫ్యాక్టరీని నెలకొల్పవలసినదిగా వ్రాశారు. దాని గురించి ఏమైనదో యింతవరకు సమాచారం తెలియకుండా ఉన్నది. ఈ రెండు పరిశ్రమలు నెలకొల్పినట్లయితే మంచి లాభాలు వస్తవని మనవి చేస్తున్నాను. ఈ లితఫోను పరిశ్రమకు కావలసిన, బ్రైటీస్ బేరియం నల్ఫేటు మూటికి 70 పాళ్ళు రాయలసీమలో దొరకుతుంది. ఆ పరిశ్రమలు మంచి లాభకరంగా ఉంటవి కాబట్టి, ప్రభుత్వం దృష్టిలో ఉంచుకోవాలని మనవి చేస్తున్నాను. అల్యూమినియం పరిశ్రమ ఒకటి పెట్ట వలెనని, ప్రభుత్వం ఉద్దేశ్యపడుతున్నట్లు యిటీవలనే పత్రికలలో చూశాను. ఈ అల్యూమినియం విశేషంగా, అనంతపురంజిల్లా కదిరి తాలూకాలో దొరుకుతుంది. అక్కడ కనుక ఈ పరిశ్రమ పెట్టినట్లయితే మంచి లాభకరంగా ఉంటుందని మనవి చేస్తున్నాను.

చిన్నచిన్న మోటారులను five horse power, ten horse power గలవి ప్రభుత్వమే గనుక తయారుచేసినట్లయితే లాభకరంగా ఉంటుంది. దీని విషయమై ప్రభుత్వంవారు శ్రద్ధ తీసుకోవలెనని కోరుతున్నాము.

మోటారు ట్రాన్సుపోర్టు గురించి మంత్రిగారు మాట్లాడుతూ వర్కుషాపులు అవసరం అని అన్నారు. నిజంగా ప్రభుత్వం పెద్దపెద్ద వర్కుషాపులను పెట్టినట్లయితే, ప్రభుత్వానికి ఉపయోగకరంగా ఉండడమేగాక, ప్రయివేటుగా నడుపుకునే వారికూడ ఉపయోగిస్తుంది. దానివల్ల ప్రభుత్వం అధనంగా లాభిస్తుందని మనవి చేస్తున్నాను. ఆ విధంగా పెద్ద వర్కుషాపులను పెట్టినట్లయితే ప్రభుత్వం కొనే బస్సులకు body bulding అందులోనే చేయవచ్చును. ఇప్పటికే రెండు కోట్ల రూపాయలు బస్సులు కొనుగోలు అయినట్లు యింకా రెండు కోట్ల రూపాయల విలువగల బస్సులు కొనుగోలు చేయబోతున్నట్లు మంత్రిగారు చెప్పారు. బస్సులు అన్నింటికి body bulding మన work shop లోనే జరిగేటట్లు చూడవలసినదిగా కోరుతున్నాను. ఇప్పుడు ప్రయివేటు యజమానులు ఏదైన పనికావలసి వస్తే మదరాసు పోవలసివస్తోంది. అందుచే work shops వాల అవసరము అని మనవిచేస్తున్నాను. ఈ మోటారు బండ్ల అమ్మకం, ఫర్ము, లేల్యాండ్ బండ్లు మొదలైనవి ప్రయివేటు వ్యాపారస్తులకు యిచ్చినందువల్ల వారికి ఎక్కువ బండ్లు మొదలైనవి లాభం వస్తున్నది. ప్రయివేటు వ్యాపారస్తులకు ఇచ్చేకంటే ప్రభుత్వమే అమ్మినట్లయితే ఆ లాభాలు ప్రభుత్వానికి వస్తాయని దీనిని గురించి ఆలోచించవలసినదిగా కోరుతున్నాము.

మనదేశంలో దొరకనటువంటి వాటికి, క్రోమ్‌స్టీలు మొదలైనవాటికి, యితరదేశాలనుంచి తెప్పించుకొనుటకు, లైసెన్సు కొరకు, పరిశ్రమల డిపార్టుమెంటు, రికమెండు చేయవలసియున్నది. దానికి పది రూపాయలు ఫలానా కట్టమంటారు. తీరా కట్టినతరువాత, 'ఆ హెడ్ కాదు, అది మారిపోయినదిత అని అంటారు. అది మార్చుటకు 6,7 మాసాలు పడుతుంది. అది వచ్చిన తరువాత **incometax clearence certificate** కావాలని అంటారు. అదివస్తే డిశంబరు నెల అయిపోయినది కాబట్టి యింకో పదిరూపాయలు ఫలానా కట్టాలని అంటారు. ఈ విధముగా జరుగుతున్నది. నాకు తెలిసినంతవరకు, చాలా పరిశ్రమలు నష్టంలో పనిచేస్తున్నవి. పనులు ఏమీ జరుగుటలేదు. అందుచేత త్వరలో, ఆలస్యం లేకుండా, ఈ దిగుమతి లైసెన్సు వ్యవహారం చూచేటట్లు చేయవలసిందిగా కోరుతూ, ఈ అవకాశం యిచ్చినందుకు మీకు కృతజ్ఞత తెలియపరుస్తున్నాను.

*శ్రీ ఇ. చిన్నప్ప (మహబూబ్‌నగర్) : అధ్యక్షా! దేశంలో వ్యవసాయం తరువాత పరిశ్రమలకే ప్రాముఖ్యత వస్తుంది. పెద్దతరహా పరిశ్రమలను, చిన్న తరహా పరిశ్రమలను, రెంటినికూడ అభివృద్ధి పరచవలసి యున్నది. వ్యవసాయం అయిపోయిన తరువాత, వ్యవసాయ కూలీలుగా ఉండే, ప్రజానీకానికి, కొన్ని మాసాలవరకు, జీవనోపాధి ఉండదు. అందుకొరకు వారికి చిన్నతరహా పరిశ్రమలు చాలా అవసరం. అటువంటి పరిశ్రమలు యిప్పుడు లేవందుననే, కొన్ని మాసాలు తిండిలేక గ్రామాలలో క్లిష్టపరిస్థితులను అవగతంచవలసి వస్తున్నది. ఇంతకుముందే మనరాష్ట్రంలో నడుపబడుతున్న కొన్ని పెద్ద పరిశ్రమల గురించి, ముఖ్యమంత్రిగారు చెప్పినారు. తాజ్ ఫ్యాక్టరీ గురించి చెబుతూ, టెక్నికల్ అభిప్రాయాన్ని తీసుకొనే, దానిని ఆపరల చేయాలనే అభిప్రాయానికి వచ్చినట్లుగా చెప్పినారు. అసలు ఆ పరిస్థితికి కారణం, అందులో ఉరిగిన **mismanagement** కాకపోవు. ఈ పెద్దపెద్ద పరిశ్రమలలో, మేనేజ్‌మెంటు సరిగా లేకపోవుటవల్ల, ప్రభుత్వం సకాలంలో చెక్కింగు చేయకపోవుటవల్ల ఈ పరిస్థితి ఏర్పడుతున్నది. అందుచేత ప్రభుత్వం అప్పుడప్పుడు చెక్కింగు చేయాలని మనవిచేస్తున్నాను.

వెనకటి నిజాంప్రభుత్వంకూడా తోటి రాష్ట్రములైన మైసూర్, మద్రాసులలోవలెనే పరిశ్రమలను అభివృద్ధి చేయవలెనేయుద్దేశంతో ఈ ఫ్యాక్టరీలను ఆరంభించారు. అవపరిశ్రమలను మనం పోగొట్టుకొనరాదు. వాటిని తిరిగి పారంభించవలెనంటే చాలా కష్టమేఅగుతుంది. ఎవరైనా విదేశీయులు వచ్చి వాటిని కొనుక్కుపోవలెనని, అవి చెక్కలుగా నడుపుటకుగాని, తిరిగి తీసుకొనవలెనని వేను మనవిచేస్తున్నాను.

చిన్నతరహా పరిశ్రమలను ప్రోత్సహించవలెనని కేంద్రప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం పదేపదే చెబుతున్నాయి. చిన్నతరహా పరిశ్రమలను తప్పక ప్రోత్సహించవలసి ఉన్నది. ఖాదీ కమిషన్‌వారు స్టేటు లెవెల్‌లో ఒకబోర్డును ఏర్పాటు చేసి చిన్నతరహా పరిశ్రమలను ప్రోత్సహించుటకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఉదాహరణకు దంపుడుబియ్యం పరిశ్రమ తీసుకోండి. దీనికి కొలత సబ్‌సిడీ ఇచ్చి సహాయము చేస్తున్నప్పటికిని, మిల్లుబియ్యంతో పోటీచేయలేక పోవడంవల్ల పరిశ్రమ అభివృద్ధిచెందడంలేదు ఇదివరలో హైద్రాబాదు ప్రభుత్వం ఉండినప్పుడు రాష్ట్రంలోఉండే హాస్పిటల్స్‌లోను, జైల్స్‌లోను దంపుడుబియ్యం వాడకం ఉండేది. కాని ఇప్పుడు దానిని నిలుపుదల చేసినట్లున్నది. దంపుడుబియ్యానికి సరియైన మార్కెటింగ్ సెసిలిటిస్ లేనందువల్ల మిల్లుబియ్యంతో పోటీ చేయవలసి వస్తున్నందువల్ల ఆపరిశ్రమ దెబ్బతింటున్నది. కాబట్టి హాస్పటిల్స్‌లోను, జైల్సులోను తప్పకుండా దంపుడుబియ్యమును వాడుక చేయవలెననే నిర్ణయాన్ని ప్రభుత్వం తీసుకుంటుందని ఆశిస్తున్నాను.

చక్కెరకు సంబంధించినంతవరకు దేశంలో ఉత్పత్తి అధికం చేయగలిగాము. అన్నింటికంటె పెద్దదైన నైజామ్ షుగర్ ఫ్యాక్టరీ మనదేశంలో ఉన్నది. మనదేశంలో ఉత్పత్తిఅయ్యే చక్కెరవల్ల మనకు ఫారిన్ ఎక్సేంజికూడా లభిస్తున్నదని మనకందరకు తెలుసు, అయినప్పటికి ఈషుగర్ ఫాక్టరీలలో ఉత్పత్తిఅయ్యే చక్కెరతో సంతృప్తిచెందక, తాటిబెల్లంనుంచి చక్కెరను తయారుచేయడానికి చిన్నతరహా పరిశ్రమలుగాని, పెద్ద పరిశ్రమలుగాని ఏర్పాటు చేయవలసిఉన్నది. ఈవిధంగా తయారుచేసిన చక్కెరను మనదేశంలో ఉపయోగించుకొని, మిల్లులలో ఉత్పత్తిఅయ్యే చక్కెరను విదేశాలకు ఎగుమతిచేసి ఫారిన్ ఎక్సేంజిని అదనముగా ఆర్జించుకోవచ్చు. తాటిబెల్లంనుంచి తయారుచేసిన చక్కెర చాలారుచిగా ఉంటుంది. చాలా పుష్టికరమైనది, బలవర్ధకమైనది కూడా. ఆంధ్రలోవలెనే తెలంగాణాలో కూడా అచిరకాలంలోనే మద్యపానాన్ని నిషేధించవలసిఉంది. అట్టి పరిస్థితులలో గీతకార్మికులకు వృత్తిపోకుండా చేయుటకుగాను తాటిబెల్లం పరిశ్రమ ఎంతో దోహదకారి అవుతుంది. ప్రాగుబోతుదనంకూడా నిర్మూలించవలసివుంది. ఇంతేకాకుండా చక్కెర విరివిగా ఉత్పత్తిచేయుటకు ఈనాడు ఉపయోగిస్తున్న భూమిలో కొంతభాగాన్ని ఆహారపంటలకు ఉపయోగించడం ద్వారా ఆహారకొరతను కూడ మనం తగ్గించుకొనగలం.

ఎరువులఫ్యాక్టరీ విషయంలోకూడా ప్రభుత్వం తగుశ్రద్ధ తీసుకొని వెంటనే అవి నిర్మించబడేటట్లు చూడాలి. ఎరువులు ఎక్కువగా సరఫరాచేస్తేనే ఆహార ధాన్యాలఉత్పత్తి పెరుగుతుంది. ఇంకొకవంక వ్యాపార పంటలనుకూడ తగ్గించి ఆహారపంటలు ఎక్కువగ పండించవచ్చును. పూజ్య వినోబాజీ

చెప్పినట్లు మనదేశంలో తాటిబెల్లంనుంచి ఏయారుచేసిన చక్కెరను విరివిగా ఉపయోగించినట్లయితే యీనాడు చెరుకుపంటకు ఉపయోగిస్తున్న సారవంతమైన భూములలో కొంతభాగాన్ని ఆహార ధాన్యోత్పత్తికి ఉపయోగించవచ్చు.

ఈనాడు పరిశ్రమలు సంఘాలద్వారా కాని, కామర్స్‌అండ్ ఇండస్ట్రీస్ డిపార్టుమెంటుద్వారా కాని నడుపబడుచున్నవి. సరిగా మానేజ్ చేయకపోవడం వల్ల కొన్నిపరిశ్రమలు హీనస్థితిలో ఉన్నవి. ఒకసంవత్సరం ఒకపరిశ్రమ సరిగా నిర్వహింపబడనట్లయితే వెంటనే దానికి కారణమేమిటో ప్రభుత్వం పరిశీలించి, పరిస్థితులను చక్కచేయడానికి పూనుకొన్నట్లయితే మరుసటి సంవత్సరం అది బాగుపడడానికి ఆస్కారముంటుంది. ఆవిధముగా కాకుండా, ఏ, 6 సంవత్సరములు ఊరుకున్నట్లయితే ఆపరిశ్రమలు దివాలాతీస్తాయి అందువల్ల మంత్రులు సర్‌ప్రైజ్ విజిట్సుచేసి పరిశ్రమలలోని లోటుపాట్లను ఎప్పటికప్పుడు సరిచేయటానికి పూనుకొనగోరుతాను. ఇందువల్ల పరిశ్రమలు లాభసాటిగా నిర్వహించుటకు అనువైనపరిస్థితులు ఏర్పడుతాయి.

*శ్రీ కె. మదర్శవరావు (పాల్వంచ): అధ్యక్షా, ఈ Commerce and Industries Demand ను నేను బలపరుస్తూ కొన్ని విషయాలు మీద్వారా మంత్రివర్గము యొక్క దృష్టికి తీసుకొని వస్తున్నాను. ఎన ఆంధ్రప్రదేశ్ వ్యవసాయికంగా చాలా అభివృద్ధిచెంది, స్వయం సంవృద్ధి అవటమే కాకుండా ఇతర రాష్ట్రాలకు కూడా ఆహారవిషయంలోను, వ్యవసాయానికి సంబంధించిన విషయాలలోను సహకరించడానికి ప్రయత్నం చేస్తున్నది. అయితే, వ్యవసాయికంగా చాలా ముందుకున్నటువంటి ఈ రాష్ట్రాన్ని పారిశ్రామికరంగా కూడా చాలా ముందుకు తీసుకొని రావలసిన అవసరమున్నది. ఇప్పుడు foreign aid తో, జర్మనీ, రష్యావాళ్ళ సహకారముతో ఉక్కు కర్మాగారాలు మొదలైనవి ఉత్తర హిందూస్థాన్‌లో ఎక్కువగా ఏర్పాటు చేయడం జరుగుతున్నది. ఇప్పుడో విదేశ సహకారముతోటి, అమెరికా వాళ్ళ నిపుణుల సహకారముతోటిగాని, వాళ్ళ ద్రవ్యవినిమయంతోటిగాని, లేక ఇతర విధమైన సహకారముతోటిగాని, భారత ప్రభుత్వము ఏ ప్రధాన పరిశ్రమలను ఏర్పాటు చేయడానికి పూనుకొంటున్నదో, అటువంటి ప్రధాన పరిశ్రమలకు భారతములో ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేయవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని మన ప్రభుత్వము ఇండియా ప్రభుత్వానికి [illegible] చేయవలసియున్నది. భారతదేశంలో మన రాష్ట్రము Coastal Andhra pradesh అంటారు. ఇక్కడ ప్రకృతిసిద్ధమైన వనరులు [illegible] ఉత్తర భాగాలకంటేకూడా ఒక విధంగా తోడ్పడడానికి అవకాశమున్న రాష్ట్రములో ఉన్నది. Electricity నిక్కూడా మనం develop చేస్తున్నాము.

కాబట్టి Government of India వారు ఇతరదేశముల సహకారము తీసుకొని ఒక ప్రధానమైన పరిశ్రమను మన ఆంధ్ర ప్రదేశ్ లో ఏర్పాటుచేసినట్లయితే, ముఖ్యముగా వ్యవసాయకముగా చాలా అభివృద్ధి చెందుతున్నటువంటి మన రాష్ట్రము పారిశ్రామికంగా కూడా ఏంతో అభివృద్ధి చెందుతుంది. మన రాష్ట్రంలో fertilisers factory ని ఏవిధంగానైనా స్థాపించడానికి మన ప్రభుత్వము పూనుకొంటున్నదని ముఖ్యమంత్రిగారు చెప్పారు. అది చాలా సంతోషించవలసిన విషయము. వ్యవసాయికంగా ముందుకుపోతున్న మనకు fertilisers factory తో చాల అవసరమున్నది. ఈ fertilisers factory ఎక్కడ పెట్టాలి; బెజవాడలోనా, లేక కొత్తగూడెంలోనా అనే విషయం గురించి చాలా కాలంనుంచి చర్చలు జరుగుతూ ఉండగా వింటూ ఉండేవాళ్ళం. కొత్తగూడెంలోనే దానిని ఏర్పాటుచేయవలసిందని నేను గట్టిగా కోరుతున్నాను. ప్రతి సంవత్సరం మనం బొగ్గు ఉత్పత్తిని ఎన్నో రెట్లు పెంచుతున్నాము. గవర్నరుగారు, భారత రిపబ్లిక్ అధ్యక్షుడు, ముఖ్యమంత్రిగారు వీళ్ళంతా అక్కడకుపోయి చూస్తున్నారు. అక్కడ out put పెరిగినది. efficiency ఎక్కువ అయినది. ఎన్నోలక్షల టన్నుల ఉత్పత్తి ఎక్కువ అవుతున్నది. ఎన్నో బొగ్గు బావులు ఉన్నాయి. ఈ విధముగా మన రాష్ట్రములో అన్ని హంగులు ఉన్నాయి కాబట్టి మన రాష్ట్రములో fertilisers factory పెట్టితే చాలా బాగుంటుంది. అందులో కొత్తగూడెం అటువైపు ఖమ్మం జిల్లాలకును, ఇటువైపు తెలంగాణా జిల్లాలకును మధ్యలో ఉన్నందువల్లను అక్కడ coal ఉత్పత్తి ఉన్నందువల్లను, ఇంకా ఇతర సౌకర్యాలు అక్కడ ఉన్నందువల్లను తప్పని సరిగా fertilisers factoay ని కొత్తగూడెములో ఏర్పాటుచేస్తే చాలా బాగుంటుందనుకుంటాను. కనుక ప్రభుత్వం ఈ విషయాన్ని శ్రద్ధతో పరిశీలించాలని కోరుతున్నాను.

ఇక పోతే small scale industries గురించి చెప్పదలచుకొన్నాను. ఈనాడు, small scale industries లోను, village industries లో ఉత్పత్తి అయ్యే వస్తువులు, వాటికి ధరలు నిర్ణయింపబడి marketing అయ్యేవరకు, అవి వారిదగ్గర పడిఉండడం జరుగుతుంది. Marketing లో ఆలస్యం కావడం వల్ల, వారికి financial గా చాలా ఇబ్బందులు కలిగి భరించలేకపోతున్నారు. కనుక ఆ సరుకులను కుదువపెట్టుకొనియినా వారికి అప్పులు ఇవ్వాలి. ఆ సరుకు అమ్మకం అయినతరువాత ఆ డబ్బు తీసుకొనేవిధంగా ఏర్పాటుచేస్తే బాగుంటుంది. ఇప్పుడు financial corporations ఉన్నాయన్నప్పటికీ, కొన్ని వేలు, లక్ష వేలు పెట్టుబడి ఉంటేగాని, వాటిద్వారా అప్పులు తీసుకోడానికి వీల్లేకుండా ఉంది. ఆ Security కట్టవలసినవే నిబంధనలు ఉండడంవల్ల ఈ

village industries గాని small scale industries గాని, ఏటువంటి సహాయం పొందలేకపోతున్నాయి. కాబట్టి ఈ విషయంలో శ్రద్ధతీసుకొని, small scale industries లో produce చేసిన వస్తువులకు subsidy ఇవ్వడం మాత్రమే కాకుండా, ఆ వస్తువులు market లో అమ్మకం అయ్యేవరకు, వాటిని సక్రమమైనధర వచ్చేవరకు, ఏదైనా ఒకసంస్థను సృష్టించి, దానిద్వారా వాటికి సహాయము చేకూర్చినట్లైతే చాలా బాగుంటుందని అనుకుంటాను. లేకపోతే, ఇప్పుడున్నటువంటి సంస్థలలో small scale industries వాళ్ళకు అప్పులు ఇచ్చే సౌకర్యం కలుగజేసేందుకు వీలు అవుతుందేమో పరిశీలించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

తరువాత, ఈsmall scale industries అక్కడక్కడ start చేసేదానికి applications పెట్టుకొంటేసుమారు 1½,2 సంవత్సరాల తరువాత అవి finalise అవుతాయి. దానికి మునిసిపాలిటీవారు permission ఇవ్వాలి. Police Department వారు permission ఇవ్వాలి, ఆతరువాత Electricity Department కు తప్పనిసరిగా పోవలసినఅవసరం ఉంటుంది. ఈవిధంగా అవి 3, 4 departments కు పోయి రావలసివస్తే ఆరునెలలు, ఇంకా అంతకంటె ఎక్కువకాలము అవుతూ ఉంటుంది. ఈవిధంగా చాలా delay అయ్యేదానివలన, ఈ లోపల అంతకు పూర్వం వాటికొరకు తెచ్చుకొన్న చిన్నచిన్న mechinery అంతాకూడా తుప్పు పట్టేపరిస్థితి ఏర్పడుతుంది, కాబట్టి, మనం small scall industries ఎక్కువ చేయాలని అలోచిస్తున్నప్పుడు, వాటికి permission ఇవ్వడంలో ఆ procedure అంతాకూడా చాలా త్వరగా పూర్తి అయ్యేవిధముగా చేయవలసిన అవసరమున్నది; లేకపోయినట్లైతే, బహుశా మనంవాళ్ళకు encouragement ఇవ్వడం కంటె discayragment ఇచ్చినవాళ్ళమే అవుతాము. కాబట్టి ఈవిషయాన్ని సక్రమంగా పరిశీలించాలని కోరుతున్నాను. ఈ విషయంలో 10 H.P. వరకు మునిసిపాలిటీ limits లో permission ఇస్తున్నట్లు తెలుస్తున్నది. అయితే కొన్ని small scall industries లో అంతకంటె ఎక్కువ horse power ఇవ్వవలసిన అవసరమున్నది. ఎందుకంటే, ఒకచోట ఒక 10 H. P. machine ను పెట్టేదానికిబదులు, అక్కడక్కడ చిన్నచిన్న machines, 5 H. P. 2 H.P. 1 H. P. ఈవిధంగా పెట్టుకోవలసి యుంటుంది, అప్పుడు all put together 10 H. P. కంటె ఎక్కువ అవుతుందేమో, అప్పుడు మళ్ళీ మునిసిపాలిటీకి application పెట్టుకోవలసి యుంటుంది. ఉదా: 10 horse-power, అంతకు ఎక్కువ ఇవ్వవలసిన అవసరమున్నచోట్ల [illegible] industrial colonies [illegible] పెట్టుకోవచ్చు

ఏంటి పరిస్థితులలో వారులేరు, industrial estates లో వాళ్లుపోయి establish చేసేటటువంటి పరిస్థితులతో వాళ్ళుండరు. కాబట్టి ఈవిషయం ప్రభుత్వము ఆలోచిస్తుందని అనుకొంటాను.

ఇంకొక విషయం మనవి చేస్తాను. Commerce and Industries Department ను ఏర్పాటు చేశారు. చాలా మంచిదే. అయితే ఇందులో పనులు చాలా అలస్యం అవుచున్నాయనే అభిప్రాయమున్నది. కాని ఈ అభిప్రాయానికి విరుద్ధంగా కొన్ని పనులు చాలా చురుకుగా జరుగుచున్నాయి కూడాను. ఉదాహరణకు, వరంగల్లులో blacksmithy, carpentry పనులు చాలా చురుకుగా జరుగుచున్నవి. కొన్నిచోట్ల ఆలస్యం అవుతున్నదేమోగాని కొన్నిచోట్ల మాత్రం పని చాలాచురుకుగా జరుగుతున్నది అనేటటువంటి అభిప్రాయం ఏర్పడుతున్నది. వరంగల్లుకు ఆ directors, Commerce and Industrice Department వారు అక్కడికివావడం, త్వరలోనే decision తీసుకోవడం, Carpenters training ఇవ్వడంకొరకు అతి త్వరలోనేఅక్కడ buildings ఏర్పాటుచేయడం, ఈవిధంగా ఆ పని అంతా చాలా చురుకుగా జరుగుతున్నది. ఈ విధంగా కార్యక్రమాలు త్వరగా జరిగినట్లయితే సహజంగా వారికికూడా ఉత్సాహం ఎక్కువ అయి crafts బాగా అభివృద్ధిచెంది చాలా ముందుకు రావడానికి వీలు అవుతుంది. తరువాత ఈ small scale industries కు taxes వేసే విషయంలో, అందరి మాదిరిగానే వీళ్ళకుకూడా పూర్తి taxes వేస్తున్నారు. ఆలా కాకుండా ఈ small scale industries యొక్క production capacity, ఆదాయము, వాళ్ళ working limits ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని ఆ ప్రకారంగా ఆ taxes limit చేసినట్లయితే, వాళ్ళకు కాస్త relief ఇచ్చినవాళ్ళమవుతాము. వాళ్ళకుకూడా encourgement ఉంటుంది. కనుక ఈ విషయాన్ని పరిశీలించ వలసిన అవసరం ఉన్నది. నోరు కలిగినవారికి, నోరు లేనివారికి ఒకే బరువు ఎత్తి వట్లయితే, నోరులేనివాడు బహుశా పూర్తిగా క్రుంగిపోవలసిన పరిస్థితి ఏర్పడుతుంటోమో. కాబట్టి ఈ విషయాన్ని కాస్త జాగ్రత్తగా పరిశీలించవలసిన అవసరము న్నది. వరంగల్లులో gunny bags పరిశ్రమ స్థాపించబోతున్నారని ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడకపూర్వం నుంచి ప్రజలలో ఒక భావం ఉండేది. కాని అప్పుడు police action రావడంతో అది బహుశా ఆగిపోయిందేమో. ఆ తరువాత ఇప్పటివరకు దాని స్వరూపమే ఏర్పడలేదు. అయితే ఈ గన్నీ బ్యాగ్ ఫ్యాక్టరీ వరంగల్ లో స్థాపించుట కొరకు వీలు ఉన్నదా?: [illegible] ప్రభుత్వం ఏ బేసిస్ మీద అక్కడ ఆ ఫ్యాక్టరీ [illegible] ఆలోచించిలేదా? అవకాశం ఉంటే ఈ ప్రభుత్వం ఆ [illegible] అటువంటి [illegible] ఏర్పాటుచేయడానికి పూనుకుంటుందనీ ఆశిస్తున్నాము.

అంబర్ చరఖాలద్వారా కొంతపని జరుగుతున్నది. హైద్రాబాదు పట్టణములో పదివేలమంది వాటిని ఉపయోగిస్తున్నారు. వరంగల్లులో అయిదువందలమందో, వెయ్యిమందో నేర్చుకుంటున్నారు. మంత్రులు వచ్చినప్పుడు శాశ్వాశ్వతంగా వారినందరిని కూర్చోబెట్టి ప్రదర్శనం చేస్తున్నారు. ఈ అంబర్ చరఖాల వల్ల పల్లెలలో ఉండేవారు ఎక్కువ లాభం పొందుటకు అవకాశాలు కలుగచేస్తే మంచిది. వ్యవసాయదారులకు వ్యవసాయంమీద వచ్చే ఆదాయం సరిపోవుటలే నందునside profession గా అంబర్ చరఖాలను introduce చేస్తే వారికి ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది. ఆ విధంగా గ్రామాలలో అంబర్ చరఖా సెంటర్సు పెట్టి రైతులకు, రైతుకుటుంబాలకు సహాయము చేయవలసినదిగా కోరుతూ, యీ అవకాశం యిచ్చినందుకు అధ్యక్షులకు అభినందనలు తెలుపుతూ ముగిస్తున్నాను.

*శ్రీ ఐవన మానయ్య : అధ్యక్షా! కేంద్రప్రభుత్వం రెండవ పంచవర్ష ప్రణాళికలో కేటాయించిన రు. 60 కోట్లలో పరిశ్రమలకు రాష్ట్రప్రభుత్వమునకు యిచ్చిన రెండుకోట్ల రూపాయలు చాల తక్కువ. మన ప్రభుత్వం గట్టిగా కోరి యింకా ఎక్కువ సహాయం పొందవలసియున్నది.

హైదరాబాదులోని గాజ్ గ్లాస్ ఫ్యాక్టరీని మూసివేసే బదులు ప్రభుత్వం తీసుకొని నడపాలి. కొత్తఫ్యాక్టరీలను స్థాపించుటకు foreign exchange లేదంటారు. అటువంటి పరిస్థితిలో ఉన్న ఫ్యాక్టరీలను మూసివేయకుండ ప్రభుత్వం తీసుకొని వాటిని అభివృద్ధి చేయాలి. షుగర్ ఫ్యాక్టరీని యింకా వివిధంగా అభివృద్ధిలోకి తీసుకురావాలో ఆలోచించి నడిపించాలి.

బోధన్‌లో కాగితము ఫ్యాక్టరీ ఏర్పాటుచేయడానికి ఆలోచన ఉన్నది. దానివిషయమై కార్యక్రమం ఏవిధంగా ముందుకు సాగుతున్నదో బడ్జెటులో చూపించలేదు. కొన్నిప్రాంతాలలో ఖర్చు రు. 3 కోట్ల లక్షలు యీసంవత్సరం బడ్జెటులో చూపించారు. ఎఱపులతయారీకి అనువైన ప్రాంతం— ఎక్కువ బొగ్గు దొరికేది కొత్తగూడెం. అక్కడ ఒక పెద్దఫ్యాక్టరీని స్థాపించే విషయమై బడ్జెటులో ఏమీ చూపించలేదు. ఈ పెద్దపరిశ్రమల పరిస్థితిచూస్తే నామమాత్రమని అనుకోవలసి వస్తున్నది. చిన్నపరిశ్రమల అభివృద్ధికి ఎక్కువశ్రద్ధ చూపించవలసి యున్నది. మనదేశములో వ్యవసాయంమీద ఆధారపడే జనసంఖ్య ఎక్కువ. తరువాత చేతిపరిశ్రమలకు ప్రాముఖ్యత ఉన్నది. గ్రామాలలో వే ప్రజల ఉపయోగమునకు, వారికి జీవనోపాధి చిన్నపరిశ్రమలు, కుటీరపరిశ్రమలు ఎక్కువ ప్రోత్సహించి అభివృద్ధి చేయవలసియున్నది. ఇప్పటికి గ్రామములలో ఉన్న పరిశ్రమలకు తగిన ప్రోత్సాహములేక అభివృద్ధి చెందలేకపోతున్నాయి. ప్రజలమీద పన్నులు వేయటంలో 40% పన్ను ఈ రెండవపంచవర్ష ప్రణాళికలో వైకి

వచ్చాము. కాని పనులు చేయటంలో ఎంతవైకి వచ్చామనేది చూస్తే, చిన్న పరిశ్రమలగురించి కొన్ని ఉదాహరణలు చెబుతాను.

. గిపెట. వీవర్స్ కో-ఆపరేటివ్ సొసైటీ ఉన్నది. మూడు సంవత్సరములనుంచి లెక్కలు ఆడిట్ కాలేదు, రెండు సంవత్సరములనుంచి సబ్సిడీ లేదు. బట్టలునేసి తరువాత రూపాయికి 0-1-0 సబ్సిడీ యిచ్చి అమ్మే పౌకర్యం చేశారు. కాని, డబ్బురాదు.

ఉన్ని పారిశ్రామిక సహకార సంఘం ఉన్నది. రెండు సంవత్సరముల నుంచి ఆడిట్ లేదు. ఏ పరికరాలు కోరినా రావు. పట్టు సహకార సంఘం ఉన్నది. వారికికూడా సబ్సిడీ రావడంలేదు. తగిన పరికరాలు రావడంలేదు. సిద్దిపేట పట్టుపరిశ్రమ ఉన్నది. దానిని అభివృద్ధి చేయాలి.

రేగోడు (ఆందోల్ తాలూకా) లో ఇత్తడిపని చేసేవారు 400 మంది కార్మికులు ఉన్నారు. వందల సంవత్సరములనుంచి ఆవృత్తిలో ప్రావీణ్యత ఉన్నది. వారు బీదవారు. దానిని ఒకగృహపరిశ్రమగా, చేతిపరిశ్రమగా ప్రభుత్వం అభివృద్ధిచేయాలని ఎన్నిసార్లు కోరినా ఆలోచించుటలేదు. వందల సంవత్సరములనుంచి జోగిపేటలో తోళ్ళపరిశ్రమ జరుగుతోంది. వాలుగయిదు వందల మంది పనిచేసేవారు ఉన్నారు. దానివి అభివృద్ధిపరచడానికి ప్రభుత్వాన్ని కోరితే ఈవేంవత్సరం అక్కడ **trainning centre** తెరచి కొంత ధనసహాయం చేశారు. అయితే దానికి బిల్డింగు కట్టడానికి మేప్ అవసరం. ఎన్నిసార్లువ్రాసినా ఆ మేప్ పంపుటలేదు. కొన్నినెలల తరబడిగా మేప్ రాకపోతే పని సాగదు.

చేతి పరిశ్రమలను కూడ అభివృద్ధిలోకి తీసుకురావాలి. కొన్ని లక్షల మంది వీవర్సు ఉన్నారు. అంబర్ చరఖాలు పల్లెటూళ్ళలో ఎక్కువ ప్రవేశ పెట్టాలి. కమ్మరి, కుమ్మరి మొదలైన వృత్తులు చేసేవారికి ఎక్కువ ప్రోత్సాహం యిచ్చి వారి వృత్తులకు కావలసిన అన్ని సౌకర్యాలు కలుగజేయాలి. పరికరాలు పెట్టవేయాలి. ఖాదీబోర్డు యిక్కడ ఉన్నది. ఇక్కడ ఎవరు చూస్తారు? మంత్రులు, పెద్ద పెద్ద వారు పోయి చూస్తే, ఎక్కువ ప్రయోజనం ఉంటుంది. పల్లెటూళ్ళలో ఉన్న వీవర్సుకు, ఆక్కడ చేతివృత్తులు చేసుకొనేవారికి ప్రభుత్వం కొత్త విధానాలు చెప్పటానికి, అక్కడ కొత్తరకాలు నెలకొల్పాలి. చేతివృత్తులు వేర్పడానికి జోగిపేటలో శిక్షణ పెట్టాలని ప్రభుత్వానికి ఒక పథకం మంచి తెలియజేశాము. దానివి గురించి ఏ నిర్దిష్టమైన చర్య లేదు.

చేనేత వస్త్రములు — ఖాదీ, లంగు, డిజైన్ పెంపొందించడంలో మిల్లు వస్త్రములతో పోటీ చేయాలంటే కష్టముగా ఉంటున్నది. ప్రభుత్వ యంత్రాంగము ఖర్చు పెట్టి ఈ వినయోగంలో [illegible] మోసెళ్ళు

కొత్త రకాలు తెస్తున్నారు. ఇప్పుడు ముఖ్యమంత్రిగారు చెప్పారు. ధనవంతులు ముందుకు వచ్చి పరిశ్రమలు స్థాపించదలచుకుంటే ప్రభుత్వం సహాయం చేయుటకు సిద్ధముగా ఉన్నదని అన్నారు. భారీ పరిశ్రమలు నడిపే పెట్టుబడిదార్లకు ప్రభుత్వం అండగా ఉండి ముందుకు తీసుకుపోతున్నట్లే చిన్న పరిశ్రమలకు కూడ ఎక్కువ సహాయం చేయాలి. లేకపోతే మిల్లులతో పోటీపడుట చాల కష్టం.

గొంగళ్ళు నేసేవారు మిల్లునుంచి వచ్చే బ్లాంకెట్సుతో పోటీ చేయాలంటే, చేనేతవారు మిల్లు చీరలతో పోటీ చేయాలంటే ఎంత కష్టము ? మిల్లు వస్త్రములు డిజైన్సుతో, రంగులతో పోటీ చేయాలంటే ప్రభుత్వ సహాయం అన్నివిధముల ఉంటేనే చేనేత వారు పోటీ చేయగలుగుతారు. ఫదివేలమంది నేసే చీరలు మిల్లులో ఒక గంటలో తయారవుతాయి. కాబట్టి చిన్న పరిశ్రమల వారికి ప్రభుత్వ సహాయం కావాలి. ఆస్ట్రేలియానుంచి వచ్చే గొర్రెలయొక్క ఉన్నితో ఇక్కడ చాలా సున్నితమైన కంబళ్ళు నేస్తున్నారు. కొండా లక్ష్మన్ గారు, రంగారెడ్డిగారు జోగిపేట వచ్చినప్పుడు ఉన్ని వస్తువులు తీసుకొన్నారు. మన దేశములో కూడ అభివృద్ధి చేసి చవకగా ఆ రకమైన ఉన్ని తయారు చేయాలి. ఉన్ని కత్తిరించే శస్త్రాలు ఎట్లా ఉండాలో మన పల్లెటూళ్ళలోని ప్రజలకు తెలియదు. అటువంటివి నేర్పాలి. ముఖ్యంగా ఖాదీబోర్డువారు ఆంబర్ చరఖాలు పల్లెటూళ్ళకు సప్లయిచేసి అక్కడి ప్రజలకు నేర్పించాలి. ట్రైనింగు సెంటర్లు పెట్టి అంబర్ చరఖాల శిక్షణ యిస్తే ప్రజలకు లాభదాయకంగా ఉంటుందని మనవి చేస్తున్నాను—ఉన్ని, పట్టు, ఇత్తడి, కొళ్ళ పరిశ్రమలకు సంబంధించికూడ ప్రభుత్వం ట్రైనింగు ఇచ్చి ఈ పరిశ్రమలను అభివృద్ధిలోకి తెచ్చేపల్లెటూళ్ళలోని ప్రజలకు ఎక్కువ సౌకర్యంగా ఉంటుంది. మన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న పారిశ్రామికుల సంఖ్య చాల ఎక్కువగా వున్నది. వారికి మనం ప్రోత్సాహం ఇవ్వాలి. ఇండియా ఇండిపెండెంటు అవ్వగానే వారు ఆర్థికంగా ముందుకు రాగలుగుతారు. Time తీసుకుంటానో ఇంకేదో విరమిస్తున్నాను.

*శ్రీమతి వై. సీతాకుమారి (బాన్స్‌వాడ): ఆధ్యక్షా ! ఈ నాడు ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన పరిశ్రమల demand ను నేను బలపరుస్తున్నాను. మన ముఖ్యమంత్రిగారు పరిశ్రమలను తమ చేతిలోనికి తీసుకున్నతరువాత ప్రత్యేక శ్రద్ధతీసుకొని, పరిశ్రమలకి ఏమి లోటుపాట్లు ఉన్నట్లయితే తెలుసుకోవటకు ప్రత్యేక Committee వేసి, అభివృద్ధిలో స్థిరపడిన [illegible] వారిని నేను చిక్కడి అభినందిస్తున్నాను. Nodium Sugar Factory కి [illegible] బాధ తీసుకొని [illegible] పరిశీలించుటకు వారు ఒక ప్రత్యేక Committee వేసినందుకు [illegible] లోటు

తొలగి సగానికి సగం ఎక్కువ ఆదాయం వస్తూ ప్రజలకు ఎక్కువ ఉపయోగకరంగా ఉండునట్లు చెయ్యటం జరిగింది. ఇంకా కొన్ని factory లను స్థాపించబోతున్నట్లు, ఎరువుల factory ని నిర్మించుకోవడానికి ప్రయత్నం చేస్తున్నట్లు వారు చెప్పారు. మన రాష్ట్రానికి ఎరువుల factory చాల అవసరం. మన రాష్ట్రం వ్యవసాయానికి సంబంధించినది కావడంవల్ల ఎరువులు లేకపోవడంవల్ల చాల ఇబ్బంది పడుతున్నాము. మనం బయటనుండి తెచ్చుకునే ఎరువులలో కొందరు దురాశాపరులు మోసంచేసి కల్తీ చెయ్యడంవల్ల మనకు రావలసిన పంట రాకపోవడం జరుగుతున్నది. ప్రజల సహకారం తీసుకొని సాధ్యమైనంత త్వరలో ఎరువుల factory ని స్థాపించడానికి గట్టిగా ప్రయత్నం చేస్తున్నందుకు మన ముఖ్యమంత్రిగారిని అభినందిస్తున్నాను. News Print Factory గురించి foreign exchange కి సంబంధించిన కొన్ని చిక్కులు ఉన్నట్లు ముఖ్యమంత్రిగారు చెప్పారు. నిజామాబాదు ప్రజలు News Print Factory కొరకు ఎంతో కుతూహలంతో చూస్తున్నారు. దానిని స్థాపించడానికి ప్రయత్నంచేస్తారని ఆశిస్తున్నాను. ఆంధ్ర ప్రదేశ్ లో చెరకుపంట విస్తారంగా వున్నది. కొందరు co-operative పద్ధతి ద్వారా factory లను కట్టుకుంటామని అంటున్నారు. అలాంటివారికి మన ప్రభుత్వం ఎక్కువ సహకారం ఇస్తే మన రాష్ట్రంలో ఎక్కువ factory లను స్థాపించుకోవడానికి అవకాశం వుంటుంది.

ఆంధ్ర ప్రదేశ్ లో జనసంఖ్య నానాటికి పెరిగిపోతున్నది. నిరుద్యోగ సమస్య ఎక్కువ అవుతున్నది. మన రాష్ట్రంలో ఎక్కువ మంది వ్యవసాయం మీదనే ఆధారపడి ఉన్నారు. మనం పరిశ్రమలను ఎక్కువచేసినట్లయితే నిరుద్యోగాన్ని తొలగించటానికి అవకాశం వుంటుంది కాబట్టి ప్రభుత్వం పరిశ్రమలపై ఎక్కువ శ్రద్ధవహించాలని కోరుతున్నాను.

చిన్న పరిశ్రమల శాఖను విభజించి దానిని వేరే ఇంకొక మంత్రిగారికి— భగవంతరావుగారికి ఇవ్వటం చాల ప్రశంసనీయమైన విషయం. వారుకూడా ఎక్కువ శ్రద్ధ తీసుకుని, చిన్న పరిశ్రమల అభివృద్ధికి ఎక్కువ time ను ఉపయోగించి పని చేస్తూ వుండటం మన ప్రజల యొక్క అదృష్టం అని చెప్పాలి. గ్రామాలలో పరిశ్రమలు విస్తృతంగా జరగాలి. అట్లా జరగక పోతే గ్రామాలలోని ప్రజలకు పరిశ్రమలు లేకపోవడంచేత పట్టణాలకు రావడం, పట్టణాలలో నిరుద్యోగం ప్రబలిపోవడం జరుగుతుంది. ఈ చిన్న పరిశ్రమల శాఖవారు చేపట్టుతున్నటువంటి కుటీరపరిశ్రమలు, చేనేత సహకారసంఘాలు, ఖాదీ బోర్డుల ద్వారా అనేక గ్రామాలలోని ప్రజలకు ఉపాధి వసతులు కల్పించబడుతున్నవి. ఈ చిన్న పరిశ్రమల వృద్ధిని మరింత ఎక్కువ [illegible] చేయవలసివుంది. అంబర్ చరఖా

పరిశ్రమలు స్త్రీలకు ఎక్కువ వుపయోగకరంగా వుంటున్నవి. ఈ రోజున స్త్రీలు Industrial Co-operative Society లను పెట్టుకోవాలని సూచనలు కుతూహలపడుతున్నారు. అప్పుడే కొన్ని Society లు స్థాపించబడ్డాయి. అటు వంటివాటికి ప్రభుత్వం ఎక్కువ సహాయం ఇచ్చి వారికి ప్రత్యేకంగా కొన్ని కొన్ని కుటీరపరిశ్రమలను అంబర్ చర్కా, దంపుడుబియ్యం, చిన్నచిన్న సబ్బులు తయారుచెయ్యడం మొదలగు పరిశ్రమలు ఇవ్వాలి. ఈ రోజున ఉద్యోగాలు చేస్తున్న పురుషులు తమకు ఎక్కువ జీతాలు కావాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ మధ్య N.G.O. లు తమకు జీతాలను పెంచవలసిందిగా ఆందోళన చేసిన సంగతి అందరికి తెలుసు. కాబట్టి స్త్రీలకు మనం ప్రత్యేకమైన రాబడి సదుపాయాలు కలుగచేస్తే వారి బాధ కొంతవరకు తగ్గుతుంది. వీటిని మనస్సులో పెట్టుకొని స్త్రీలకు సహకారసంఘాలను, Industrial Co-operative Society లను ఏర్పాటుచేసి వారిని ప్రోత్సహించవలసిఉన్నది. ఈ రోజున గ్రామీణ స్త్రీలలో ఆరాటం ఎక్కువ అయిపోతున్నది. "మాకు ఏమైనా పని చూపించండి మేము ఊరికేనే ఉన్నాము" అని అడుగుతున్నారు. ఇంతకాలం వారిలో ఆవేదన లేకుండాఉన్నది. వారు భర్తలు తెచ్చి పెడుతుంటే తింటూవుండేవారు. ఈ రోజున వారిలో ఉద్భవించిన ఆవేదనను గ్రహించి వారికి తగిన సహకారసంఘాలను, పారిశ్రామిక సంఘాలను ఏర్పరచి కుటీరపరిశ్రమలను ఎక్కువగా ప్రోత్సహించాలని ప్రభుత్వాన్ని కోరుతూ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన demand ను బలపరుస్తూ విరమిస్తున్నాను.

*శ్రీ బి. ధర్మభిక్షం (నక్రకల్) : అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన Industries, Transport demand ల పై జరుగుతున్న చర్చ సందర్భంలో నేను కొన్ని అభిప్రాయాలను చెప్పవలచుకున్నాను. Transport విషయము ఆలోచిస్తే తెలంగాణాలో ఎక్కువ జిల్లాలలో రైలు సౌకర్యాలు లేవు. సరిహద్దు జిల్లాలైన వరంగల్, [illegible] జిల్లాలలో, మహబూబ్‌నగర్ జిల్లాల్లోనూ Railway line వున్నది. మిగతా జిల్లాలలో Railway సౌకర్యాలు లేవు. తెలంగాణాలో చాలా జిల్లాలు Communication సౌకర్యాలు లేని జిల్లాలు. Road Transport Department వారు మన రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలలో బస్సు సర్వీసును nationalise చేశారు. తెలంగాణాలో bus routes ను [illegible] routes లో వదులుతున్న బస్సుల సంఖ్యను పెంచడానికి [illegible] routes లో [illegible]

"ఖమ్మం నుంచి నాగార్జునసాగర్, హైదరాబాదు నుంచి దేవరకొండ మీదుగా నాగార్జునసాగర్, హైదరాబాదు నుండి నార్కట్‌పల్లి, నల్లగొండ, మిరియాల గుడ మీదుగా నాగార్జునసాగరు" routes లో trffiac చాల విపరీతంగా పెరిగి పోయింది. ఆ routes లో నడుస్తున్న bus ల సంఖ్యను ఎక్కువ చెయ్యవలసి వుంది. ఈ విషయంగురించి పత్రికలలో వ్యాసాలు వ్రాసి ప్రకటించడం కూడ జరిగింది. ప్రభుత్వం ఒక express bus వెయ్యడంకంటే వరుసగా మరికొన్ని bus లు వేసి traffic ను control చేయ్యడానికి ఆలోచించడంలేదు. ప్రభుత్వం ప్రయాణీకులకు సౌకర్యం కలుగచేసే విషయం ఆలోచించడంలేదు. మిరియాల గుడ నుంచి నాగార్జునసాగర్ వరకు ఎప్పుడూ గ్రామస్థులు project నిర్మాణం కొరకు వస్తూవుంటారు. ఒకగ్రామంనుంచి మరొకగ్రామానికి తిరుగుతూఉంటారు. కాబట్టి ప్రభుత్వం వెంటనే ఆ routes లో ఎక్కువ బస్సులను నడిపించవలసి ఉన్నది. ఈ రోజున అక్కడి ప్రజలు చాల ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయంలో ఎన్నోసార్లు జిల్లా Planning Committee లలో తీర్మానాలుచేసి R. T. C. వారికి, ప్రభుత్వానికి పంపించటం జరిగింది. కాని ప్రభుత్వం దానిని గురించి ఏమాత్రం చర్యలు తీసుకొనలేదు. ఈ రోజున ప్రభుత్వం నడిపే bus లు direct గా పోయే passengers కు ఉపయోగపడుతున్నవితప్ప ఒక గ్రామం నుంచి మరొక గ్రామానికి ప్రయాణంచేసే పల్లె ప్రజానీకానికి ఉపయోగపడటం లేదు. అక్కడిప్రజలు traffic సౌకర్యాలు లేక ఇబ్బందిపడుతున్నారనే విషయం నేను ప్రభుత్వందృష్టికి తెస్తున్నాను. జనగాంనుంచి సూర్యాపేట, జనగాం నుంచి మెదక్ పోయే routes లో traffic ఏర్పాట్లు చేయబడలేదు. కాబట్టి traffic ను control చెయ్యడానికి ప్రభుత్వం ఆ routes లో ఎక్కువ bus లను వెయ్య వలసిందిగా కోరుతున్నాను. దీనివల్ల ప్రభుత్వానికి వచ్చే నష్టం లేదు. ప్రభుత్వం నాలుగు bus లు ఎక్కువ వేస్తే 4 లక్షల రూపాయిలు ఎక్కువ వస్తుందిగనుక bus ల సంఖ్యను పెంచుటకు ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నది. దీనికి కారణమేమిటో వాకు బోధపడటంలేదు. ఈ bus లు నడుస్తున్న ప్రాంతాలలో కనీసం జిల్లా కేంద్రాలలో passenger shelters అయినా లేవు. Passengers train మంచి దిగగానే జుర్లా వెంబడి, చెట్ల వెంబడి తిరిగి road ల ప్రక్కన వుండవలసి వస్తున్నది. నల్లగొండ జిల్లాకేంద్రం, అది చాలా పెనుకపడిన జిల్లా. ఆ జిల్లా కేంద్రంలో నైనా passenger shelters ఏర్పాటు చెయ్యవలసిందిగా మేము పదేపదే ప్రభుత్వదృష్టికి తెస్తూవుండగా ఈమధ్యజరిగింది. అక్కడి జిల్లా అధికారులుకూడ అన్ని department లకు వ్రాయటం జరిగింది. అన్ని department లు అని ఎందుకు అన్నానంటే అక్కడ passenger shelters కట్టడంలోకూడ Revenue Department నుంచి land acquire చెయ్యవలసి వుంటుంది. ఇంతవరకు ఇవ్వలేదు. ఇవ్వటానికి R.T.C. వారు సిద్ధంగా వున్నారు. Lorry వ్యాపారులు కూడ

Revenue Department వారినుండి ఆ కాగితాలు క్రిందికి రాలేదు. వారు అనుమతించినట్లు ఇంతవరకు ప్రకటించలేదు.

R. T. D. వైపునుంచి శ్రద్ధగా వెంబడిపడి చేయిస్తే చాలవరకు ఆపని జరిగేది.

Bus shelters లేక passengers కు చాల యిబ్బంది కలుగుతూ ఉన్నది. ఖమ్మం, జిల్లా కేంద్రం అయినాగాని అక్కడ bus shelters లేవు. ఇట్లాగే ప్రతి చోట (తెలంగాణాలోని ప్రతిజిల్లాలోను) communications సరిగా లేక ఎన్నో ఇబ్బందులు కలుగుతున్నాయని నేను ప్రభుత్వదృష్టికి తీసుకువస్తున్నాను. Passengers సంఖ్య లేక బస్సులు ఆపడం జరుగుతున్నదని, routes తక్కువచేయడం జరుగుతున్నదని అప్పుడప్పుడు ప్రశ్నలసందర్భంలో ప్రభుత్వపక్షంనుంచి మంత్రులు యిచ్చిన సమాధానాలు యదార్థం అని ఆనడానికి నేను సిద్ధంగాలేను. ఎక్కడో బస్సులు ఆవసరం ఉన్నాయని ఈబస్సులను తీసుకువెళ్ళి యింకొకచోట ఉప యోగించే పద్ధతులు అవలంబించడంవల్ల ఆరకమైన సమాధానాలు చెప్పడం జరుగుతున్నది. Trains లేని ప్రాంతాలలో బస్సులు చాల అవసరం. ఆంధ్రలో nationalization మొదలుపెట్టినప్పుడు యితరజిల్లాలలో కూడ బస్సులను త్వరగా nationalize చేస్తే బాగుంటుందని ప్రభుత్వంవారికి మనవిచేస్తున్నాను. కృష్ణా, గుంటూరు, ఈ రెండు జిల్లాలలో మాత్రమే nationalization కు పూనుకున్నట్లు ప్రకటించడం జరిగింది. 'మామీద పగచాల్చి చేశారా' అని అక్కడి యజమానులు అనుకునే పరిస్థితి రాకుండా యితర జిల్లాలలో కూడ nationalize చేస్తే బాగా ఉంటుంది. ఈ సందర్భంలో యింకొక విషయం ప్రభుత్వదృష్టికి తీసుకురాదలచాను. ఇదివరకటి Hyderabad Government చాల నిరంకుశమైన ప్రభుత్వం ఐనప్పటికీ ఒక Department ను abolish చేసి రప్పుడు అందులో ఉన్న employees ను యింకొక Department కు సూర్దరలో చాల జాగ్రత్తగా పరిశీలించి, వాళ్ళకు employment యిప్పించే ఏర్పాటు చేసేది. ఇప్పుడీ nationalization వల్లనో బోలెడంతమంది Drivers, cleaners, కార్ఖానాలలో పనిచేసే కూలీలు సూర్యాపేట మొదలు పెట్టి మచిలీబందరు వరకు పనిచేస్తున్న వందలాది కార్మికులు నిరుద్యోగులై పత్రికలలోకి వార్తలు వచ్చాయి. ఇది చాల విచారకరమైన విషయం. వాళ్ళకు మెమొరాండం పెట్టుకున్నట్లు కూడా విన్నాము. ప్రభుత్వం వాళ్ళకు employment provide చేస్తామని ప్రకటించడం జరిగింది. వాళ్ళు unemployed గా ఉండలేక [illegible]

(S. Sri Ranganadha Mudaliar in the Chair)

Small scale industries కు సంబంధించి కొన్ని విషయాలు చెప్పాలను కుంటున్నాను. small scale industries అన్న పేరు పెట్టి ఎవరినో కొంత మందిని సంతోషపెట్టేందుకు కొంతడబ్బును పంచడం జరుగుతున్నదా, లేక material గా మనకు ఏమైనలాభంచేకూరుతోందా అని ఆలోచించి తేల్లగొండ, హానుమకొండ విషయంలో మాత్రం డబ్బు పంపిణీజరుగుతున్న దేతప్ప మిక్కడపని జరుగుతున్నట్లుగా గాని, దానివల్ల ప్రభుత్వం ప్రతిఫలం పొందుతున్నట్లుగా గాని నాకు కన్పించడంలేదు ఉదాహరణకు సూర్యాపేట చర్మకార సహకారసంఘా లకు కొంత డబ్బు యిచ్చింది. అవి nominal గా ఏర్పడ్డ సంఘాలేనని ప్రభుత్వ దృష్టికి ఎన్నిసార్లు తెచ్చినా ఆ విషయం ప్రభుత్వం పరిశీలించిన పాపానపోలేదు. అది ఇప్పటినుంచే కాదు. Hyderabad ప్రభుత్వం కాలంనుంచి ఎవరో కొంత మందిని తమ పార్టీకి చెందినవాళ్ళు అన్న పేరుతో వాళ్ళను కార్యకర్తలుగా నాయకులుగా అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో కొన్నివేల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. కాని యివ్వాళ ఆ చర్మకార సంఘం స్వరూపమే లేదు. Share holders ఎక్కడ ఉన్నారో తెలియదు. "మేము share holders" అని వాళ్ళకు తెలియదు. ఫలానాచోట కార్యాలు నడుస్తున్నదని చెప్పేందుకు ఆసంఘంవారికి ధైర్యంలేదు. ఈరకంగా దానిని వడపడం జరిగింది డబ్బు పంపిణి విషయంలో కూడ యివే పద్ధతులు అవలంబించడం జరిగింది. నల్లగొండజిల్లాలో Industrial Sub-Committee వారు ముగ్గురు non-officials తోను, యిద్దరు offiers తోను 2-2-59 న గబగబా సమావేశమై గతసంవత్సరానికి సంబంధించిన మిగులు 50 వేల రూపాయలు disburse చేశారు. సంవత్సరముమొదలుగునా ఎన్ని applications పెట్టినా మాట్లాడకుండా ఉన్న officers లేపు budget సమావేశంజరుగుతుంది కనుక, ఈలోగా డబ్బుపంచాలని ఉద్దేశ్యంతో సమావేశమై ఈ వ్యవహారానికి పూనుకొన్నారు ఆడబ్బులో చాలా భాగం పనిపాట్లులేక బజారులలో తిరిగేటటువంటివారికి, పనిచేయడానికి వొళ్ళు వొంగనటువంటివారికి పంచడం జరిగింది. ఇదంతాచూస్తుంటే ప్రభుత్వండబ్బును తమపార్టీ ప్రయోజనాలకే ఉపయోగిస్తున్నారా అనే అనుమానం కలుగు తున్నది. దీనిని ప్రభుత్వంహాయ పరిశీలించి, పరిశ్రమలను అభివృద్ధి చేసేందుకు allot చేసిన డబ్బును చాలా జాగ్రత్తగా ఖర్చుపెట్టాలని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

Sri Vasudeo Krishnaji Naik (Sultan Bazaar): Mr. Chairman, Sir, I rise to support the Demand submitted by the hon. Chief Minister regarding the industrial

ion of the Budget. If we review the policy of the Government of Andhra Pradesh, as I said during general discussion, steady progress has been made on the industrial side, viewed in any aspect, whether it be in regard to major industries, medium industries or small-scale industries. The Andhra Pradesh Government in its history of three years has not only reviewed the past antecedents of industrial concerns in the erstwhile Hyderabad State, but has also taken steps to see how stability could be brought in, and with that stability, how progress could be achieved in the industrial sector. I should like to compliment the Government for adopting cautious measures in the field of industries as well as in the field of nationalisation of road transport and other things. Now, when I say that the Government have pursued a cautious and stable policy, I mean, out of the various suggestions that were made last year, many of them have been implemented. We have seen that the Government have established an Advisory Board of Technicians and non-Technicians for largescale industries. We have seen that the Khadi and Village Industries Board which was existing in the erstwhile Hyderabad State has been extended to Andhra. We have seen that some industrial concerns are being started, which are being fed by some increased grants. We have seen, on the other side, that output in the public sector has also increased satisfactorily, though I would not say it has increased considerably. As an example, I may state that the coal and cement output has increased. Speaking in terms of percentage, I may mention that the increase in coal output is 17.2%, in cement 52.4% and in paper 28.1%. In this way, the slow and steady progress in respect of large-scale industries has been achieved in Andhra Pradesh. What more could have been done by the Government? In the situation in which the Government were placed, namely- finances were not at the disposal of the Government, budgetary position was not very satisfactory, the Industrial Trust Fund which was once created for the development of industries did not have enough fund to feed the industries etc., the development that has taken place is very satisfactory which can be complimented for. While this is the position, we cannot, I think, rest on our oars and the Government also, I am sure, is not resting on its oars. The Government have been keeping a careful watch, as

has been stated by the hon. Chief Minister to-day. He is inviting certain suggestions which will enable the development of industries, because he is aware that Agriculture is not the only thing which will give revenue to the Government. Taxation has reached the saturation point and we have to find out alternative revenue which I feel lies in the industrial sector alone. If I may make a review of the position, India was once an agricultural-cum-industrial country, but has gone from 1871 down to-day to the agricultural sector, industrial sector having been largely neglected. As regards the policy of the Andhra Pradesh Government, I am glad to say, it has followed a very good policy. It is a mixed policy wherein both the private and public sectors play their part. Wherever the private enterprise wants to come and invest their money, they are welcome to do it, but where the Government can only do it, they run the industry. This is the policy adopted both by the Centre as well as by the States. Therefore, in my preliminary remarks, I would say that the industrial policy adopted by the State Government is heartening - inviting the private sector to come and invest as well as taking the public sector also cautiously- which will contribute to the development of industries.

There are however certain suggestions which I think we made last year and we cannot but repeat the same this year too. To run industries, the chief factors necessary are finance, electricity, coal, transport & communication, marketing and taxation. These are the things which require the primary attention of the Government. If we look to the financial side, as I said just now, the ITF is not there and Rs. 8 crores which were once advanced to the industries are not with them. As has been stated by the hon. Chief Minister, the investment of Rs. 8 crores has not brought good yield to the Government of Andhra Pradesh, because the concerned industries have become so old that they are not able to give us any return. As an example, I would say that any further investment in the Taj Glass Factory will be a waste of money and I would therefore request the Government to liquidate the factory once for all. We cannot feed the Taj Glass Factory any more, because we cannot maintain certain factors there, whether it be labour or anything else. Neither is the performance of the Taj

tory useful to the labour nor is it useful from the investment point of view. So, my suggestion would be, out of the old industries that are existing, the Taj Glass Factory does not need any more investment on the part of the Government and that it should be very soon liquidated and another industry might be started if the Government so desired. The machinery there has gone old; output is not there; and enough sums of money have been invested, so that feeding of this Factory with some more capital is not required.

Now, coming down to finance, as I said earlier, the ITF is no more there and the Government finances are not sufficient. Regarding Financial Corporation, as I said last year which I would repeat this year too, it is charging 6½% interest. This Corporation which the Government have created is not able to advance loans. You are subsidising the Corporation, but what is the good of it? If they have got certain funds with them, be it 2 crores or 3 crores, they are charging 6½% interest, but they are not giving the funds, as they ought to give. Thereby, they are not making any profits. They have to give dividends at 3½% for the investments they have made. To meet out this, the Government are subsidising them. Why not ask the Corporation to be more liberal in advancing loans and change their outlook?

Just as finance is an important consideration, the production of coal and electricity requires to be stepped up. Though the output of coal has increased, the quality is not good. You cannot make the quality good because the mining conditions are such, but you must see how to help the industry. For instance, Bengal coal is cheaper in Andhra Pradesh than the coal of Singareni Collieries. That means, the quality of our coal is not good and our rates are high. Therefore, what is required is that you must either subsidise or improve the quality.

Another thing which I wanted to submit was that in advancing money for small-scale industries, there is much delays. For instance, in small-scale industries, advances are given, but they are not given in time. For example, if I have applied for a loan of Rs. 5,000 and the loan is sanctioned, I will have to go to the Legal Department and this results in delay. Why not attach the Legal Department itself to the Small-scale

Industries Department? You are charging the Legal Department its cost because the legal charges that are to be borne by a person who has applied for a loan are being charged to him. Why send it to the Legal Department? This causes delay. You can have the Legal Department attached to the Commerce & Industries Department itself. That would be my suggestion. Now, to give another example, delay is also caused because we send for housing evaluation to the Special Division Branch in Hyderabad. The Special Division Branch takes about six months; they do not return in time. My humble suggestion would be to value these land costs as per the Municipal Corporation's assessments in order to reduce the delay. These two suggestions made by me would minimise the delay for the medium and small-scale industries to receive advances.

In respect of taxation, I may mention that match co-operatives are started in Andhra Pradesh, in various centres. Supposing matches are received in Kurnool from Hyderabad from the match factories here, sales tax is levied on the gross cost whereas in Madras State, the sales-tax is charged on the net cost. The difference lies in the fact that a gross match boxes can be purchased there at a rate Rs. 2 less than is the case in Andhra Pradesh. From Ananthapur, the material could be taken overnight in a bus-load, to Kurnool where the whole thing could be marketted, with a difference of Rs. 2. Similarly, so many Companies from Madras bring their material to Hyderabad and in Hyderabad they are sold Rs. 2 less than what is sold to co-operative societies. The difference as I said lies in the fact that we charge sales-tax on the gross return whereas they charge it on the net return. If this difference is taken out, I am sure, such of the co-operative societies which are existing now in Andhra Pradesh with minimum capital would be able to compete with themselves.

As regards Sales-Tax, I would like to point out that there are certain excise duties and certain other taxes wich require the attention of the Government. There being no sufficient time, I shall finish my speech with a remark or two. Railways are not supporting us. Our exports are less and imports are more. The supply of waggons in time and of other raw material are not made

to Southern India, by the Central Government, as should be done. The supply of waggons should be given more importance and the Railways should arrange proper distribution of waggons so that there would not be any disparity. As we are importing more and exporting less, though our output is good, because of disparities we are not able to improve ourselves from the commercial point of view. Thank you for having given me this opportunity.

శ్రీ జి. సూర్యనారాయణ (గజపతినగరం - రిజర్వుడు) : అధ్యక్షా, మన రాష్ట్రంలో చేతిపనులు చేసుకొని జీవించే కుటుంబాలు లక్షలకొలదీ గలవు. ఈనాడు సోషలిస్టు సమాజాన్ని తీసుకురావడానికి మన భారత ప్రభుత్వం పూనుకున్నది. కాని, ఏవిధంగా తీసుకురాగలదో నాకు అర్థం కావడంలేదు. ప్రతి కుటుంబానికికూడ తిండి, బట్ట, కలుపులేకుండా ఉండాలి. వీటికి కొంత లేకుండా చేయాలంటే చిన్నచిన్న పరిశ్రమలను నెలకొల్పాలి. ప్రతిగ్రామములో కూడ కుటీర పరిశ్రమలు నెలకొల్పి ప్రతి కుటుంబానికీ ఆర్థిక వరిస్థితి చేకూర్చి, తిండికి బట్టకు కొంతలేకుండా జేసినవాడే సోషలిస్టు సమాజానికి మార్గం ఏర్పడుతుంది. మన ప్రభుత్వం కుటీర పరిశ్రమలను నెలకొల్పాలని పదేపదే చెబుతున్నది. కాని అందుకు తగినచర్యలేమీ తీసుకోవడం లేదు. గ్రామ ప్రాంతాలలో ఖాదీ బోర్డువారు పరిశ్రమలు నెలకొల్పుతున్నారు. దీనికి కొంత ధనాన్ని ఖర్చుచేస్తున్నారు. ఆ ధనమంతా దుబారా అవుతున్నది. పేదవారికి ఏవిధమైన సౌకర్యాలు లభించడంలేదు. ఈ పరిశ్రమలను సక్రమంగా నడిపించి. వీటివల్ల ఎన్ని కుటుంబాలవారికి జీవనోపాధికి అవకాశం ఉందో ప్రభుత్వం బాగా పరిశీలించాలి. మన దేశంలో ప్రతి గ్రామంలోను ఎలుకలు, వీనాదులు, మేదరులు మున్నగువారు చాలమంది ఉన్నారు. ఈనాడు తయారుచేసే వస్తువులు వెల్లుబడి కావడంలో ప్రభుత్వం తగిన co-operation ఇవ్వడంలేదు. మేదరులు తమ నిత్యజీవితంకోసం వెదురులపై ఆధారపడి ఉంటారు. వారు తయారుచేసిన వస్తువులను మార్కెట్‌లోపెట్టి అమ్ముకొని జీవించడానికి అవకాశం కల్పించడంలేదు. ఇందువల్ల అనేక కుటుంబాలు చాల ఇక్కట్లకు గురిఅవుతున్నాయి. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టిలో ఉంచుకోవాలని కోరుతున్నాను.

ప్రతి గ్రామంలోకూడ కమ్మరులు మట్టిపాత్రలు తయారుచేస్తున్నారు. ఈ [illegible] మన రాష్ట్రంలో కొన్నిచోటుమాత్రమే [illegible] వీరు కొనుక్కోవడానికి ఆర్థిక పరిస్థితులు అనుకూలించకపోవడంవల్ల వారుతయారుచేసే కుండలకు గురి అగుచున్నారు.

ఇక, తోళ్ళ పరిశ్రమ ఉన్నది. తోళ్ళ పరిశ్రమను సెలబొల్పుకొంటామని చెప్పడం తప్పితే సహకారం ఇవ్వడానికిమాత్రం దూరంగానే ఉంటున్నది. విజయనగరంలో తోలు పరిశ్రమ గురించి ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. Co-operative marketing basis మీద 1954 వ సంవత్సరంలో ఒక తోళ్ళ godown కట్టించడానికి ధనమును ప్రభుత్వంవారిని కొంత సహాయముచేసి పరిమిషన్ యిప్పించమని ప్రభుత్వానికి అనేకసార్లు విజ్ఞప్తిచేశాను. ఫ్లేవదే మెమొరాండాలు కూడ యిచ్చాము. దానిని గురించి ప్రభుత్వం యింతవరకు ఏ విధమైన చర్య కూడ తీసుకోకపోవడం విచారకరం. ప్రతి కుటుంబానికీ చాలినంత తిండి, బట్ట ఉండాలని ప్రభుత్వం చెబుతూ ప్రజల న్యాయమైన కోరికలను నెరవేర్చకపోవడం సమంజసం కాదు. ఇటువంటి పద్ధతి పోవలిస్టు సమాజానికి దూరం అవుతుందని మాత్రం మనవిచేస్తున్నాము.

ఇక, కల్లు సామానులు తయారుచేసి జీవించే కుటుంబాలు కొన్ని ఉన్నాయి. విశాఖపట్టణం జిల్లాలో నక్కపల్లి, శృంగవరపుకోట మున్నగు గ్రామాలలో చాల కుటుంబాలు యీ వృత్తిమీదనే ఆధారపడి ఉన్నారు. ఒక Marketing Society పెట్టి ప్రభుత్వంవారు ధన సహాయం చేసినట్లయితే వారు ఆ వృత్తి బాగా చేసుకుంటూ కుటుంబ పోషణ చేసుకోడానికి వీలు ఉంటుంది.

మిల్లులను పెడతాము, కార్ఖానాలు పెడతాము అని ప్రభుత్వంవారు చెబుతూ ఉంటారు. ప్రతి గ్రామంలోను కూడ చిన్న చిన్న పరిశ్రమలు నెలకొల్పాలి. ఇందువల్ల నిరుద్యోగ సమస్య కూడ చాలవరకు తీరుతుంది. ఈవాడు పేదవారి ఇంటిలోనే దారిద్ర్యం తాండవమాడుతున్నది. ఈ విషయాన్ని ప్రభుత్వం మరచిపోకూడదు. ఒక్కొక్క గ్రామానికి నూటికి 25 లేక 30 మంది వరకు రైతులు ఉన్నారు. చిన్న చిన్న రైతులు 5, 6 మాస్తాలు వ్యవసాయ పనులు చేసుకున్నా, మిగతా కాలమంతా కూలీ పని చేసుకోవలసి ఉంటుంది. అటువంటివారికి జీవనోపాధి కల్పించవలసిన అవసరం ఉన్నది. 3, 4 ఎకరాల భూమి ఉన్నవారు భూకామందులు కారు. పన్నెండు రైతులు చాలమంది ఉంటారు. 6 మాసాలు సహాత్రం వ్యవసాయం చేసుకుంటారు. దాని వల్ల కొంతకాలంవరకి గడుస్తుంది. తరువాత కుటుంబం అంతా పస్తులు పడుకోవలసిన పరిస్థితులున్నాయి. కాబట్టి, చిన్న పరిశ్రమలకు పెట్టుబడి చిన్నరైతులందరికీ పనులు కల్పించవలసియున్నది. వారి ఆర్థిక పరిస్థితి బాగుచేయడానికి ప్రయత్నించాలి. గ్రామ ప్రాంతాలలో పరిశ్రమలు పెట్టకపోవడమే యీ ప్రభుత్వం సర్వోన్నత ప్రభుత్వం అభివృద్ధిచేసుకుంటుంది. ఇదే, పోవలిస్టు సమాజం ఏర్పడడానికి మార్గం అవుతుంది. నిజంగా, సోషలిస్టు సమాజం ఆనవరిస్తే

డానికి దోహదం చేసినవారవుతారు. ఈ విషయాన్ని ప్రభుత్వంవారు దృష్టిలో పెట్టుకోవాలని కోరుతున్నాను.

విజయనగరం తాలూకాలో గంగబోలుపెంట అనే గ్రామం ఉన్నది. ఇదివరకు గుంటూరు చేనేత పరిశ్రమలో పనిచేసిన పైడితల్లి అనే ఆసామీ కట్టలతో తయారుచేసిన మరమగ్గాలపై చేతితో పనులుచేసే కార్ఖానా ఏర్పాటు చేసుకొన్నారు. నేను యీ మధ్యనే దానిని చూచాను. అక్కడ 12 మంది తర్ఫీదు అవుతున్నారు. తర్ఫీదు పూర్తిఅయిన తరువాత వారు బట్టలు నేయడానికి వీలు కలుగుతుంది. అక్కడ 12 మంది మాత్రమే తర్ఫీదు పొందుతున్నా, 50 కుటుంబాలు దీనిమీద బ్రతుకుతున్నాయి. వారు తయారుచేసిన బట్టలన్నీ మార్కెట్‌లో అమ్ముడుపోతే ఆ కుటుంబాలు జీవించడానికి అవకాశాలున్నాయి. ప్రతి 10 లేక 20 గ్రామాలను ఒక సొసైటీగాఏర్పాటు చేసి చేనేత పరిశ్రమాభివృద్ధికి తోడ్పడాలని కోరుతున్నాను. ఈ నాడు దేశంలో నిరుద్యోగం తాండవమాడుతున్నది. అన్ని నిత్యవసరవస్తువుల ధరలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. పేదప్రజలంతా సాటిప్రజలతో జీవించడానికి గాను, చేనేత పరిశ్రమలను నెలకొల్పి ఆర్థిక సహాయం చేయవలసిన అవసరం ఉన్నది. ఇట్లాచేస్తే సోషలిస్టు సమాజానికి మార్గదర్శకం అవుతుంది. పరిశ్రమల మంత్రిగారు ప్రజలనుంచి వచ్చే ప్రతి దరఖాస్తునుకూడ న్యాయంగా పరిశీలించి, తగువిధంగా ఆర్థికసహాయం చేయాలని కోరుతూ నేను విరమిస్తున్నాను.

*శ్రీ వి. బసప్ప (మదకశిర-జనరల్): అధ్యక్షా, ఈవాడు పరిశ్రమల శాఖకు కేటాయించిన డబ్బును ఆమోదించమని కోరిన డిమాండును నేను బలపరుస్తూ కొన్ని సూచనలు చేస్తున్నాను. మనదేశం మొట్టమొదట వ్యవసాయంప్రధానమైనదనీ, తరువాత పరిశ్రమలవైపను ఆధారపడి ఉన్నట్లు ప్రభుత్వం గట్టిగా చెప్పుచున్నది. పరిశ్రమల విషయంలో పెద్ద పరిశ్రమలు, చిన్న పరిశ్రమలు అని రెండు విధములుగా ఉన్నాయి. పెద్ద పరిశ్రమలలో ఎక్కువగా labourers ఆధారపడి జీవిస్తున్నారు. Labour లో కూడ అధిక జనసంఖ్య వెనుకబడినవారు, హరిజనులు. పెద్ద పరిశ్రమల ద్వారానే గాకుండా గ్రామాలలోని చిన్న పరిశ్రమలలో కూడ కొంతమంది జీవించడానికి ఆధారాలున్నాయి. ఈనాడు చిన్న పరిశ్రమలమీద ఎటువంటి జనసామాన్యం ఆధారపడి ఉన్నదో ప్రభుత్వంవారు గమనించాలి. చిన్న పరిశ్రమలలో పనిచేసే వారిలో ఎక్కువ మంది హరిజనులు, వెనుకబడిన వర్గాలవారు. చిన్న పరిశ్రమలలో ముఖ్యమైనది ఇంతకుముందు శ్రీ వగూడా చెప్పినట్లు చేనేత పరిశ్రమ. పరిశ్రమలు రెండువది ఉన్ని పరిశ్రమ. మూడవది తోళ్ళ పరిశ్రమ. నాల్గవది పట్టు పరిశ్రమ. ఈ పరిశ్రమలు గ్రామాలలో చిన్నయెత్తునకు అభివృద్ధి చేసుకొని

డానికి అవకాశాలు ఉన్నాయి. కాని తగిన ధనసహాయం అవసరము కనుక చిన్న పరిశ్రమలలో పనిచేయు బీద ప్రజలకు ధనసహాయము చేసి ఆర్థిక పరిస్థితిను లను బాగుచేసుకొని జీవనము చేయడానికి అవకాశము కల్పించాలని కోరు తున్నాను. ఇటువంటి ముఖ్యమైన పరిశ్రమలకు ఇంత తక్కువ మొత్తము ప్రభుత్వము ఎందుకు కేటాయించినదో వివరముగా తెలియజేయాలని మంత్రిగారిని కోరుచున్నాను. ఈ చిన్న పరిశ్రమలకు సంబంధించి 1957 వ సంవత్సరములో ఒక లక్ష 65 వేల రూపాయలు కేటాయించబడి యుండెను. కాని ఈ సంవత్సరము 1 లక్ష 50 వేల రూపాయలు మాత్రమే కేటాయించబడినది. దీనివల్ల సుమారు 18 లక్షల రూపాయలు తక్కువగా ఉన్నది. అసలు ఏదైన స్కీమును తగ్గించి ఆ డిపార్టుమెంట్ Finance department కు submit చేసినదో లేక Finance department లోనే ఈ పొరపాటు జరిగినదో మంత్రిగారు పరిశీలించి వివరములు తెలియజేయ వలసినదిగా కోరుచున్నాను. ముఖ్యముగా తోళ్ళ పరిశ్రమను, దంపుడు బియ్యము పరిశ్రమను, చెరకు బెల్లం పరిశ్రమను అభివృద్ధిపరచి వాటికి తగు ప్రోత్సాహమిస్తే గ్రామాలలోని బీద ప్రజానీకము యొక్క ఆర్థికస్థితి బాగుపడి వారికి జీవనోపాధి కలిగించినట్లు అవుతుందని ప్రభుత్వము జ్ఞాపకముంచుకొనవలె నని కోరుచున్నాను. ఇందువల్ల కేవలము ఆర్థికముగా గ్రామాలు అభివృద్ధి పొంద డమే కాకుండా, ప్రజల శారీరారోగ్యముకూడ బాగుపడుతుంది. ఏమానవుడైన శ్రమించి పనిచేస్తేనే తిండి రాకుండా ఆరోగ్యముగా నుండగలడు. పనిలేనందు వల్ల దిగజారిన ఆర్థిక పరిస్థితిని ఎదుర్కొనడమే కాకుండా, అనేక వ్యాధులకు గురి కావలసి వస్తుంది. అప్పుడు medicine శాఖకుకూడ ప్రభుత్వము కొంత ధనము అదనముగా కేటాయించవలసివస్తుంది. గత సంవత్సరం Harijan welfare demand పై మాట్లాడుతూ గౌరవనీయులైన మంత్రి శ్రీ డి. సంజీవయ్య గారు, హరిజనులు తోళ్ళపరిశ్రమలే గాక ఇతర ఏదైన పరిశ్రమలు స్థాపించు కుంటే ప్రభుత్వము తగినంత సహాయము చేస్తుందని హామీ యిచ్చారు. ఆ హామీ నమ్మకంచి నారాయణప్ప పేటలో కొందరు హరిజనులు గానుగ పరిశ్రమను గత మూడు సంవత్సరాలనుండి ఏర్పాటుచేసుకొని పనిచేస్తున్నారు. పరిశ్రమ అభివృద్ధికై Social Service Department వారికి దరఖాస్తు పెట్టుకొనగా వారు ఒక వెయ్యి రూపాయలు గ్రాంటుగా తమ demand మంచి మంజూరు చేసి సహాయపడినారు. ఈలోగా వారు (గానుగపరిశ్రమదారులు) సహకార సంఘాలు ఏర్పాటుచేసుకొన్నట్లయితే ప్రభుత్వమునుంచి తగు సహాయము అది స్తుందనే ఆశ పెట్టుకొని సహకారసంఘాలు ఏర్పరచుకొని registration కొరకు ఒక దరఖాస్తును 1958 జనవరి 21 తేదిని పెట్టుకొనగా సహకార సంఘాల Registrar గారు వచ్చి తనిఖీచేసి పర్యవేక్షణ సమాచారమునందు

మొత్తము కాగితాలు పూర్తిచేసి registration కొరకు Co-opera Deputy Registrar, Mahabubnagar కు పంపినారు అప్పుడు Co-rative department Deputy Registrar, Mahabubnagar మ Industries Department నకు చెందిన Assistant Director గారు తనిఖచేసి వెళ్ళి ఏ విధముగా recommend చేసినారోగాని యింతవరకు r stration చేసినట్లు ఏవిధమైన endorsement రాలేదు. కనుక తరు directorate నకు నేనుపోయి విచారించగా యీ సంఘాలను register ... డానికి అసలు పరిశ్రమ హరిజనుల తరపున ఉన్నట్టులేదని report సంపినట్టు directorate లో తెలియపరచబడింది అసలు గానుగ పరిశ్రమ లేనేలేదని మరియు అనుభవములేనివారని అందుచేత యీ societies ను register చేయ కూడరలేదని ప్రభుత్వానికి సలహా యిచ్చినట్లు తెలిసినది. ఇది గమనించదగిన విషయము. వారు యిచ్చిన report పై ప్రభుత్వము తగు పరిశీలన జరిపి ఒకవేళ ఆ పరిశ్రమ లేదని ప్రభుత్వము నిశ్చయించి నిరూపించినవాడు నేను అసెంబ్లీనుండి నా సభ్యత్వమునకు రాజీనామా యివ్వడానికి సిద్ధముగా వున్నాను. ఒకవేళ ప్రభుత్వాధికారులు పంపిన రిపోర్టే తప్పు అని తెలిసినవాడు ఆ ఉద్యోగులను suspend చేయవలసినదిగా కోరుచూ యింతటితో సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎ. భగవంతరావు : అధ్యక్షా, ఈపరిశ్రమల డిమాండుపై మన ముఖ్య మంత్రిగారు మాట్లాడుతూ మనరాష్ట్ర పారిశ్రామిక విధానాన్నిగురించి సవివరముగా మాట్లాడినారు. అనేకమంది సభ్యులు ఈచర్చలో పాల్గొన్నారు. ఇప్పుడు ప్రభుత్వము చిన్నపరిశ్రమలక్రింద ఖర్చు పెట్టుతున్న వివరాలు సభ్యులకు తెలియ జేయుట నా కర్తవ్యము. ఈసందర్భమున మన ప్రధానమంత్రి శ్రీ నెహ్రూగారు కాకినాడ ఉపన్యాసములో చెప్పిన చిన్నవాక్యాన్ని చదువుతాను.

'There is no question of ceiling on income. On he other hand all the processes are to add to their income by greater production on land or by the development of industries which may become a part time industry of the people who own the land.'

అని నెహ్రూగారు Agricultural Incomes గురించి యీమధ్యనే చెప్పారు. అందుచేత Small Scale Industries యొక్క development రెండువిధాలుగా జరుగుతున్నది. మొదటిది, land holdings తక్కువగా వున్న వారు, తమ incomes ను supplement చేసుకోవడానికి విశ్రాంతిగా వున్న సమయములో పరిశ్రమ ను నెలకొల్పడము. రెండవది, మనరాష్ట్రములోనున్న వివిధరకాల చేతి వృత్తులు చేసుకొని జీవనం గడిపేవారికి ప్రోత్సాహము ఇవ్వడము. ఈరెండు విషయాలు మనస్సులో వుంచుకొని ఇవ్వబడ్డ పారిశ్రామిక

విధానము రూపొందించడము జరుగుతూంది. ముఖ్యముగా "Development of Small Scale Industries" అనే దానిపై గౌ. సభ్యులు అర్థవంతమైన వలసిన విషయాలు కొన్ని వున్నాయి

కేంద్రప్రభుత్వము రూపొందించిన విధానాలను రాష్ట్రములు అమలు జరుపవలెనన్న విషయము సభ్యులందరికి తెలిసినదే. ఈవిధానములో మార్పులు రావాలా, అక్కరలేదా అన్న విషయమును ఎరిం చి నిరూపించవల్ల ప్రస్తుత కాలములో ఆలోచనలోనికి తీసుకొనడానికి సిద్ధముగా వున్నాము. All India level లో National Small Scale Industries Board ను constitute చేసి దానిచ్చారా నిర్ణయించబడిన కార్యక్రమాలను develop చేసుటకై విధి ముగా వాటిని రూపొందించుకోవాలి. Handloom Board ఒకటి వుంది. ఆ బోర్డులో నిర్ణయించిన విధానాలు ప్రకారముగా కార్యక్రమము సరిదిద్దు కోవాలి అట్లాగే Handicrafts Board విషయములోను. coir industry బోర్డు విషయములోను అనుసరించాలి. కేంద్రస్థాయిలోని బోర్డులో నిర్ణయించిన విధానాలను మాటిగా మనము అమలుజరుపవలసిన అవసరము వుంది ఉంచుకోవాలి. గ్రామీణ కుటీరపరిశ్రమల విషయములో ఖాదీ కమీషన్ అనే దొకటి వుందని, అది ముఖ్యంగా 14, 15 పరిశ్రమల నిర్వహణాదిని మాత్రమే, సహాయము చేస్తోందని, ఆ బోర్డు నిర్ణయించిన కార్యక్రమాలనే ఈ పరిశ్రమలు అమలు జరుపాలనే విషయాన్ని సభ్యులందరు గ్రహించుకోవాలి. రాష్ట్రప్రభుత్వ ములు తమ పారిశ్రామిక విధానాలను తమ ఇష్టము వచ్చినట్లు రూపొందించు కొని తీర్చిదిద్దడానికి అవకాశములేదు. కేంద్రము నిర్ణయించిన విధానాలనే మనము రూపొందించుకొనాలనే విషయము సభ్యులు గుర్తుపెట్టుకోవాలని నేను అనుకొంటున్నాను. గ్రామీణ పరిశ్రమల గురించి చెప్పవలసిన అగత్యము వుంది. గ్రామీణ పరిశ్రమలను ప్రోత్సహించాలని సభ్యులలో ఎంత ఆతురత, ఉత్సాహమువున్నదో అంతకంటే ఎక్కువ ఆతురత ప్రభుత్వానికి వున్నదని చెప్పదలచుకొన్నాను. గ్రామీణ కుటీర పరిశ్రమలలో ఉత్పత్తి అవుతున్న వస్తువులు ఆంధ్రదేశములో ఎంతమంది ప్రజానీకము కొని, వినియోగించ డానికి సిద్ధముగా వున్నారు? అని ప్రశ్నిస్తున్నాను. మన దేశములోని ప్రజా నీకము తన మానసిక తత్వాన్ని గురించి ఆలోచించుకొనవలసిన అగత్యము వుందని చెప్పకతప్పదు.

శ్రీ రావి నారాయణరెడ్డి: మానసికతత్వమా లేక ఆర్థిక దౌర్బల్యమా?

శ్రీ ఎ. భగవంతరావు: మానసికతత్వమే. ఆర్థిక దౌర్బల్యము ఉన్నచో గ్రామీణ పరిశ్రమలలో తయారయ్యే వస్తువుల ఖరీదు ఏమంత ఎక్కువగా లేదు, అక్కడ తయారయ్యే వస్తువులను కొనడానికి మనము సిద్ధముగా లేము.

గంట్లూడ సూర్యనారాయణగారు చెబుతూండేది నాకు జ్ఞాపకము వచ్చింది. కుండలు చేయువారు మనదేశములో వేలకొలది వున్నారు. వారిని కుండలే తయారుచేయమని చెబితే వారుచేసిన కుండలను కొనడానికి ఎంతమంది సిద్ధముగా ఉన్నారని ప్రశ్నిస్తున్నాను. ఇంక సబ్సు పరిశ్రమను అభివృద్ధి చేయదలచుకొన్నాము. అభివృద్ధి చేయడానికి చాల అవకాశాలు వున్నవి. కాని వాటిని ఉపయోగించడానికి మనము సిద్ధముగావుండాలి. జపాన్ గురించి మన రాజగోపాల నాయుడుగారు వివరించారు. అదే విషయాన్ని నేను జ్ఞాపకము చేస్తున్నాను. జపానులో ఏదయినా వస్తువు తయారయినపుడు ఆ వస్తువే యితర దేశాలనుంచి తీసుకొనివచ్చి తక్కువ ధరలో అమ్మినా జపానీయులు ఆ యితర దేశాలనుంచి వచ్చిన వస్తువును కొనరు. ఖరీదు ఎక్కువయినాసరే తమ దేశములో తయారైన వస్తువునే కొనుక్కుంటారు. మన ప్రక్కనవున్న craftsman తయారు చేయువస్తువులను మనము వినియోగించనపుడు అతడు ఎట్లా బ్రతకాలి? అందుచేత పరిశ్రమలు అభివృద్ధికావాలని కాంక్షించే వారందరు తమ మానసిక ప్రవృత్తిని మార్చుకొని వాటి అభివృద్ధికి తగు వాతావరణమును సృష్టించాలి కాని పరిశ్రమలు అభివృద్ధి పొందాలి అని మాటలు చెప్పినంతమాత్రాన లాభము లేదని మనవిచేస్తున్నాను. పరిశ్రమలను modernise చేసి అభివృద్ధి చేయాలనే ఆలోచన ప్రభుత్వానికి లేకపోలేదు. అది కేంద్రప్రభుత్వ స్థాయిలో ఆలోచన జరుగుతోంది. దానికి అనేక ప్రతిబంధకాలు వున్నవనే విషయాన్ని సభ్యులు గుర్తు వుంచుకోవాలి. గ్రామీణ పరిశ్రమలకు సహకార సంఘాలద్వారా సహకారము చేస్తున్నప్పటికి సక్రమముగా నడుస్తున్నవని చెప్పడానికి ప్రభుత్వము సాహసించడములేదు. సక్రమముగా నడవడం లేదని తెలుసు. అక్కడ తయారైన వస్తువులను కొనుక్కొనడానికి ప్రజలు సిద్ధముగా లేరు అనే విషయము గుర్తువుంచుకోవాలి. వస్తువులు తయారు చేయడానికి ఆర్థికముగా సహాయము ప్రభుత్వము చేయ గలదు. కాని ప్రజలను 'మీరు కొనండి' అని వారిచేత కొనిపించలేదు. చెన్నా రెడ్డిగారు మాట్లాడుతూ చెప్పారు. 'Friends, philosophers, guides' అనే ధోరణిలో జరుగుతోందని చెప్పారు. హైదరాబాద్ రాష్ట్రములో 1956 లో వే ఖాదీ విలేజి ఇండస్ట్రీస్ బోర్డు వచ్చినది. కాని ఆంధ్రప్రాంతములో 1958 వరకు కూడ ఖాదీబోర్డులేదు, కాబట్టి 1956 సంవత్సరమునకు పూర్వము direct గా All India Association వారే నిర్వహించేవారు. కొన్ని Registered institutions, trusts, కొన్ని సంస్థలద్వారాకూడ కొన్ని పరిశ్రమల పరిధిలో కృషి జరిపేవారు. హైదరాబాద్‌లో 1956 లో ఖాదీ విలేజి ఇండస్ట్రీస్ బోర్డుపెట్టిన తరువాత All India Khadi Commission ద్వారా నిర్వహించబడే కార్యక్రమాలన్నీ, వీరి వేక్షణలోకి వచ్చినవి. అంతకుముందు

నిర్వహించబడిన Registered institutions నుగాని, Co-operative societies లను గాని, trusts ను గాని ఈ హైదరాబాద్ ఇండస్ట్రీస్ బోర్డు control చేయడానికి అవకాశము లేదనే విషయమును మనము చాల జాగ్రత్తగా గుర్తు పెట్టుకోవాలి. వీటిలో ఏదయినా దుర్వినియోగము జరిగితే చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వము ఈ రోజున సిద్ధముగా వుంది.

పైగా ఒక registered సంస్థపైకాని, trust పైకాని, అవి register అయిన పద్ధతిద్వారా, Khadi & Village Industries Board వారికి, వాటి accounts check చేసి, control చేసే అధికారం లేదనే విషయాన్నికూడ సభ్యులు గ్రహించాలి. Co-operative Societies మీద, అవి నిర్వహించే కార్యక్రమంమీద accounts check చేసే control మాత్రం ఉన్నదనే విషయాన్ని సభ్యులు గ్రహించి ఉంటే, ఇందులో దుర్వినియోగంచేసే పక్షంలో ప్రభుత్వంవారు check చేయాలనే ఆలోచనలో ఎన్నో ప్రతిబంధకాలు ఉన్నాయనే విషయాన్ని గ్రహించినపుడు గౌరవసభ్యులు ఈ కార్యక్రమంపట్ల సానుభూతి వహించి, సహకరించడానికి ప్రయత్నిస్తారేకాని, తప్పులు ఎన్నుతూ విమర్శనచేయడానికి అవకాశంలేదని తెలియచేస్తున్నాను.

Small Scale Industries and other Cottage Industries పైన జరుగుతున్న కార్యక్రమం : ముఖ్యంగా Small Scale Industries లో జరుగుతున్న కార్యక్రమం రెండుభాగాలు. (1) Industrial Estates. ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో మనకు అయిదు Industrial Estates ను మాత్రమే కేటాయించారు. కేంద్రప్రభుత్వాన్ని వత్తిడిచేసి ఇప్పటికి మనం ఆరు Industrial Estates ను sanction చేయించుకోగలిగాము. 1958-59 వ బడ్జెటులో రు. 10 లక్షలు, తరువాత revised estimates లో 49,27,000 లు కేటాయించిఉంటే ఇప్పటికి రు. 28,66,881 లు జనవరి ఆఖరువరకు ఖర్చు పెట్టుకోగలిగాము. (1) వైజాగ్ (2) సామర్లకోట (3) విజయవాడ (4) సనత్ నగర్ (5) నంద్యాల (6) వరంగల్. ఈ ఆరు Industrial Estates కు సంబంధించినట్టివి. వీటికి సంబంధించిన కార్యక్రమం జరుగుతోంది. భవనాలకు foundation stones వేయడం జరుగుతోంది. వీటికి కావలసిన buildings విషయంలో ఇక్కడ సనత్‌నగర్‌లో కొన్నిభాగాన్ని allot చేయించుకొన్నాము. రేపు ఏప్రిల్, మే నెలల్లో తప్పకుండా విజయవాడ, విశాఖపట్టణాలలో ఒకొక్కటిలో ఉన్న భవనాలు ప్రారంభోత్సవం చేయడానికి సిద్ధంగా ఉన్నాయి. Industrial Estates కు సంబంధించినకార్యక్రమం మనం అనుకొన్నట్లుగానే చాలా వేగవంతగా జరుగుతోంది. మొదట ఖరీదుకి రు. 10 లక్షలు కేటాయించాము. ఈ సంవత్సరంలో ఖర్చుచేసిన రు. 28 లక్షలను మించిపోయి [illegible]

ఈ Industrial Estates పైన మనం ఖర్చు పెట్టుకోగలిగాము. అయిదు Industrial Estates ను కేటాయిస్తే ఆరు సాధించుకో గలిగాము. మిగతా పరిశ్రమలలో Small Scale Industries కార్యక్రమం క్రింద 1958-59 లో 37 స్కీములు అమలు జరపడానికి పథకాలు వేసికొన్నాము. వీటికొరకు పోయిన బడ్జెటులో రు. 57,48,000 లు మనం కేటాయించుకొంటే, 1959 జనవరి నాటికి రు 24,17,419 లు మనం ఖర్చు చేసుకోగలిగాము. కేటాయింప బడే డబ్బు, ఖర్చు జరుగుతున్న progress చూసుకుంటే మనం పరిశ్రమల విషయంలో ముందుకు పోతున్నామని చెప్పక తప్పదు భవనాల నిర్మాణం కొంత ఆలస్యంగా జరుగుతున్న కారణంచేత మిగిలిన కార్యక్రమాలు మనం ఆశించినంత త్వరగా అమలు జరగడానికి వీలులేకుండాపోతోంది.

Handicrafts కు పోయిన బడ్జెటులో రు. 4,50,000 లు కేటాయిస్తే 1959 ఆఖరువరకు రు. 2,18,807 లను మనం ఖర్చుపెట్టుకోగలిగాము. Sericulture నకు రు. 5 లక్షలు కేటాయిస్తే 1959 జనవరి ఆఖరువరకూ రు. 2,21,114 లు ఖర్చుపెట్టుకోగలిగాము. కాయిర్ ఇండస్ట్రీకి 1957-58 బడ్జెటులో రు 1,50,000 లు కేటాయించగా రు. 21,080 లను ఖర్చు పెట్టుకోగలిగాము, అందుచేత పోయిన బడ్జెటు అంచనాలకు, జనవరి నెలాఖరువరకు జరిగిన ఖర్చును చూస్తే మన progress ఈ Development of Village and Small Scale Industries లో చాల చక్కగానే ఉన్నదని చెప్పుకోవడం తొందరపాటు పనీ కాదు. నేను మొట్టమొదట చెప్పినట్లుగా ఈ కార్యక్రమాలకు ప్రజల సహకారం చాల అవసరం. ప్రభుత్వం చేసే కార్యక్రమాలతో ఈ Small Scale and Cottage Industries ను వీరకంగా అభివృద్ధిపరచడానికి అవకాశం ఉంటుందో పరిశీలన చేసి ప్రజలలో ఉత్సాహాన్ని కలిగించడానికి demonstrative units ను కాని Training Centres ను కాని ముఖ్యంగా ఏర్పాటుచేస్తున్నాము. ఇప్పుడు రాష్ట్రంలో ఉన్న Cottage & Small Scale Industries కు సంబంధించిన కార్యక్రమాలన్నిటినీ ప్రభుత్వం తీసుకొనే విధానం లేదు. ప్రజలు వీటివల్ల వారి ఆర్థిక విధానాన్ని చక్కబరచుకోవడానికి చాల అవకాశాలు ఉన్నాయనే వాతావరణాన్ని సృష్టించడానికి, వారికి కావలసిన training పరిశ్రమలలో కల్పించడానికి, ఇప్పుడు ఈ కార్యక్రమం నిర్వహించబడుతోంది. అందువల్ల ప్రజలు సహకరించితే, ముందుకువచ్చి ఈ పరిశ్రమలను వారికి చాల ఉపయోగకరంగా చేజెట్టుకొన్నట్లయితే, ప్రభుత్వం [illegible] ముందుగానే ప్రోత్సహించి చేస్తుంది. దానికి State Industries Act ఉన్నది. ఆంధ్ర ప్రాంతానికి Andhra Act ఉన్నది. హైదరాబాద్ ప్రాంతానికి Hyderabad

Act ఒకటి ఉంది. 1958-59 వ సంవత్సరానికి ఈ రెండు Acts క్రింద రు 14 లక్షలు, ప్రైవేట్ వ్యక్తులు వచ్చి చిన్న పరిశ్రమలకు అప్పు అడిగితే ఇవ్వడానికి, కేటాయించాము. 1959 జనవరి అంతానికి రు 10 లక్షలు distribute చేయడం అయింది. అందువల్ల ఈ చిన్న చిన్న గ్రామీణ, కుటీర పరిశ్రమల వ్యవహారంలో మనం ఈ రకమైన దృక్పథాన్ని...

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి): రు 16 లక్షలు ఖర్చు పెట్టామని చెబుతున్నారు, ఇంతవరకు draw చేయడానికి కావలసిన enabling orders రాలేదు. అవి అట్లాగే మిగిలిపోకుండా చూడాలని చెబుతున్నాను. ఆ విషయంకూడా explain చేస్తే బాగుంటుంది. గత సంవత్సరంకూడ అట్లాగే పోయింది. ఈ సంవత్సరం ఇంతవరకు draw చేయలేదు.

శ్రీ ఎ. భగవంతరావు: గౌరవసభ్యులు చెబుతున్నది Khadi Board. అది కుటీరపరిశ్రమలకు సంబంధించినది. నేను చెప్పేది అదికాదు. State Aid to Industries Act క్రింద ఇచ్చినఅప్పులకు సంబంధించిన విషయాలనుగురించి నేను చెబుతున్నాను. మన రాష్ట్రంలో చిన్నపరిశ్రమలకు సంబంధించిన విధానాన్ని ఈ రీతిగాఅభివృద్ధి చేసుకోవడానికి చేస్తున్న కార్యకలాపాలకు అన్ని పార్టీలకు సంబంధించిన వ్యక్తులు సహకారంచేయాలి. ఈ చిన్నపరిశ్రమల అభివృద్ధికోసం; వీటిలోఉత్పత్తి అయ్యే వస్తుసామాగ్రిని ప్రజలుకొని, తద్వారా ఆవృత్తులలోని వారిని, వారి జీవిత విధానాలను సరిదిద్దడానికి అవకాశం కలిపించే వాతావరణాన్ని సృష్టించడానికి ప్రయత్నంచేయకపోతే, ఈ పరిశ్రమలు ఇప్పుడు ఉన్నస్థాయిలోనే ఉంటాయనే విషయం అందరికీ తెలిసినదే. కాబట్టి దీనికి కావలసిన వాతావరణాన్ని; దీనికి కావలసిన సాధన సంపత్తిని కలుగచేయడానికి అన్ని పార్టీలవారూ సహకరిస్తారని నేను ఆశిస్తున్నాను. ఈ పరిశ్రమల నిర్వహణకు కావలసిన సహకారాన్ని తీసుకోవడానికి మేము సిద్ధంగాఉన్నాము. చిన్న, చిన్న పరిశ్రమలకు సంబంధించినంతవరకు, వీటిని ఏ విధంగా అభివృద్ధి చేయాలనేదానిని పరిశీలించటానికి ఒక సలహాసంఘాన్ని అంధ్రప్రభుత్వం ద్వారా ఏర్పాటుచేశాము. అందులో కలకత్తాలో ఉన్న "కాంప్‌సల్ జనరల్ ఆఫ్ జపాన్" ను కూడ మాకు సలహా ఇచ్చేందుకు Member గా వేశాము. Japan model గా Small Scale Industries ను ఏ రకంగా అభివృద్ధిచేయడానికి అవకాశం ఉన్నదో తెలుసుకోవడానికి, మన Small Scale Industries యొక్క అభివృద్ధిలో ఆయన యొక్క అనుభవాన్ని, సలహాను పొందడానికి వీలుగా ఉన్నది.

Handicrafts ను గురించి మనకు సలహా ఇవ్వడానికి ఒక Advisory Board ను వేశాము. Handicrafts ను గురించి survey చేసి, వాటిని

ఏ రకంగా అభివృద్ధిచేయడానికి అవకాశం ఉన్నదో చెప్పడానికి కూడ ముగ్గురు అనధికార సభ్యులతో ఒక కమిటీని మొన్ననే వేయడం జరిగింది. అట్లాగే Hondloom Advisory Board ను ఒక దానిని ఏర్పాటు చేశాము. Handloom Board కు సంబంధించినంతవరకు ఏమీ చెప్పవలసిన పనిలేదు. అన్ని రకాల కార్యక్రమాలు సక్రమంగా జరిగిపోతున్నాయనే చెప్పుకోవచ్చు. ఆంధ్ర రాష్ట్రానికి సంబంధించినంతవరకు Handloom పరిశ్రమను మన State లో ఏ రకంగా అభివృద్ధి చేసుకోవడానికి అవకాశం ఉన్నదనే విషయాన్ని మాటి మాటికి, ఋణఋణానికీ కూడ చేనేత పారిశ్రామికుల సమస్యలను చూసేవారి యొక్క సలహా, సంప్రదింపుల పైననే; వారు చేసే నిర్ణయాలపైననే రాష్ట్ర ప్రభుత్వ విధానాలను కూడ రూపొందించి, తయారుచేస్తున్నామనే విషయం సభ్యులందరికీ తెలియచేస్తున్నాను.

ఎప్పటికప్పుడు, ఏ ఋణానికి ఆ ఋణము, ఎంత రిబేటు ఇవ్వాలి? ఏ విధంగా ఇవ్వాలి? అనే విషయాలు అన్ని చేనేత ప్రతినిధులతో సంప్రదిస్తూనే, చేస్తూవున్నాము. అంతేగాక చిరెలు, ధోవతులు చేనేత పరిశ్రమకు కేటాయించకపోయినట్లైతే ఆ పరిశ్రమ జీవించలేదన్న సూత్రాన్ని ఈ ప్రభుత్వం ఒప్పుకొని, ఆ విధంగా కేంద్రప్రభుత్వానికి వ్రాసిన సంగతి సభ్యులందరికి తెలిసిన విషయమే! ఈ సంవత్సరంలో 67 లక్షలు కేటాయించి, ఆ ధనానికి సరిపడు స్కీములను తయారు చేసుకొని, 31-3-59 తేదీలోగా ఆ ధనాన్నంతా ఖర్చుచేసుకొనుటకు సిద్ధంగా ఉన్నాము. అందులో ఒక్క దమ్మిడీకూడ మిగలదని మనవి చేస్తున్నాను. హోండ్‌లూమ్ ఇండస్ట్రీకి సంబంధించినంతవరకు ఒక కేలండరు ప్లాంటును, ఒక రిసెర్చి ఇన్‌స్టిట్యూట్‌ను మంగళగిరిలో స్థాపించడానికి సిద్ధంగా ఉన్నాము. అలాగే ఒక Textile Industry కావాలని చేనేత పారిశ్రామిక ప్రతినిధులు రిప్రజెంటు చేశారు. దానిని కూడ మన స్కీములో పెట్టవలసిన అగత్యం ఉన్నదని ప్రభుత్వం గ్రహించినది. దాని విషయమై ఆలోచించబడుతున్నదని మనవిచేస్తున్నాను. ఈ పరిశ్రమల నిర్వహణ కార్యక్రమాలు చక్కగా సాగిపోతున్నవి.

కొంతమంది గౌరవసభ్యులు కోఆపరేటివ్ సొసైటీలలో డబ్బు దుర్వినియోగం అవుతున్నదని చెప్పారు. ఆ విషయం ప్రభుత్వానికి తెలుసు. దాని గురించి ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకొంటూ ఉన్నది. దాని ఇప్పటికంటే జాగ్రత్తగా పనిచేస్తానని మాత్రం ఇస్తున్నాను. మీరు ఈ కోఆపరేటివ్స్ గురించి చెప్పేముందు, మార్కెట్టు చెప్పుల్ని మనం [illegible] ఉన్నది. కోఆపరేటివ్స్‌లోను, చిన్న చిన్న పరిశ్రమలలోను తయారయ్యే వస్తువులను మనం మార్కెట్టు చూపవలసియున్నది. ఈ చిన్న చిన్న పరిశ్రమలలో తయారయ్యే

వస్తువులకు మనం మార్కెట్టు చూపనంతకాలం, ఈ పరిశ్రమలను నిర్వహించటలో కొన్ని కష్టాలను ఎదుర్కోవలసి ఉంటుంది. ఆ మార్కెట్టు సౌకర్యం కోసం మనం అందరము, కలసి పనిచేయాలి. అందరి కృషి ఈ విషయంలో అవసరమని మనవిచేస్తూ, ఈ పరిశ్రమల నిర్వహణలో తగు సలహాలు యివ్వవలసినదిగా సభ్యులను కోరుతున్నాను. ఈ Cottage Industries కు మార్చేసే పరిశ్రమ మాదిరిగానే, ప్రత్యేకంగా ఒక అడిషనల్ డైరక్టరును వేసి దాని అభివృద్ధికి పాటుపడవలెనని ప్రభుత్వం ఆలోచనలో ఉన్నది. ఆ విధంగా ఏర్పాటు చేసి యీ పరిశ్రమల అభివృద్ధికి తోడ్పడవలెనని ప్రభుత్వ ఉద్దేశం. మిత్రులు ఇంకా దీనిపై సలహాలు ఇచ్చినట్లయితే, అందులో ప్రత్యేకంగా సమాధానం చెప్పవలసిన వాటికి ముఖ్యమంత్రిగారు సమాధానం ఇస్తారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : పైములోపల ఈ మొత్తము disburse అయ్యేటట్లు చూస్తారా ?

శ్రీ ఎ. భగవంతరావు : తప్పకుండా అవుతుంది. అయ్యేటట్లు చూస్తాము.

*శ్రీ యం. రాజేశ్వరరావు : అధ్యక్షా, నేను చర్మ పరిశ్రమ గురించి ఒకటి రెండు విషయాలు మనవిచేయాలని అనుకొన్నాను. ఈ పరిశ్రమ గురించి చాల తక్కువమంది చెప్పారు. ఈ పరిశ్రమ గురించి మాట్లాడే ముందు కొన్ని విషయాలను చెప్పదలచుకున్నాను. మనదేశంలో సుమారు 80 మంది వ్యవసాయంమీద ఆధారపడిఉన్నారు. ఇందులో చాలమంది భూమి లేకుండా వ్యవసాయ కూలీలుగా మాత్రమే ఉంటున్నారు. వారికి తగినన్ని జీవనాధారాలు లేవు. సంవత్సరంలో ఎక్కువకాలం, వారిలో నిరుద్యోగాన్ని మనం చూస్తున్నదే. అంతేకాకుండా చదువుకొన్న వారిలో కూడ నిరుద్యోగం ఎక్కువై, ఏ విధంగా ఉద్యోగాలకొరకు తహతహలాడుతున్నది మనకు తెలుసు. ఈ విషయాలు అన్నింటిని విచారించినతరువాతే, ద్వితీయప్రణాళికా లక్ష్యాలను, మనం రూపొందించుకొన్నాము. అందులో లక్ష్యాలకు మనం ప్రాధాన్యంయివ్వాలి. మొదటి ప్రణాళికలో వ్యవసాయానికి ప్రాధాన్యత యిచ్చాము. ఈ రెండవ ప్రణాళికలో వ్యవసాయంతోపాటు, పరిశ్రమలకు కూడ ప్రాధాన్యత యివ్వడం జరిగినది. ఈ రెండవ ప్రణాళికలో పబ్లిక్ రంగంలో 4800 కోట్ల రూపాయలను, ఖర్చుపెట్టుటకు నిశ్చయించుకొన్నప్పుడు, దామాషా ప్రకారం మన రాష్ట్రానికి 400 కోట్ల రూపాయలు రావలసిఉండగా 175 కోట్ల రూపాయలు మాత్రమే వచ్చినవి. అలాగే ప్రైవేటు రంగంలో కూడ 2,800 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టాలని అనుకొన్నప్పుడు, దామాషా ప్రకారం మనకు 200 కోట్ల రూపాయలు రావలసిఉండగా, మనకు వర్షాలు, కోటీశ్వర్లు లేరనే ఉద్దేశంతో, 80, 40 కోట్లకంటే ఎక్కువ

ఖర్చు పెట్టకుండా, మిగిలినది ఏ బొంబాయిలోనో ఖర్చు పెట్టే అవకాశం కూడ లేకపోలేదు. ఇది మన రాష్ట్రానికి దురదృష్టమని చెప్పకతప్పదు. ఇందుకు ఎవరు బాధ్యులు అయినప్పటికి మనం విచారించక తప్పదు. ఇటువంటి పరిస్థితులలో మన ప్రభుత్వం, ద్వితీయ ప్రణాళికా లక్ష్యాలను దృష్టిలో పెట్టుకొని, నిరుద్యోగ నివారణకు అనుగుణంగా, మనం పరిశ్రమలను ఏ విధంగా అభివృద్ధి చేసుకోవాలి అన్న విషయాన్ని విచారించకపోవుట నిజంగా విచారకరంగా ఉన్నది. ద్వితీయ ప్రణాళికలో మన ప్లాను ఖర్చులో ఈ పరిశ్రమలకొరకు 7½% మాత్రమే ఖర్చు అవుతున్నదని తెలుసుకున్నప్పుడు, మనం పారిశ్రామికంగా ఎంత వెనుకబడి ఉన్నామో అర్థమవుతుంది. అందుచేత పంచవర్ష ప్రణాళికా సూత్రాలను దృష్టిలో పెట్టుకొని వాటిని అమలు పరచుటకు ప్రయత్నం చేయాలని మనవిచేస్తున్నాను. మదరాసులో చూచినట్లయితే రెండు ముఖ్యమైన ప్రాజెక్టులు ఉన్నవి. పెరంబూరు, నైవేలిప్రాజెక్టులు చాలా ముఖ్యమైనవి. దాదాపు 30 వేలమంది కార్మికులు అందులో పనిచేస్తున్నప్పుడు ఆ పరిశ్రమలను చూస్తుంటే నిజంగా సంతోషంగా ఉంటుంది. అలాగే బీహారులో ఉక్కు ఫ్యాక్టరీలు ఉన్నాయి. ఈ రాష్ట్రంలో కూడ పరిశ్రమల అభివృద్ధికి, కేంద్రప్రభుత్వంవై ఒత్తిడి తీసుకొని వచ్చుటకుబదులుగా, ఈ రాష్ట్రప్రభుత్వం ఉన్నదానితో సంతృప్తిపడి ఊరుకోవడం జరుగుతున్నది. పారిశ్రామిక అభివృద్ధి ప్రధానలక్షణంగా పెట్టుకొని పనిచేయాలని ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. అసలు ఇంతవరకు ఈ చర్మ పరిశ్రమ గురించి, మంత్రిగారిదృష్టికి వచ్చినట్లుగా కనపడడంలేదు. అదృష్టవశాత్తు బోర్డుసభ్యం కొంత ఈపరిశ్రమకు లభిస్తోంది. ఈనాడు దేశంలో ఉన్న కుటీర పరిశ్రమలలో ఈ చర్మ పరిశ్రమ మూడవ స్థానాన్ని ఆక్రమిస్తున్నదన్న సంగతి అందరికి తెలిసినదే. దాదాపు 28 కోట్ల రూపాయలు foreign exchange వస్తున్న పరిశ్రమవల్ల, రెండు మూడు సంవత్సరాలనుంచి ఎంతో తగ్గిపోయినది. మన రాష్ట్రంనుంచి జరుగుతున్న చర్మము ఎగుమతులు తగ్గిపోతున్నాయి. దీనిని పరిశీలించడానికి ప్రయత్నించాలని కోరుతున్నాను.

చేనేత పరిశ్రమకు ప్రభుత్వం చేస్తున్న సహాయం నిజంగా ప్రశంసించదగినదే. ఈనాడు చేనేత పారిశ్రామికుల తరువాత, దాదాపు రెండు లక్షలమంది ఆధారపడిన పరిశ్రమ, చర్మ పరిశ్రమ. అందుచేత ఈ పరిశ్రమను పైకితీసుకు వచ్చుటకు ప్రభుత్వం శ్రద్ధవహించాలని కోరుతున్నాను. [illegible] సహాయం [illegible] ప్రభుత్వ సహాయం కూడ అన్నివిధాలు [illegible] token grant [illegible] ప్రత్యేక సహాయం [illegible] ఎంతోమంది

రూపులుగా పనిచేయుట జరుగుతున్నది. ఈ విషయం ప్రభుత్వ దృష్టిగిమ్మోన్ పర్యాయములు తీవడం జరిగినది. ఇది చాల లాభకరమైన పరిశ్రమ. సిమ్పాథిక దృష్టితో పరిశీలించి, ఈ పరిశ్రమ అభివృద్ధికి పూనుకొని, ఈ చర్మ ఎగుమతులకు వృత్తికల్పించుటలో ప్రభుత్వం సహాయపడవలెనని కోరుచున్నాను. మూడు సంవత్సరాలక్రిందట ఏలూరులో కేనింగు సెంటరు పెట్టాలని బడ్జెట్టులో ప్రొవిజను చూపించడం జరిగినది. కాని ఇంతవరకు దాని ప్లానుకూడ తయారు కాలేదు. ఒక మోడల్ ట్రయినింగు సెంటరుపెట్టి, అందులో పనిచేస్తున్న ఫోర్మన్ వగైరాలకు జీతాలుమాత్రం యిస్తున్నారు. వారిని పోషించుట జరుగుతున్నది. కాని, దానియొక్క ప్లానులు యింతవరకు తయారు కాలేదు. అందుచేత భూదికమిషన్‌చేసే సహాయం అటుంచి, ముఖ్యమైనపట్టణాలలో లక్షో రెండు లక్షలో పెట్టి కేనింగు పరిశ్రమాభివృద్ధికి తోడ్పడుట అవసరం. దీనివల్ల మంచిలాభం చేకూరుటే గాక, చాలమందికి ఉద్యోగాలు కల్పించే అవకాశం ఉంటుందని మనవిచేస్తున్నాను.

కుటీరపరిశ్రమలను అభివృద్ధిపరచవలెనంటే మన మానసికతత్వంలోనే మార్పురావలెనని మంత్రిగారు అన్నారు. వాటిలో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. అయితే ప్రభుత్వమునకు కూడ మనదేశములో తయారవుతున్న వస్తువులను కొనవలెననే మానసికతత్వ ముండాలి. చర్మకారులు చిన్నచిన్న సంఘాలుగా ఏర్పడి పాదరక్షలు మొదలైన goods తయారుచేస్తున్నారు. అయితే బాటా, ఫ్లెక్స్‌వంటి పెద్దకంపెనీలు ఎక్కువ పెట్టుబడిపెట్టి తక్కువ ధరలకు అమ్మడంవల్ల పోటీచేసే తావాతు చర్మకారులకు లేకుండాపోయింది. ఇదివరకు ఆంధ్రరాష్ట్రంలో పోలీసులకు బూట్లు మొదలైనవి చర్మకారులవద్ద కొనుటకు ఒక proposal ఉండేది. ఇప్పుడు ఇంకా ఎక్కువసరుకు కావలసి ఉంటుంది. చాదాపు రు. 4 లక్షలు ఖరీదుచేసే సరుకు, ప్రభుత్వంవారు చర్మకారులవద్దనుంచి కొనే అవకాశ ముంటుంది. చేసేతవారివలె మేము rebate కోరడంలేదు. కనీసం Police Department కు చెందిన order ను చర్మకారులకు ఇచ్చినట్లయితే ప్రతిపట్టణములోను కనీసము నూరుమంది ప్రతకడానికి ఆస్కారముంటుందని మనవిచేస్తున్నాను.

ఖాదీబోర్డువారు Co-operative Societies కు మాత్రమే సహాయము చేస్తామని అన్నారు. మేము మొదటనే Co-operatives గా [illegible] కొన్నాము. చర్మకార సంఘాలన్నీ Industries Department [illegible] ఉన్నవి. ఈనాడు Industries Department [illegible] management ఉంటే Co-operative Department [illegible] management [illegible] నయము [illegible] ఉన్నది. ఇందుకు ఒక ఉదాహారణ [illegible]

రముల క్రిందట ఒకభవనం కట్టమన్నారు. డిసెంబర్ నెలలో building కట్టడానికి ప్రారంభించారు. లెక్కలలో 4 రూపాయల బొరపాటు వచ్చినదన్న కారణంచేత ఈనాటికీ bill pass చేయరు, డబ్బు ఇవ్వరు. Building అలాగే ఉన్నది, ఎప్పుడు పూర్తిఅవుతుందో తెలియదు. అక్రమం జరిగితే చర్యతీసుకోవలసినదే, Board of Directors ను తీసివేయవలసినదే. Supervisors, Assistant Engineers ఈ building ను వెంటనే పూర్తిచేసేట్లు చేయగోరుతాను. మాకు co-operatives అవసరంలేదని, ఖాదీబోర్డువారు ఇచ్చే డబ్బు కూడా ప్రభుత్వమే తీసుకొని చర్మకారులకు సహాయంచేయవలెనని కోరుతున్నాను. చర్మకారక పరిశ్రమకు ఖాదీబోర్డువారు కొంతడబ్బు ఇస్తారు. ఆ డబ్బుకు రాష్ట్రప్రభుత్వంకూడా మరికొంత మొత్తం చేర్చి చర్మకారులకు పెచ్చు సహాయం అందునట్లు చేయవలసి ఉన్నది. State aid to Industries అనే దానిక్రింద దాదాపు రు. 18 లక్షలు loans ఇచ్చామని చెప్పారు. అయితే చర్మకారులు వేదవారగుటచే హామీలేదని వారికి అప్పులు ఇవ్వడంలేదు. రు. 18 లక్షలలో రు. 18 వేలైనను వారికి ఈయలేదని చెబుతున్నాను. పక్షపాతంతో ఈ విధముగా చేశారని నేననను గాని, నిర్లక్ష్యం చేశారని మాత్రం మనవిచేస్తున్నాను.

ఖాదీ బోర్డువారు ఇచ్చే డబ్బుతో జిల్లా కొక Tanning Centre ను ప్రభుత్వము గాని లేదా co-operative basis మీద గాని ఏర్పాటుచేస్తే ఈ పరిశ్రమ అభివృద్ధిచెందుతుందని మనవిచేస్తున్నాను. హైదరాబాదులో ఒక Central Depot పెట్టాలనుకుంటున్నామని, ఆంధ్రాలోని కొందరు విద్యార్థులకు training ఇద్దామనుకుంటున్నాము. ఖాదీ బోర్డువారిచ్చే సహాయం చర్మకారులకు అందేటట్లు చేయవలెనని, ఈ విషయముల నన్నింటిని ఆలోచించి ఈ పరిశ్రమను ప్రోత్సహించవలెనని కోరుతున్నాను.

*శ్రీ వి.వి. గిరి (తాత్కాలికసభాధ్యక్షులు): అధ్యక్షా, మంత్రిగారు ప్రవేశపెట్టిన పద్దును నేను సంపూర్ణముగా బలపరుస్తున్నాను. కుటీర పరిశ్రమల పట్ల శ్రద్ధచూపుతున్నందుకు వారిని అభినందిస్తున్నాను. ఈనాడు ఖద్దరు కట్టుకుంటేనేగాని కాంగ్రెస్ సభ్యత్వము రాదేమోనని అభిప్రాయముతో కొందరు ఖద్దరు కట్టుకొంటున్నారు, మరికొందరు ఖద్దరు కట్టుకొంటేనే ఓట్లు వస్తుందేమోననే భయముతో ఖద్దరు [illegible] వస్తున్నారు. [illegible] చిన్న వరిశ్రమలు [illegible] కొంత అర్థం [illegible]

Planning Committees లో, గ్రామాలలో కుటీర పరిశ్రమలను అభివృద్ధి పరచాలని చెప్పేవారు, కోఆపరేటివ్ సంఘాలను ఏర్పాటుచేయడం ద్వారా గ్రామములలోని కార్మికులకు వృత్తులను కలుగజేయాలని చెప్పేవారు టసూర్ రుస్తులతో neck ties తో గ్రామాలకు వస్తుంటే ఈ విధానాలను ఎలా సమన్వయం చేయవలెనో బోధపడడం లేదు.

మిత్రులు శ్రీ రాజేశ్వరరావుగారు చెప్పినట్లు నూలు, తోలు, రెండూ జేశానికి ఎంతో అవసరం. ఈ వృత్తులలో చిరకాలంనుంచి హరిజనులు ఉన్నారు. స్వతంత్రంగా ఏ ఇతర వృత్తి చేసుకోనే హక్కులేనివాళ్ళం అవడంచేత మామూలుగా ఊర్పులకాలంలో, కోతలకాలంలో మా అవసరం ఉంటుంది కనుక మమ్ములను అందు కుపయోగించుకోవడంతో మా నూలు తోలు వృత్తులు మూల పడ్డాయి. మాలనూలు మాయలేని నూలు అని ప్రసిద్ధి. ఈనాడు ఒంగోలుజిల్లాంత ములో 40 Co-operative Societies ప్రత్యేకంగా హరిజనులవి. అవి function చేయడంలేదని దుర్బుద్ధితో వాటిని రద్దుచేసిన సంటనలు ఉన్నాయని మనవి చేస్తున్నాను. పొందూరులో గాని, కోయలకుంట్లలో గాని హరిజనులు ఇప్పటికీ కూడా చాలా సన్ననూలు తయారుచేస్తున్నారు. మగ్గములమీద చొక్కాలు తయారుచేసేవారు గుంటూరుజిల్లాలోఉన్నారు. Handloom Cloth విమి త్తం ఇంత డబ్బు ఖర్చుచేస్తున్నారు కాని ఇంతవరకు హరిజన కాస్టైటీకు మేము సహాయ మేమిటని అడుగుతున్నాను. Handloom Board లో ఒక హరిజన సభ్యుణ్ణి వేయవలెనని అసెంబ్లీలో పద్యాలు చదువవలసివచ్చింది. రెండు సంవత్స రాలు ఆంధ్రదేశంలోని ప్రతి జిల్లాలోని, ప్రతి గ్రామము తిరిగి ఫీల్డ్ వర్క్ రూపాయలవరకు ఖర్చు చేసి హరిజనులవద్ద 60 వేల మగ్గాలున్నట్లు ప్రభుత్వానికి లెక్కలు submit చేశాను. All India Handloom Board వారు గుంటూరు వచ్చినపుడు వారిని కలుసుకొని ఈ statistics వారికి ఇచ్చాను. వడ్డించేవాడు మనవాడై నా, మంచి భోజనము ఉన్నా, వడ్డన సరిగా జరగడంలేదు. దీని విషయంలో తగినంత శ్రద్ధతీసుకోవవలెనని మనవిచేస్తూన్నాను. చేనేతవస్త్ర పరిశ్రమను ప్రోత్సాహముకలుగవలెనంటే, handloom నస్తాళ్ళు, వాటిని [illegible] తమ శాఖలలో వాడవలసిఉంటుంది. [illegible] ప్రభుత్వోద్యోగస్థులు కూడా ఈ వస్త్రాలను కొనుక్కోవడానికి [illegible] శ్రీ రాజేశ్వరరావుగారి [illegible] permit [illegible] ప్రయత్నం చేస్తున్నారు. [illegible] వృత్తి కలిగించలేము. [illegible] అన్నారు.

స్థలు కొనివాటిలోనుంచి కాస్టిన్ ఆఫ్ ఎ మయోపతీ మందును తయారు చేస్తున్నారు. ఈ ముపినిగింజలను మానిక రు. 0-0-6, 0-1-0 మనము అమ్ముతుంటే ఆ దేశస్థులు ఒక గింజనుంచే వందరూపాయలు విలువచేసే మందును అమ్ముతున్నారు. తంగేడుచక్క, గారకాయ, సునాముఖి మొదలైనవి యెన్నిటినో మనము సరిగా ఉపయోగించుకోలేకపోతున్నాము.

తంగేడుచెక్క, పీచు గారకాయవంటివన్నీ అరణ్యములో దొరికేటటువంటివి. ఇక, సునాముఖి పర్వాటకము మొదలైన అనేక వస్తువులు ఉన్నాయి. ఇవన్నీ ఇంగ్లండువాళ్ళు తీసుకుపోతున్నారు. మనము జాలఫ్ అనేటటువంటి పదార్థాన్ని వాడుతున్నాము, జాలఫ్ అంటే ఏమిటీ? తెల్లతెగడ. అదే విధంగా pepperment అంటే మిరియాలు, జింజర్ అంటే అల్లము— ఇటువంటివన్నీ ఎక్కువ అభివృద్ధిచేసి విదేశాలకు పంపించినట్లయితే, ఎక్కువ sterlings సంపాదించుకోవచ్చు. వాటిద్వారా మన భారీ పరిశ్రమలకు కావలసినటువంటి యంత్రాంగాన్ని మనదేశంలో దింపుకోడానికి మనకు అవకాశం ఉంటుందని తమకు మనవి చేస్తున్నాను.

ఇక, ముఖ్యంగా sea coast మనకు చాలా ఎక్కువగా ఉన్నది. sea coast లో fisheries ఉన్నవి. ఈ fisheries విషయంలో చాల అన్యాయాలు జరుగుతున్నవి. చెరువులన్నీ పంచాయతీలకే ఇచ్చివేయాలనే అంటున్నారు. అనాదిగా చేపలే వృత్తిగా పెట్టుకొన్నటువంటి fishermen societies ఇవ్వాళ్ళ [illegible] నష్టపోతున్నారు. ఎగుమతుల్లో ఉద్యోగస్థుల ద్వారా ఎక్కువ fishes మీ [illegible] tanning కూడా చేయవచ్చు. తమరు వాటిలోనుండి oil కూడా తీయవచ్చు. వీటిని విదేశాలకు ఎగుమతి చేయటానికి వీలు ఉంటుంది. కనుక [illegible] తీసుకొన్నారు అని చెప్పారని నేను మనవి చేస్తున్నాను.

[illegible] గారు అంటున్నారు, [illegible] Planning Commission లో [illegible] ఎక్కువ డబ్బు మనకు కేటాయించేటట్లు చేస్తే, ఫిష్షరీస్ డిపార్టుమెంటు కోసం ఒక రూపాయలు ఖర్చుపెట్టినా 10 అణాలయినా రాబట్టుకోవచ్చు. [illegible]

అవసరమైనన్ని రోజులు చర్చించి, తద్వారా ఎక్కువగా వీసుగొని వచ్చిన్ట్లయితేమన ఆంధ్రరాష్ట్రాన్ని అభివృద్ధిచేసుకోడానికి అవకాశం ఉంటుందని నేను మనవిచేస్తున్నాను.

వా నియోజకవర్గములో ద్వారకాతిరుమల అనేటటువంటి గ్రామము ఉన్నది. అక్కడ సుద్దగనులు ఉన్నవి. దానిని Chinaclay అని అంటారు. ఇప్పుడు భీమడోలులో రెండు మూడు పింగాణి సరుకులుచేసే institutions ఉన్నాయి. ఈ సుద్దనుండి కూడ అటువంటి వస్తువులు తయారుచేయవచ్చును. భీమడోలులో ఉన్న institutions నుంచి ఎప్పుడు సుద్దకు తయారైతే అప్పుడు లారీలమీద తీసుకొని వెళ్ళుతున్నారు. అయితే లొగ్గు సక్రమంగా supply లేకపోతే పనిజరుగదు. కనుక దాని quota allot చేసేటప్పుడు, చిన్న పరిశ్రమలను అభివృద్ధిచేయాలనే సద్భావంతో వారికి కావలసినంత సహాయం గమక మనము ఇచ్చినట్లయితే, అటువంటి చిన్న పరిశ్రమలను అభివృద్ధి చేయడానికి అవకాశముంటుందని మనవిచేస్తున్నాను. తరువాత బెజవాడలో అగ్గిపెట్టెల factory పెట్టాము. అది కొంత వ్యయంతో జరిగినది. ఈ మధ్యన ఆ factory మూసివేసేటటువంటి పరిస్థితివచ్చింది అక్కడ administration లో ఉండేటటువంటి లోపం వలన, Executive Officers మధ్యన ఉన్నటువంటి ఒక చిన్న తగాదా కారణంగా ఆ factory ని పూర్తిగా మూసివేశారు. ఆ విధంగా చిన్నచిన్న factories ను మూసివేసినప్పుడు, ప్రజలలో చాలా discouragement వస్తుంది. Starting లోనే అటువంటిది జరిగినట్లయితే, ఇక వాటికి encouragement ఉండదు. ఇది ముఖ్యంగా స్త్రీలకు, వీరుఏర్పరిచినటువంటి విషయం. స్త్రీలు చాలామంది ఈవేళ విధులలో, తిరిగే పరిస్థితులలో ఉన్నారు. కనుక ఈ విషయాన్ని శ్రద్ధగా ఆలోచించి త్వరగా పరిష్కరించవలసిందని మనవిచేస్తున్నాను. ఇప్పుడు Three Men Committee ఏదో వేశారు. అందుకు అభివందనలు. Three Men Committee నే కాదు, Four Men Committee వేసినా, ఆ కమిటీవారు ఇటువంటి వృత్తులలో interest ఉన్న వారిని పిలిపించి వారి దగ్గరనుంచి suggestions తీసుకోవడం అవసరమని మనవిచేస్తున్నాను. ఇటువంటి Small Scale Advisory Boards ఉన్నందుకు సంతోషము. కాని ఈ Boards లో, ఆయా పరిశ్రమలను practical గా పరిశీలించిన వారిని, technical గా అభిప్రాయాలు చెప్పగలిగిన [illegible] పిలిస్తే బాగా చేయగలిగినవారు. సరిగా వారు యోచించి పరిష్కరించటానికి వీలుంటుంది. [illegible] classes కు చెందిన శాసనసభ్యులుకూడా ఉన్నారు. [illegible] వారిని [illegible] చూచి [illegible] చేసినట్లయితే [illegible] విషయంగా ఆలోచించి [illegible]

వారి co-operation తీసుకొన్నట్లయితే దిగ్విజయంగా ముందుకు వెళ్ళగలుగు తామని మళ్ళీ మళ్ళీ వారిని అభినందిస్తూ, స్పీకరుగారికి వందనములు అర్పిస్తూ విరమిస్తున్నాను.

*శ్రీ రామచంద్రరావు (సుల్తానాబాద్-జనరల్): అధ్యక్షా, ఈ Demand ను నేను బలపరుస్తున్నాను. మన రాష్ట్రము, ఇతర రాష్ట్రములతో పోల్చిచూసుకొంటే, పారిశ్రామిక రంగములో కొంత వెనుకబడి ఉన్నదని నా అభిప్రాయం. ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తదుపరి ఈ ప్రభుత్వము చేసిన కృషి ఫలితంగా ఇప్పుడు పరిశ్రమరంగములో కొంత ముందుకు పోతున్నాము. ముఖ్యంగా మన రాష్ట్రములో ఎరువుల ఫ్యాక్టరీని నిర్మించుటకు సంకల్పించడం ఎంతైనా ప్రశంసనీయమైన విషయము. మనకు ఎరువుల కొరత చాల ఉన్నది. కేంద్రము మనపై కొంత శాతిన్యము వహించినా మన ప్రభుత్వమే 20 కోట్ల రూపాయలు ఖర్చుచేసి మనరాష్ట్రములో ఇంత పెద్ద factory ని నిర్మించుటకు పూనుకోవడం మనవ్యవసాయదారుల అదృష్టం. వెనుకటి హైదరాబాద్ ప్రభుత్వ కాలములో, స్టాటరు అనే వ్యక్తి రామగుండం అనే స్థలాన్ని పారిశ్రామిక రంగముగా ఏర్పరచి, అచ్చట పారిశ్రామికాభివృద్ధికి పరిశోధనలు జరిపి, ఆ రామగుండమును Second Manchester గా చేయాలని ఒక పథకాన్ని నిర్మాణంచేసి ఉండిరి. అప్పుడే ఆ రోజులలోనే దాదాపు నాలుగు వేల ఎకరాల మాగాణిభూమి తీసుకోవడకు సేకరించబడి ఉండెను. దానికి ప్రభుత్వము compensation కూడా ఇవ్వడం జరిగింది. కాని హైదరాబాద్ ప్రభుత్వము లాంయకాలీ ప్రభుత్వము అంతరించి, ఏ పథకమైతే వారు తయారుచేసి ఉండారో అవి అమలుకు రాలేదు. అక్కడ ఒక Thermal Power Scheme మాత్రం నిర్మాణం జరిగింది, ఇంత పెద్ద పెద్దవి ఏవేవో నిర్మించాలని, ఆ ప్రభుత్వము యోచించుచుండెను. [illegible] బట్టలమిల్లు, సిమెంటు factory లు, ఇంకా అనేక factories నిర్మాణంచేయాలని ఆ రోజులలోనే ప్రణాళికలు వేసుకొనుటకు చాలా అనువుగా ఉన్నదని కూడా చెప్పవచ్చును. కనుక ఈ ఎరువుల factory నైనా రామగుండములో ఈ పంచవర్షపరంలో నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాము. ఎందుకంటే రామగుండంలో బాగా తక్కువ ఖర్చుతో ఈ factory నిర్మించడానికి అవకాశమున్నది. విద్యుచ్ఛక్తి సరఫరా [illegible] నిర్మాణం అయినది. [illegible] విద్యుచ్ఛక్తి [illegible] ఉన్నది. అంతేకాక, [illegible] System కూడా [illegible] factory కూడా [illegible]

factory ని అక్కడ నిర్మించినట్లయితే [illegible] ఉపాధి [illegible] తుందని మనవి చేస్తున్నాను.

ఇక రెండవది, bus nationalisation జరిగింది. అది చాలా మంచి పనియుము. అందుకు ప్రభుత్వంవారిని అభినందించడం జరిగింది.

తెలంగాణాలో బస్సులుయిచ్చినవరకే నేమనుకొన్నా అయినవి. కానిపిల్లలకు కొన్ని యిబ్బందులు ఉన్నవి. ప్రయాణంచేయాలంటే బస్సులో పోటు ఏర్పడి కొన్నిసార్లు రోజులకొలది బస్సులను వేచియుండవలసి వస్తుంది. ఉన్న ఎనిమిది కంటె బస్సులలో ఎక్కువ మందిని తీసుకోనే అవకాశం లేదు. పనుల నిమిత్తం గ్రామాలలో కండక్టర్లు దయతలచి అధికంగా ప్రయాణీకులను తీసుకొని వెళ్ళినా, ఆపుడు పోలీసువారివల్లగాని యితర ఉద్యోగులు వచ్చినప్పుడు వారిని తీసుకోనివెళ్లుటలేదు. ఎంతో ఇబ్బందిగా ఉన్నది. ఒకసారి నేను బస్సులో ప్రయాణంచేస్తుంటే [illegible] పిల్లలు తీసుకొని టికెట్ యిచ్చుటకు నిరాకరించారు. చిల్లర లేకపోతే ఎందుకు యివ్వవని అడిగితే విధిలేక యిచ్చారు. లేనిపోతే, నేను ప్రయాణంచేద్దామని బస్సునెక్కి పోతే ఎనిమిది పుర్తి అయినవి. నేను రూపాయి ఇచ్చి కండక్టరు కొంతసుందిని తీసుకుపోవ్వాడేమో! ఇది అనానుకు నేను లక్షలాది టిక్కెట్లు యివ్వాలని కొట్లాడినందువల్ల, నన్ను చూడగానే—వారితో ఏపనిలేదని, మీరందరు ఉండాలని అంటే వారంతా ఆరోజు నుండిపోవలసివచ్చింది. ఇటువంటి కష్టాలు కరీంనగరం జిల్లాలో అన్నిచోట్ల ఉన్నవి. [illegible] దొరకక నల్లగొండ పైన మంది ప్రయాణికులు మిగిలిపోతున్నారు. ప్రభుత్వపు బస్ కార్పొరేషన్ వారికి చెప్పి కరీంనగర్ జిల్లా బస్సు స్థానము గుంటూరులో బస్సులను ఎక్కువ చేయించుటకు ఆదేశము యివ్వవలెనని కోరుతూ [illegible] విరమిస్తున్నాను.

*శ్రీ జి. ఎల్లమందారెడ్డి: అధ్యక్షా, [illegible] మనకు చాలా ముఖ్యమైనవి. మనదేశం ముందుకుపోవాలంటే వాటిని అభివృద్ధిచేయాలని ముఖ్యమంత్రిగారు గాని, ఫినాన్సు మంత్రిగారు గాని చెప్పారు. రోడ్లను నిర్మించే విషయంలో ప్రతిపక్ష సభ్యులకుండే సలహాలలో సహకరించవలసి ఏమీలేదని చెప్పారు. అందులో భేదాభిప్రాయంలేదు. [illegible] capital formation ఏ విధంగా రావాలి? పరిశ్రమలను ఏవిధంగా అభివృద్ధి చేయాలి?—ఆ పద్ధతులలో తీవ్రమైన లోపముంది. ఏ దేశమైనా త్వరగా పారిశ్రామికంగా అభివృద్ధి రావాలంటే దానికి ప్రాథమికంగా భూసంస్కరణలు తెచ్చి ఫ్యూడలిజమును శాసనంచేస్తేనే తప్ప పారిశ్రామికంగా ముందుకు పోలేమనే నగ్నసత్యాన్ని గుర్తిస్తేనే మన్ను, ఈ బిసినెస్‌మాన్ని పరిష్కరించగలమని.

మనకున్న పది రూపాయలు ఎన్నిసార్లు తిరగమరగవేసి లెక్కచూచినా ఏమీ జరగదు. Capital formation ఉత్సాహంగా రావడంలేదని ముఖ్యమంత్రిగారు చెప్పారు. గ్రామాలలో మూటికి 10, 20 వరకు వడ్డీతీసుకొనేవారు పరిశ్రమలలో పెట్టుబడి పెడతారనుకొనుట పొరపాటు. పరిశ్రమల స్థాపనకు ప్రాథమిక చర్యగా భూసంస్కరణలు అమలు జరపాలి. దేశంలో సబ్బులు కొనేవారు లేరని, గుడ్డలు కొనేవారు లేరని అంటున్నారు. ఏ రకంగా కొనగలుగుతారు? మూటికి 70 మంది వ్యవసాయంమీద ఆధారపడేవారి కొనుగోలుశక్తి పెంచితేనే గాని అటువంటి కమోడిటీస్ కొనుక్కోనలేరు. ఈనాడు చేతిపరిశ్రమ సబ్బు (soap) ఫ్యాక్టరీ సబ్బు—అనేది గ్రామప్రజలు ఆలోచించుటలేదు. ఈనాడు కుండలు కాకుండా రాగిపాత్రలు వాడుతున్నవారు. ఎంతమంది గ్రామాలలో ఉన్నారు? పెయ్యికి ఒకరున్నారా? సబ్బులు గ్రామాలలో ఎంతమంది వాడుతున్నారు? ప్రజానీకము యొక్క కొనుగోలుశక్తి పెరగకుండ పరిశ్రమలు అభివృద్ధికావు, మనజాలవు. భూసంస్కరణలు లేకుండ ఈ సమస్య పరిష్కారము కాదు. ఈ రెండు పరిష్కారం కాకుండ ముందుకువోలేము. Capital రాదు. వీటిని ఎంత సత్వరముగా పరిష్కారంచేస్తే అంత సత్వరంగా మనం ముందుకు పోగలము.

ఆంధ్రప్రదేశ్ దురదృష్టము ఏమిటోగాని కేంద్రప్రభుత్వము మనకు కేటాయించిన డబ్బుచూస్తే చాలా చారుణంగా ఉన్నది. దీనిని గురించి ముఖ్యమంత్రిగారు వారి ప్రభుత్వపక్షంలో ఉన్నారు కాబట్టి కొంచెం మెత్తగా చెప్పారుగాని, అది అన్యాయంగా ఉన్నదనే విషయం అందరికి తెలుసు. దేశం ఈ రోజున పారిశ్రామికంగా అభివృద్ధి కావాలని, ముఖ్యంగా భారీపరిశ్రమలలో మొన్ను, ఇనుము సత్వరంగా అభివృద్ధి చేసుకొనవలెనని రెండవ పంచవర్ష ప్రణాళిక ఆశయములలో స్పష్టంగా చెప్పారు. కాని ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రప్రభుత్వం కేటాయించిన మొత్తంచూస్తే పరిశ్రమలకు మొత్తము ప్లానులో 7 పర్సెంటు మాత్రమే. భారతదేశం 18.5% వినియోగించుకొంటున్నది. అదేరకంగా రాష్ట్రాలకు కేంద్రప్రభుత్వం కేటాయించిన మొత్తం మిగతా రాష్ట్రాలతో పోలిస్తే మనకు మూటికి 1 పర్సెంటుకూడ తీసుకొనుటకు అవకాశం లేదంటే కేంద్రప్రభుత్వం చూపించే వైఖరి ఎంత గర్హనీయమో అర్థముచేసుకొనవచ్చు. పరిశ్రమలకు మొత్తం భారతదేశంలో రాష్ట్రాలకు 747 కోట్లవరకు కేటాయించింది. ఇదిగాక కేంద్రప్రభుత్వం స్వయంగా రు. 890 కోట్లు పెట్టుబడి పెట్టుతున్నది. కాని దీనిలో ఆంధ్రప్రదేశ్‌కు వాళ్ళిక వాళ్ళి, సున్నకుసున్న. బోధనలో ఈ ఫ్యాక్టరీ అని, కొత్తగూడెంలో ఈ ఫ్యాక్టరీ అని, విశాఖపట్టణంలో ఈ ఫ్యాక్టరీకని ఉపన్యాసాలు యివ్వడం, పత్రికల్లో ప్రచురించడంతప్ప కేంద్ర

ప్రభుత్వం యిచ్చే పరిశ్రమలు మన రాష్ట్రానికి ఎంతో [illegible] తెలుసు. రాష్ట్రం పారిశ్రామికంగా అభివృద్ధి కావాలంటే main resources కేంద్రం చేతులలో ఉన్నప్పుడు, కేంద్రం మనకు ఇచ్చే [illegible] భాగా పరిశ్రమలను స్థాపించి యిందుకు పోటీలను వీలుతీసి [illegible] ఉద్రేకపూర్వకంగా ఉపన్యాసాలు చెప్పినా, ఎంత [illegible] మాదిరిగానే ఉన్నది. మన టార్గెట్ ఏ 50, 100 సంవత్సరాలకు [illegible] లేము. ఈ పరిస్థితులలో కేంద్రప్రభుత్వం నుంచి ఏ [illegible] చేయగలమని ఆనుకోవడం పట్టిఉంది, ప్రతి. తరువాత మనకు [illegible] దానిలోకూడ ఏరకంగా ఖర్చు చేస్తున్నామో ప్లాన్స్ వ్యవహారం [illegible] నప్పుడు-మనకుపచ్చిన డబ్బును సక్రమంగా ఖర్చు పెట్టుకోవ [illegible] ఉన్నాము. 1956-1957 ఏ -ప్లానులో కేటాయించిన మొత్తంలో 54.69% మాత్రమే ఖర్చు పెట్టుకొనగలిగాము. 1957 - 58 లో 85.2% మాత్రమే ఖర్చు పెట్టుకొనగలిగాము. 1958-59 లో యింతవరకు 15 / [illegible] యింకా తక్కువ ఉన్నది. దీనికి ముఖ్యమంత్రిగారు సమర్థించుకుంటూ foreign exchange లేదన్నారు. మన foreign exchange తీసుకుని అభివృద్ధి చేసుకొనే గృహ పరిశ్రమలు, కుటీర పరిశ్రమలు ఎన్నో ఉన్నవి. ఏ సంవత్సరమున ఆ సంవత్సరం ఖర్చు పెట్టుకొనవలసినదే గాని, గతసంవత్సరం foreign exchange లేదు, అబట్టి ఈ సంవత్సరం ఖర్చు పెడతామని పద్దులో పెట్టుట మొత్తములు చేయుటవల్ల లాభంలేదు. రెండవ పంచవర్ష ప్రణాళికలో [illegible] సంబంధించిన వ్యవహారం చూస్తే మన రాష్ట్రం యిందుల కేంద్రప్రభుత్వాల అనుసరించిన వైఖరి చాల అనుచితంగా, విమర్శనీయంగా ఉన్నది. ఇటీవల దేశం మొత్తంమీద బొగ్గు ఉత్పత్తి చూస్తే మన రాష్ట్రంలో చాల తక్కువ. కాని మనకుఉన్న బొగ్గు డిపాజిట్లు ఎంతో చెప్పుకోతగ్గవిగా ఉన్నవి. రాని రెండవ పంచవర్ష ప్రణాళికలో మన రాష్ట్రానికి [illegible] తక్కువఉంది. ఒక వెయ్యి మిలియన్ టన్నులు డిపాజిట్లు ఉంటే ఈ రోజున ఏనం produce చేస్తున్నది 4% మాత్రమే. రెండవ పంచవర్ష ప్రణాళికలో భారతదేశంలో బొగ్గు పుత్పత్తి 2.9 మిలియన్ టన్నులు అయితే. మిగిన రాష్ట్రముల కంటేమనం ఎంత వెనకపడి ఉన్నామో ఇది చూడండి

బీహార్‌కు 25.97, వెస్ట్ బెంగాల్‌కు 18.19, మధ్యప్రదేశ్‌కు 11.68 రెండవ సెకండ్ ఫైవ్ ఇయర్ ప్లానులో ఇవ్వటం జరిగింది. మనకు ఉన్న బొగ్గును సక్రమంగా డెవలప్ చేసుకోటానికి పిల్లికుండా, కేవలం యిరవై మిలియన్ టన్స్ మాత్రమే మనము టార్గెట్ పెట్టుకొన్నాము. "మీకు [illegible] ఖాలు ఎంత ఇస్తారు?" "మేనేజింగ్ ఏజన్సీ మాకు ఇస్తారా?" అని కేవలం

ఒక వ్యాపార దృష్టితో, ఒక రాష్ట్రానికి సహాయం చేయాలనే ఉద్దేశంతో కాకుండా - మన ఎగ్గుగనుల విషయంలో - కేంద్ర ప్రభుత్వం వ్యవహరించటం చాలా విచారంగా ఉంది. దీని విషయంలో మనం ఆందోళనచేసి, ఎక్కువ డబ్బును సాధించుకోవలసిన అవసరము ఉన్నది. అస్సాములో నూనె గనుల విషయమై ఆ గవర్నమెంట్‌తోసహా ఆ రాష్ట్రప్రజలందరు బ్రహ్మాండమైన ఆందోళన సాగించిన తరువాత, కేంద్రప్రభుత్వం విధిలేక ఒప్పుకోవలసిన పరిస్థితి ఏర్పడింది. కేంద్ర ప్రభుత్వంనుండి మనకు రావలసిన న్యాయమైన భాగాన్ని రాబట్టుకొనుటకు మన మందరము ఆందోళన చేయవలసిన అగత్యము ఉన్నది.

మైకా పరిశ్రమలో యూనాడు స్లంప్ ఏర్పడి కూర్చున్నది. మైకా మన రాష్ట్రములో ముఖ్యమైన పరిశ్రమ. ముమారు లక్ష మంది కార్మికులు పని చేసే పరిశ్రమ అది. అక్కడ తీసిన మైకా ఇవాళ అమ్ముడుపోకుండా, స్లంప్ ఏర్పడే పరిస్థితిలో ఉన్నది.

ఎరువుల ఫ్యాక్టరి విషయంలో కూడ మనకు చాలా అన్యాయము జరిగింది. నూటికి రి వంతులు వెంటనే లాభం వచ్చే యీ ఫ్యాక్టరిని వదలిపెట్టి కేంద్ర ప్రభుత్వం నష్టదాయకమైన ప్రాజెక్టులను తీసుకొంటున్నది. కో-ఆప రేటివ్ పద్ధతిన చక్కెర ఫ్యాక్టరీ పెడతామని చెప్పి, ఆంధ్రదేశం అంతటా తిరిగి రైతులదగ్గరనుంచి డబ్బు సేకరించాము. రైతులు డబ్బు ఇచ్చినతరువాత, మనం గ్రామాలకు వెళ్ళటానికి వీల్లేనటువంటి హాస్యాస్పదమైన పరిస్థితులు ఏర్పడినవి. మేము గ్రామాలకు వెడితే "ఏమయ్యా? డబ్బు తీసుకున్నారు. ఏమిచేశారు?" అని రైతులు అడుగుతున్నారు. మనకు ఫారిన్ ఎక్స్‌చేంజ్ లేదని సమాధానం చెప్పుకొనే పరిస్థితి వచ్చింది. అయితే కొత్తగూడెం ఫ్యాక్టరీ విషయంలో మన ఆంధ్రప్రభుత్వం కొంత సాహసం తీసుకొంది. అది సంతోషించదగిన విషయము. దానికి 80 కోట్లు ఖర్చవుతుందని మన ప్రభుత్వము చెప్పింది. అప్పుడు ఫారెన్ ఎక్స్‌చేంజ్ సమస్య రాదా? ఆ రోజు కేంద్ర ప్రభుత్వం కాదని అంటే, మన ప్రభుత్వము చేయవలసిన పని ఏమిటి? ఆ సమస్యలను పరిష్కరించుటకు యీ ప్రభుత్వం ఆలోచించకపోతే చాలా ఇబ్బందులు ఏర్పడే పరిస్థితి ఉన్నది. మన రాష్ట్రంలో ఉన్న పరిశ్రమలు చూస్తే, అవి మరీ అధ్వాన్నంగా ఉన్నాయి. గతసంవత్సరం ముఖ్యమంత్రిగారు ఇండస్ట్రీస్ డిమాండ్స్ ప్రతిపాదిస్తూ ప్రభుత్వ యాజమాన్యంలోని పరిశ్రమల స్థితిగతులను గురించి తెలియజేస్తూ, ఒక నోట్ గౌరవ సభ్యులందరకు సర్క్యులేట్ చేయించారు. అది సంతోషించవలసిన విషయము. "ఏ పరిశ్రమలు ఏరకంగా ఉన్నవి?" అన్నది తెలుసుకొనుటకు చాలా నోట్ తోడ్పడింది. మన రాష్ట్రములోని పరిశ్రమలయొక్క దుస్థితిని తొలగించుటకు ప్రభుత్వము తీసుకొన్న శర్యలను ముఖ్యమంత్రిగారు చెప్పారు.

వారు చెప్పిన విషయాలు నాకు చాలా ఆశ్చర్యమును నిరాశను కలిగించినవని చెప్పక తప్పదు. ముఖ్యమంత్రిగారు రెండు విషయాలు మాత్రమే ఆలోచించ గలిగారు. (1) సోధన్ షుగర్ ఫ్యాక్టరీ మేనేజింగ్ ఏజన్సీని గిసి పని, దానిలో మన గవర్నమెంట్ ఉద్యోగిని ఏర్పాటుచేయటం, (2) వెల్లంపల్లిలో వేరే ఒక ఫ్యాక్టరీ పరిస్థితి చక్కదిద్దటం — ఈ రెండు విషయాలు మంత్రిగారు చెప్పడం జరిగింది. ప్రభుత్వం ఆరేడు కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టిన అనేక పరిశ్రమలు నష్టంలో రన్ అవుతున్నవి. ఆ పరిశ్రమల విషయం ప్రభుత్వం ఏమాత్రం ఆలోచించటం లేదు. ప్రతి పరిశ్రమకు ప్రభుత్వం బాస్టర్డ్‌గా డబ్బు పెట్టుబడి పెట్టటం, చారినపోయే పుల్లయ్యకు దానిమీద పెత్తనము ఇవ్వటము, అతను ఇమాఖర్చుల లెక్కలు చెప్పకుండా ఉండటం, అవి నష్టంలో నడవటం, వాటిపైన ప్రభుత్వం గర్వ తీసుకోకపోవటం — ఇది చాలా బోస్టర్డ్ స్పదమైన విషయము. మన ప్రభుత్వము వారు ఒక్కపైసా డబ్బులేదని అంటూ, రెండవపైపున ఉన్నడబ్బును కూడ సక్రమంగా ఖర్చు పెట్టకుండా ఉంటున్నారు. లాభాలు వస్తున్న పరిశ్రమలను ప్రభుత్వం తీసుకోవటం, నష్టంవస్తున్న వాటిని లిక్విడేట్ చేయటము, సక్రమంగా నడపనివారిని ప్రభుత్వం కంట్రోల్ చేయటం చాలా అవసరము. ప్రభుత్వంవారు ఎప్పుడూ లాభము ఆలోచిస్తూనే ఉన్నామని చెప్పటం న్యాయంకాదని నేను అన్నాను. ముందు నే రిపోర్ట్ ఎస్టిమేట్స్ కమిటీ వారు తమ రిపోర్టులో ఏమిచ్చారో తమరు గుర్తించేస్తాను. దానివల్ల ఎంత అధ్వాన్నంగా మన వ్యవహారము ఉన్నదో బోధపడుతుంది. ప్రభుత్వంగంగలో ఇండస్ట్రియల్ పాలసీ ఏ రకంగా ఉన్నదో, గత పన్నెండు ఏండ్లు ముఖ్యమంత్రిగారు ఇచ్చిన వాగ్దానాలు అమలుజరపటంలో ఏవిధంగా విఫలమయినారో స్పష్టంగా బోధపడుతుందని మనవి చేస్తున్నాను "The Committee regrets to note that except in a few cases all the industries in this state are on point of liquidation." కొన్ని తప్ప, తక్కినవన్నీ రద్దుచేసే పరిస్థితులు ఉన్నవి. మొత్తం 26 కంపెనీలు ఉంటే, 8 కంపెనీలలో మాత్రమే లాభం వస్తున్నది. తక్కిన 18 కంపెనీలకు నష్టము వస్తున్నది. వాటికి ప్రభుత్వం పెద్ద పెద్ద మొత్తాలు అప్పులు ఇచ్చి, వాటికి షేర్స్ తీసుకోకుండా, మేనేజింగ్ ఏజెన్సీ ఎవరికో ఇచ్చింది. సిర్‌సిల్క్, సిర్‌పూర్ మిల్స్‌కు ప్రభుత్వం మూడు కోట్ల రూపాయలు పెట్టుబడిపెట్టి, తమకు షేర్స్‌లేకుండా అప్పు రూపంగా ఇచ్చి, దానిమీద మేనేజింగ్ ఏజన్సీ లేని పద్ధతిలో పెట్టటం జరిగింది. ప్రభుత్వం వెంటనే యీ లాభాదేనీలను తెల్సుకొని, లాభం వచ్చే పరిశ్రమలలో ప్రభుత్వం కావలసిన పెట్టుబడి పెట్టి వాటిపైన మేనేజింగ్ ఏజన్సీ తీసుకోవాలని, నష్టం వచ్చేవాటిని లిక్విడేట్ చేసే పద్ధతిలో ఆలోచించాలని ఎస్టిమేట్స్ కమిటీ తన రిపోర్టులో చెప్పింది. ఈ విషయంలో ప్రభుత్వమేమంటారు, ప్రతిపక్షంవారు

కూడ, అనేకమంది స్పష్టంగా తమ భావాలు తెలిపారు. కాని ఈనాటి వరకు ప్రభుత్వం ఆ విషయాలలో ఏమాత్రం చర్యలు తీసుకోలేదు. ముఖ్యమంత్రి గారు యింకో విషయం చెప్పారు. ఈ పరిశ్రమలను తీసుకోదలచినపుడు, ఆ పరిశ్రమలవాగు యం. ఎల్. ఏ. లకు మంత్రులకు చెప్పుకొంటారు అనిఅన్నారు. వారి విషయం గురించి మనం దుఃఖించవలసిన అవసరం లేదు. పబ్లిక్ ప్రాపర్టీ విషయంలో ప్రభుత్వంఏవైనా చర్యలు తీసుకోవచ్చును. ప్రజలకొరకు పనిచేయుటకు ప్రయివేటు పెట్టుబడియొక్క కన్నీటికి మనం జంకవలసిన, దుఃఖపడవలసిన పనిలేదు. ఈవిషయంలో ప్రభుత్వం తీసుకొనేచర్యలను అందరూ హర్షిస్తారు. గతసంవత్సరం మంత్రిగారు ఇచ్చిన నోటులోఉన్న విషయాలను సంబంధించి యీసంవత్సరం ఇంతవరకు ఎమి చర్యలు తీసుకొన్నారు? ఏ ఏ పరిశ్రమలపై ఏమేమిచర్యలు తీసుకొన్నారు? పరిశ్రమలలో ఏమేమి జరుగుతున్నది?—ఈ విషయాలతో వివరంగా ఒకనోట్ చేయినా, మంత్రిగారు సభ్యులకు అందచేయవలసిందిగా కోరుతున్నాను.

చిన్న చిన్న పరిశ్రమలకు సంబంధించికూడ కేంద్రప్రభుత్వం సరిఅయిన సహాయం చేయటంలేదు. చిన్న పరిశ్రమలకు, కేంద్రప్రభుత్వము, పంజాబ్‌కు 60 లక్షలు, బొంబాయికి 60 లక్షలు ఇచ్చారు. కాని మనకు 15 లక్షలు మాత్రమే ఇచ్చారని చెలుస్తున్నది. ఇట్లా ఎందువల్లజరుగుతోందో నాకు అగమ్యగోచరంగాఉంది. స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ విషయంలో మనం రిసోర్సెస్‌ను మొబిలైజ్ చేయవలసిన అవసరము ఉన్నది. ప్రభుత్వం ఖర్చుపెడుతున్న డబ్బు సక్రమంగా వినియోగమయ్యేటట్లు చూడాలి. స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్‌కు ఖర్చు పెడుతున్న డబ్బును గురించి ఇక్కడ చెబుతున్నారు. "అడబ్బు ఏరకంగా ఖర్చు పెడుతున్నది? ఆ డబ్బువల్ల ఏ ఏ పరిశ్రమలు అభివృద్ధి అవుతున్నవి? అడబ్బు ఎంత వరకు ఉపయోగపడుతున్నది?"—దీనికి సంబంధించినరిపోర్టు యీ హౌస్ ముందుకు తీసుకురావలసిన అవసరము ఉన్నది. ప్రభుత్వంచేస్తున్న సహాయం సక్రమంగా వేదిప్రజలకు అందకుండాఉండే ప్రమాదం ఉన్నది. దానినిగురించి ప్రభుత్వం మిక్కిలి శ్రద్ధవహించి, వారిచ్చేసహాయం వేదప్రజలకు సక్రమంగా అందేందుకు చర్యలు తీసుకోవాలి. మనకు ఉన్నటువంటి పరిశ్రమలను గట్టిగా ఆర్గనైజ్ చేసుకోవాలి. కేంద్రప్రభుత్వం మనకు న్యాయంగా ఇవ్వవలసిన భాగంకొరకు మనం గట్టిగా పోరాడాలి. ప్రజల సహకారము తీసుకొని మన పరిశ్రమలను అభివృద్ధి చేయవలసిందిగా తమద్వారా మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తూ విరమిస్తున్నాను.

*శ్రీ పి. వరసింగరావు (హుజూరాబాద్-జనరల్): ముఖ్యమంత్రిగారు యీ ఇండస్ట్రీస్ డిమాండ్‌ను ప్రతిపాదిస్తూ మనకు యీ పరిశ్రమలగురించి

ఎలాంటి మనస్తత్వము ఉండాలో అటువంటి మన స్థవ్వములేదని, వారికి, వారికి తోడుగాఉన్న ఇతరమంత్రులకు యీ ఇండస్ట్రీస్‌లో అనుభవము లేదని చెప్పారు. అలాంటప్పుడు, మనకు మనరాష్ట్రానికి ఒక ఇండస్ట్రియల్ పాలసీ ఉంటుంది అని ఆశించటం పొరపాటు అవుతుంది అని అనుకోవలసివస్తున్నది. "మనము పారిశ్రామికంగా చాలా వెనకబడిఉన్నాము" అని మాత్రమేనా సంతోషం అందరము గుర్తిస్తున్నాము. అలా అనుకొంటూ మరి ఎంతకాలం వేచివుండాలి? ఏనాడైనా ఒకనాడు, ఖచ్చితంగా, మనరాష్ట్రంలోఉన్న పరిశ్రమలు అభివృద్ధి చేసుకొనుటకు మనకు నేచురల్ రిసోర్సెస్‌గాని మినరల్ రిసోర్సెస్‌గాని హ్యూమన్ రిసోర్సెస్‌గాని ఏవైనా ఉన్నాయా? అన్నది ఒకసారి సింహావలోకనం చేసుకొని ఇప్పటికైనా ఒక నిర్దుష్టమైన ఇండస్ట్రియల్ పాలసీని ఏర్పాటుచేసుకోవటం చాలా అవసరమని తమద్వారా మంత్రివర్గం దృష్టికి తెస్తున్నాను.

ముఖ్యంగా మనకు కృష్ణాబేసిన్‌లోను, గోదావరి బేసిన్‌లోను mineral resources చాల బాగా ఉన్నాయని ఏ report లో చూచినా ఏ వ్యాసంలో చూచినా కనబడుతున్నది. ఇంకా మాల area survey కూడ కాలేదు. ఇప్పటి నుంచి Central Government మీద ఒత్తిడి తీసుకొచ్చి గోదావరి బేసిన్‌ను, కృష్ణాబేసిన్‌ను— ఎక్కడయితే mineral resources, mineral wealth దాగి ఉన్నవని అనుకుంటున్నామో అక్కడ— survey చేయించి ముందున్న పంచవర్ష ప్రణాళికలోనైన heavy industries కు అవకాశం కలిగేటట్లు చూడాలని నేను మనవిచేస్తున్నాను. Hyderabad ప్రాంతానికి సంబంధించి నంతవరకు Godavari Valley లో రామగుండం, మంచిరియాల ప్రాంతంలో iron and steel industries కు అవకాశాలు ఉన్నాయని దీనిని Man chester of India గా develop చేయాలని blue prints సయారుచేసి- కొంత కార్యక్రమం కూడ సాగించడం జరిగింది. దురదృష్టవశాత్తు రజాకార్ ప్రభుత్వం రావడంవల్ల ప్రారంభించవలసిన చాల పనులు ఆగిపోయాయి. రామగుండం థర్మల్ పవర్ స్టేషనును మాత్రమే మనం చూడగలిగాము. మిగతా industries అన్నీ ఆగిపోయాయి. Survey అయిన blue prints ను basis గా తీసుకొని - అవి complete data కావచ్చు. అయినాగాని - వాటిని- మళ్ళీ further survey చేయించి heavy industries development కొరకు ఇక ఎలాటి అవకాశాలు ఉన్నాయో పరిశీలించడం చాల అవసరమని తమ ద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. Hyderabad Government 9 కోట్ల రూపాయలు industries లో- 88 concerns లో- invest చేసినదని గతసంవత్సరం ముఖ్యమంత్రిగారు తమ

ద్వారా మాకు supply చేసిన information ను బట్టి తెలుస్తున్నది. అందులో 34 concerns తెలంగాణాలో ఉన్నాయి. గత సంవత్సరం వారు information యిచ్చినప్పుడు ఈ పరిశ్రమలు ఏ పరిస్థితిలో ఉన్నాయో వేటిని మనం బాగుచేయగలుగుతామో, వేటిని బాగుచేయలేమో, వేటిని రద్దు చేయాలో, వేటిని అభివృద్ధిచేయగలుగుతామో తెలియజేయలేదు. ఈ సంవత్సరంలోనైన ఆ కార్యక్రమాన్ని ముగింపుచేస్తారని ఆశించాము. కాని ఈ రోజు ముఖ్యమంత్రిగారి ఉపన్యాసంలో అలాటి వివరాలు ఏమీలేవు. Bodhan sugar factory ని గురించి, Bellampalli Chemical and Fertilisers factory ని గురించి చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. మిగతా మూడు నిధాల factories ఉన్నాయి. కొన్ని profitable గా నడుస్తున్నాయి. వాటిని అభివృద్ధి చేసే అవకాశంఉన్నది. సింగరేణికాలరీస్, బోధన్ షుగర్ ఫ్యాక్టరీ, Hyderabad Allwyn Metal Works, Pragatools, Asbestos Cement Company. అవన్నీ Hyderabad City లోనే ఉన్నాయి. వీటిని అభివృద్ధిచేసే అవకాశం చాల ఉన్నది. అందులో ఉండే లోపాలను దూరంచేసి అవసరం అయితే యింకా capital insvest చేసి అభివృద్ధిచేసి ఉంటే చాల బాగుండేది. ముఖ్యంగా Allwyn Metal Works, Pragatools మనకు బాగా పనికివచ్చేవి. ఎందుకంటే ఆంధ్ర ప్రదేశ్‌లో road transport ను nationalise చేసుకున్నాం. Allwyn Metal works, bus body లను మొదటినుంచి సిద్ధంచేస్తున్నది. వేరే ప్రాంతాలకు కూడ ఇక్కడ నుంచే Bus body లు సిద్ధంచేసి పంపించడం జరుగుతున్నది. ప్రొగాటూల్స్ Asia లో చాల ఉత్తమమైన plant అనిప్రసిద్ధి ఉన్నది. దానిలో Motor లకు పనికివచ్చే Parts కాకుండా air crafts కు పనికి వచ్చే parts ను కూడ చాలవరకు యిక్కడే తయారు చేయవచ్చుననే ప్రతీతి దీనికి ఉన్నది. ఈ రెండింటిని సంపూర్ణంగా ప్రభుత్వం తన యాజమాన్యం క్రింద తీసుకొని further investment చేసినట్లయితే—మనం రాష్ట్రమంతటా road transportsను nationalise చేయదలచుకున్నాం. కాబట్టి కనీసం bus bodies ను, యింకా యితర parts ను ఉత్పత్తి చేసుకొని యితర రాష్ట్రాలమీదగాని, foreign exchange మీదగాని ఆధారపడకుండా ఉండేదానికి అవకాశంఉన్నది. ఇంకా కొన్ని factories ఉన్నాయి. Paid up capital లో; Authorised capital లో ఎక్కువ losses వచ్చాయి. ఉదాహరణకు Taj Glass Factory ఉన్నది. Taj Glass Factory లో paid up capital కన్న ఎన్నో రెట్లు ఎక్కువగా loss వచ్చింది. దానిని బాగు చేయాలని ప్రయత్నం చేస్తే యింకా ముడదలో దిగబడే అవకాశం ఉన్నది. అదే విధంగా Hyderabad Laminated Products అనిఉన్నది. ఈ 39 concerns లో 7, 8 concerns లో మళ్ళీ, డబ్బు

పెచ్చించి ఎంతప్రయత్నంచేసినా నిరుపయోగం అయ్యే అవకాశాలు ఉన్నాయి. వీళ్లైకంట వరకు యిటువంటి వాటిని liquidate చేస్తే బాగుటుందని నేను ద్వారా మంత్రిగారికి మనవిచేస్తున్నాను. అల్గాఉడ్డన్ managing agency క్రింద కొన్ని ఉన్నాయి. Birla Brothers కు transfer చేయడంజరిగింది. సిర్పూర్ సిర్సిల్కు కూడ గత Hyderabad Government Birla Brothers కి అమ్మివేయడం జరిగింది. కాని వీటి విషయంలో కొన్ని సూచనలు ఉన్నాయి. ఇప్పుడే Estimates Committee report reference గౌరవ సభ్యులు ఎల్లమందారెడ్డిగారు యిచ్చారు. దాదాపు 3½ కోట్ల రూపాయలు బాకీ ఉన్నారని, అంతేకాకుండా industries development కొరకు బాకీ మన దగ్గరనే డబ్బు అడుగుతున్నారని వింటున్నాం. మొత్తం capital అంతా loans రూపంగా మనమే యిచ్చినట్లయితే వాళ్ళు చేసేది ఏమిటి? Managing agency లాభాన్ని సంపాదించుకోవడానికేనా వాళ్ళకు ఇవ్వడం యిచ్చింది? గత సంవత్సరంనుంచి యిప్పటివరకు ఎన్ని industries ను వాళ్ళ managing agency క్రిందగాని లేక పూర్తి యాజమాన్యం క్రిందగాని అప్పగించి, ఎన్ని రూపాయలు loan క్రింద యిచ్చినదో, దీని సమాధానం ఇప్పటప్పుడు గౌరవనీయులైన మంత్రిగారు తెలియజేయాలి.

శ్రీ ఎన్. సంజీవరెడ్డి: Repay చేశారు వాళ్ళు. కొత్త loan ఎక్కడ రూపాయి యివ్వలేదుకదా! ఎన్నో లక్షలు సిర్పూర్, సిగ్ సిల్కు నుంచి రావడం repay చేశారని చెప్పాను. I think I answered the question here day before yesterday that they have repaid the amount. 45 వేలకు తగ్గాదా వచ్చినది. అది తప్ప మిగతాది వడ్డీతోసహా మనకు కంపెనీల వారీగా యిస్తున్నారని ఇదివరకే చెప్పాను. I answered the question day before yesterday in this House.

శ్రీ పి. నరసింగరావు: చాల సంతోషం Heavy industries గురించి యిప్పటికైన ప్రభుత్వం గట్టి చర్య తీసుకోడానికి ప్రయత్నం చేయాలని నేను మనవిచేస్తున్నాను. News print factory కొరకు, కోదాడ్‌లో సింగరేణి మైనింగ్ development, విశాఖపట్టణంలో Diesel Engines factory అంటూ కొన్ని కొన్ని items Second Five Year Plan లో చేర్చబడ్డాయి. వాటి progress చాల అధ్వాన్నంగా ఉన్నది. అసలే industries కు అవకాశంలేదని అనుకుంటున్నాం. ఉన్న ఆ కాస్త provision ను కూడ మనం సంపూర్ణంగా ఉపయోగించుకోలేకపోతున్నాం అంటే మనం ఎంత అధ్వాన్న పరిస్థితిలో ఉన్నామో గుర్తుంచుకోవలసి ఉన్నది.

Fertilisers factory కి సంబంధించి ముఖ్యమంత్రిగారికి ఒక విషయాన్ని మనవిచేస్తాను. State resources ద్వారానే Fertilizers Factory ని స్థాపించుకుందామనే కృతనిశ్చయానికి రావడంచాల ముదావహమైన విషయం, అది చాల మంచిదే. కాని, ఆంధ్రప్రదేశ్ food production లో surplus State గా ఉండి, యితర ప్రాంతాలకు కొన్ని లక్షల టన్నుల ధాన్యాన్ని supply చేసే సందర్భంలో ఒనీసం ఈ ఒక్క industry నైనా మన ప్రాంత ములో నెలకొల్పడానికి కేంద్ర ప్రభుత్వం నిరాకరిస్తున్నదంటే మన మంత్రివర్గం ఎంతో విచారించవలసి ఉన్నది. Trump cards మన చేతిలోనే ఉన్నాయి కాబట్టి ఇప్పటికైన Central Government మీద ఒత్తిడి తెచ్చి మన resources తోనే ఈ factory ని నిర్మాణం చేసుకొనేదానికి బదులు గా Centrally sponsored Fertilizer Factory ని మన రాష్ట్రంలో నిర్మించుకొనేందుకు గట్టి ప్రయత్నంచేయాలి. వారి ప్రయత్నంలో అన్ని పక్షాల శాసన సభ్యులే కాకుండా ఆంధ్ర ప్రదేశ్ లో ఉన్న 2½ కోట్ల ప్రజలు సహాయంగా ఉంటారు. కాబట్టి యిప్పటినుండి గట్టి ప్రయత్నంచేసి Centrally sponsored Scheme ఈ రెండవ పంచవర్ష ప్రణాళికలో వచ్చే ప్రయత్నం చేయాలని నేను వారి దృష్టికి తీసుకువస్తున్నాను. మన దేశంలో News Print కొరత ఏర్పడింది. ఆంధ్రదేశం News Print Factory కి చాల suitable గా ఉన్నదని Central Government నుంచి వచ్చిన technical experts, జర్మనీనుంచి వచ్చినవాళ్ళు చెప్పారు. కాని ఈ foreign exchange difficulty కేవలం ఒక్క ఆంధ్ర రాష్ట్రానికే ఉన్నదా ? అన్ని రాష్ట్రాలకు ఉన్నది. అయితే ఆ percentage of difficulties వేరే రాష్ట్రాలకు ఎంత ఉన్నదో అంతే percentage మనకు ఉంటే సంతోషించేవాళ్ళమే. Foreign exchange కు సంబంధించిన industries మనకు అసలులేవు, ఈ ఒక్క News Print Factory తప్ప, అది plan period లో ఉండి కూడ foreign exchange లేదంటే అది ఏమాత్రం సహించరానిదైన విషయం కాదు. ఆ difficulties ను overcome చేసి ఈ ప్రణాళికా కాలంలో కనీసం యీ సంపత్సరాంతంలోనైన ఆ factory కార్యక్రమం ప్రారంభం అయ్యేటట్లు ప్రయత్నం చేయాలని నేను మనవిచేస్తున్నాను.

Village and Cottage Industries ఉన్నాయి. వీటి functioning అదీ, చూస్తే—మన దేశంలో మహాత్మాగాంధీగారు ప్రత్యేకంగా వీటికి, village industries కు ఎక్కువ ప్రాధాన్యత యిచ్చి, ఒక life mission గా పెట్టుకున్నారు కాబట్టి వారి ఆత్మ తృప్తికొరకు లాంఛనప్రాయంగా కొన్ని grants కేటాయింపులు యివ్వడంజరుగుతోందా అని అనిపిస్తుంది. మనకు స్వాతంత్ర్యం లభించినప్పటినుంచి వానిమీద వెచ్చిస్తున్న సబ్సిడీ వివరాలు వివిధరంగా ఉన్నాయి ?

కనీసం దానికి ఒక ఖచ్చితమైన policy ఉన్నదా అంటే అది లేదు. ఏ పరిశ్రమలను అభివృద్ధిచేయగలుగుతాము, ఏ ఏ గ్రామీణ వృత్తులను అభివృద్ధిచేయగలుగుతాము. వీటిని అభివృద్ధి చేయలేము అనే టటువంటి ఒక నిర్దుష్టమైన policy గవర్నమెంటు ముందులేదు. ఉపమానంగా నేను ఒక విషయం తమదృష్టికి తీసుకురావలచుకున్నాను. Hand pounding చక్కాలని కొన్ని లక్షల రూపాయలు ఖర్చుపెట్టి Khadi and Village Industries Board ద్వారా పంచి పెట్టడం జరిగింది. కొన్ని లక్షల రూపాయలు subsidy రూపంగా, రిబేటు రూపంగా చెల్లించడం జరిగింది. ఇప్పుడు ఒక centre లో నైనా, ఒక్క ఊళ్ళో నైన ఈ hand pounding చక్కులు ఉపయోగించబడుతున్నాయని మంత్రి గారు చూపించినట్లయితే నేను చాల సంతోషిస్తాను.

నేను కొన్ని హాండ్ పౌండింగ్ చెక్కాలను వరంగల్లు బిల్లాలో చూశాను, ఉపయోగిస్తామని తీసుకొనిపోయి మూలపడవేశారు. అంతెగాక, వీటి సహాయముతో యిన్ని టన్నుల ధాన్యమును బియ్యము చేశామని తప్పుడు లెక్కలు వేసి రిబేట్లును పొందడం జరుగుతున్నది. నేను స్వయముగా ఒక సెట్‌ను మా హుజూరాబాదు నియోజకవర్గమునకు తీసుకొనిపోయినాను. అక్కడ ఒక సొసైటీ కార్యదర్శిగారు ఇదే విధముగా దొంగలెక్కలతో రిబేటును పొందుతున్నారు. ఈ విధముగా ప్రభుత్వము వీటికై డబ్బును వెచ్చించుట వలన లాభములేదు. వీటివలన ఉపయోగము ఉన్నట్లు కనబడుట లేదు. అక్కడక్కడ పల్లెలలో చిన్న చెల్లర్లు మొదలైనవి ఉపయోగించి రెండు మూడు నిముషాల్లో రెండు మణుగుల వరకు విసురుకొంటూంటారు. వీటికై ఇదివరకు కొన్ని కెస్టిక్షన్స్ ఉండినవి. ప్రశ్నల సందర్భములో ఈ విషయాన్ని నేను ఒకప్పుడు వ్యవసాయశాఖామాత్యుల దృష్టికి తీసుకువచ్చాను. తమకు యిటు సంబంధించినది కాదని అప్పుడు వారు చెప్పారు. అయితే ఈ రెంటిమధ్య ఎంత వైరుధ్యముంది. అది గమనించాలి. హాండ్ పౌండింగ్ చెక్కల పరిశ్రమనైనా అభివృద్ధి చేయాలి లేకపోతే ఈ చిన్నచిన్న చెల్లర్లు మొదలైనవాటి వినియోగము నైనా నిలుపుదల చేయవలెను. వాటి వినియోగాన్ని నిలుపుదల చేయక వీటి కొరకు లక్షల రూపాయిలు ఖర్చుచేయడ మనేది ఒక విధముగా అవినీతిని ప్రోత్సహించడమే అవుతుందని మనవి చేస్తున్నాను.

స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ కొరకు ఖాది అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు నుండి ఈ నాడు లక్షల రూపాయలు వెచ్చించుట జరుగుతున్నది. ఆయా పరిశ్రమల కేంద్రాలలో ఈ డబ్బు సక్రమముగా ఉపయోగించబడుతున్నదా లేదా? అని పరిశీలిస్తే లేదనే చెప్పవలసివస్తుంది. అందుకు ఉదాహరణగా ఒక కేంద్రాన్ని గురించి తెలుపుతాను. వరంగల్లులోని స్వరోదయ సంఘమునకు ఎంత డబ్బు

[illegible] 1,70,039 [illegible] 40,41 [illegible] [illegible] [illegible]

శ్రమలకు సంబంధించిన ప్రభుత్వం త్వరగలోనే ఒక నిర్దుష్టమైన పాలసీని ఏర్పరచుకుంటుందని అశిస్తున్నాను. చిన్న పరిశ్రమల అవసరాన్ని గుర్తించి ప్రత్యేకంగా అందుకు ఒక మంత్రిని నియమించినట్లు మంత్రిగారు చెప్పారు. అనిధముగా గాక, తమవద్ద చాలా పోర్టుఫోలియోలు వున్నాయి గనుక పరిశ్రమలకు ప్రత్యేకంగా ఒక మంత్రిని నియమించినట్లయితే అన్ని పరిశ్రమలను వ్యాపింప చేకూర్చినవారమవుతాము ఈ విషయాలన్నీ తమద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తూ యింతటితో విరమిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : తిరిగి రేపు ఉదయం 8-30 గంటలకు సమావేశమవుదాము.

The House then adjourned till Half Past Eight of the Clock on Friday, the 6th March, 1959.